ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక



ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
SUPHALA AKSHARAM

MONDAY 28TH JULY 2025 EDITOR: SHAIK.YACOOB PASHA PAGES: 12 VOLUME: 08 ISSUE: 122 COST: 3/- TELANGANA

సోమవారం 28 జూలై 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 122 వెల : రూ.3/- తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## జూరాలకు భారీ వరద..



# ప్రజాస్వామ్యానికి సిద్ధాంతపరమైన రాజకీయాలే రక్షణ మార్గం



### సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ : దేశ రాజకీయాల్లో ధన ప్రభావం పెరిగిపోతుండడం ప్రజాస్వామిక విలువలకు ప్రమాదకర పరిణామమని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి (%=వఝుత్ష్ర తీవసఎఎ%) ఆందోళన వ్యక్తం చేశారు. సిద్ధాంతాలను నమ్మిన, విలువలతో కూడిన రాజకీయాలు కొనసాగాలి కానీ ఇప్పుడు వేగంగా 'డెలివరీ' చేసే నేతలను వెతికే 'స్విగ్గీ పాలిటిక్స్' ట్రెండ్ పెరిగిందని అన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి ఎంతో ప్రమాదకరమని స్పష్టం చేశారు.

**జైపాల్ రెడ్డి పేరు మీద అవార్డు ప్రదానం**

హైదరాబాద్‌లో క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ, %×జఖీూ×% సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు(%దీవర్ ్ఖుతీశ్రీఖుఎవత్ఖుతీఖుఅ ాఖుతీస%)ను స్వర్గీయ సూదిని జైపాల్ రెడ్డి (%ాశీసఱఅఱ జీఱఅూఖుశ్రీ =వసఎఎ%) పేరుతో నెలకొల్పారు. ఈ అవార్డును ప్రముఖ రచయిత మోహన్ గురుస్వామి(%వీశీష్ట్రఖుఅ +బతీబంఖుఎఎ%)కి సీఎం రేవంత్ రెడ్డి అందించారు.

**జైపాల్ రెడ్డి పాత్ర అపూర్వం%**

%ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, "జైపాల్ రెడ్డి విద్యార్థి నాయకుడిగా మొదలుకుని కేంద్ర మంత్రిగా పలు పదవుల్లో అత్యుత్తమ సేవలందించారు. సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసిన నేతగా ఆయన్ను దేశ రాజకీయాలు గుర్తించాయి. ఆయన విధాన నిర్ణయాలు, మీడియా స్వేచ్ఛకు అంకితంగా తీసుకొచ్చిన ప్రసార భారత చట్టం ప్రజాస్వామ్యానికి శక్తిని జోడించాయి," అని కొనియాడారు.

**తెలంగాణ సాధనలో కీలక పాత్ర**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జైపాల్ రెడ్డి పాత్రను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా గుర్తు చేశారు. "వారి చొరవ లేకపోతే తెలంగాణ సాధన ఈ విధంగా జరిగేది కాదు. రాజ్యసభలో సవరణలు ప్రతిపాదించడంలోనూ, కేంద్ర మంత్రివర్గంలో తెలంగాణ బిల్లును ఆమోదించించడంలోనూ ఆయన పాత్ర మరువలేనిది," అని అన్నారు.

**సిద్ధాంతపరమైన రాజకీయాల లోపం**

ప్రస్తుతం రాజకీయాల్లో సిద్ధాంతపరమైన నేతలు తగ్గిపోతున్నారని సీఎం అభిప్రాయపడ్డారు. "ఇప్పుడు కార్యకర్తలు తగ్గిపోతూ వాలంటీర్లు పెరుగుతున్నారు. రాజకీయాలన్నవి మేనేజ్‌మెంట్‌గా మారుతున్నాయి. ఇది ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే దిశగా తీసుకెళ్తోంది," అని వ్యాఖ్యానించారు.

# ఉగ్రవాదులకు ఎక్కడా సురక్షిత చోటు లేదు

### ఆపరేషన్ సింధూర్ నిరూపించింది..
### దేశవ్యాప్తంగా కొత్త ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది
### చోళుల కాలం స్వర్ణయుగం
### ప్రజాస్వామ్య పాలన వారిదే: మోదీ

చెన్నై, జూలై 27 : "మన సార్వభౌమాధికారంపై దాడి జరిగితే భారత్ ఎలా స్పందిస్తుందో ఆపరేషన్ సిందూర్ ఈ ప్రపంచానికి చూపింది. దేశవ్యాప్తంగా కొత్త మేల్కొలుపు, కొత్త ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది. భారత్‌ను లక్ష్యంగా చేసుకున్న ఉగ్రవాదులు, శత్రువులకు ఎక్కడా సురక్షితమైన చోటు లేదని నిరూపించింది" అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తమిళనాడు పర్యటనలో భాగంగా ఆదివారం ఆయన అరియలూరు జిల్లా గంగైకొండ చోళపురంలోని బృహదీశ్వరాలయ ప్రాంగణంలో నిర్వహించిన మొదటి రాజేంద్ర చోళుడి ఆడి తిరువాదిరై (ఆషాఢ ఆరుద్ర) జయంత్యుత్సవాలు, బృహదీశ్వరాలయ శంకుస్థాపన సహస్ర వార్షికోత్సవాలు, రాజేంద్రచోళుడు ఆగ్నేయాసియా దేశాలపై జరిపిన దండయాత్ర సహస్ర వార్షికోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడు తూ.. చోళులు సైనిక సంపత్తిలో కొత్త పద్ధతులు, కొత్త రకం ఆయుధాలను ఉపయోగించేవారని,



# ఖమ్మం, కొత్తగూడెం అభివృద్ధిపై ఉపముఖ్యమంత్రి భట్టి సమీక్ష..

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం (ఉమ్మడి ఖమ్మం) జిల్లాల్లో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, వర్షాకాలం నేపథ్యంలో తలెత్తిన సమస్యలపై సమీక్షను ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నిర్వహించారు. ఈ సమీక్ష ఆదివారం పాల్వంచలోని ఐడీఓసీ సమావేశ మందిరంలో జరిగింది.
సమీక్షలో రాష్ట్ర మంత్రులు వాకాటి శ్రీహరి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# సరోగసీ ముసుగులో చైల్డ్ ట్రాఫికింగ్..

హైదరాబాద్ : యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ పై కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. అక్రమ సరోగసీ, చైల్డ్ ట్రాఫికింగ్, తప్పుడు డీఎన్ఏ నివేదికలు, నకిలీ జనన ధ్రువీకరణ పత్రాలు వంటి అనేక అంశాలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.నార్త్ జోన్ డీసీపీ రష్మి పెరుమాళ్ ఈ ఘటనపై వివరాలు వెల్లడిస్తూ, ఈ కేసులో ప్రధాన నిందితురాలు డాక్టర్ అట్లూరి నమ్రతతో పాటు ఆమె కుమారుడు జయంత్ కృష్ణ, ఇతరులు కలిపి మొత్తం 8 మందిని అరెస్ట్ చేశామని తెలిపారు.



# ఖమ్మం, కొత్తగూడెం అభివృద్ధిపై ఉపముఖ్యమంత్రి భట్టి సమీక్ష..

ఖమ్మం జిల్లా ఇన్‌చార్జిగా వాకాటి శ్రీహరి, వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, గృహనిర్మాణ, ఐ అండ్ పీఆర్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. జిల్లా కలెక్టర్లు అనుదీప్ దురిశెట్టి (ఖమ్మం), జితేష్ వి పాటిల్ (భద్రాద్రి కొత్తగూడెం) పవర్‌పాయింట్ ద్వారా జిల్లాల పరిస్థితులు, ప్రభుత్వం చేపట్టిన చర్యలపై వివరాలను సమర్పించారు.

సమీక్షలో ప్రధానంగా వరద ముంపు ప్రాంతాల్లో పరిస్థితులు, వర్షాభావ పరిస్థితులు, సీజనల్ వ్యాధుల వ్యాప్తి, వైద్య సేవల లభ్యత, ఎరువుల సరఫరా, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, వనమహోత్సవాల నిర్వహణ, విద్యారంగ అభివృద్ధిపై చర్చ జరిగింది.

ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ%ొ%, భారీ వర్షాలు, వరదల పరిస్థితిని ఎదుర్కొనేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఇందిరా సౌర జల వికాసం పథకంలో భాగంగా గిరిజన రైతులకు సోలార్ పంపులు, డ్రిప్, స్ప్రింక్లర్ పద్ధతులను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. ఈ పథకం కోసం వచ్చే మూడు సంవత్సరాల్లో రూ.12,600 కోట్లు వెచ్చించనున్నట్టు పేర్కొన్నారు.

మహిళా సంఘాల ద్వారా చేపల ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేసి చేపల పెంపకాన్ని ప్రోత్సహించనున్నట్లు ఆయన వెల్లడించారు. అలాగే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ప్రతి జిల్లాలో 25 ఎకరాల స్థలంలో నిర్మించనున్నట్లు తెలిపారు. ఇవి ఇతర పాఠశాలలకు ఆదర్శంగా ఉండేలా అభివృద్ధి చేయాలన్నారు.

మహాలక్ష్మి పథకంలో భాగంగా ఇప్పటివరకు రూ.200 కోట్ల విలువైన ఉచిత బస్సు ప్రయాణాలు మహిళలకు లభించాయని చెప్పారు. అలాగే రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి ప్రయోజనాలను ప్రజలకు అందించినట్లు వివరించారు.

ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్లను మంజూరు చేశామని, వారంవారీగా నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు. మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు లక్ష కోట్ల రూపాయల బ్యాంకు రుణాల లింకేజ్ కల్పించేందుకు ప్రణాళిక రూపొందించినట్టు ఆయన తెలిపారు.

# సరోగసీ ముసుగులో చైల్డ్ ట్రాఫికింగ్..

మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు చెప్పారు.

2024లో సంతానం కోరికతో దంపతులు.. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌ను సంప్రదించారు. డాక్టర్ నమ్రత %×ఎఖీ% (టెస్ట్ ట్యూబ్ బేబీ) చేయడం సాధ్యపడదని చెబుతూ, సరోగసీ విధానాన్ని సూచించారు. దాంతో, దంపతులు దాదాపు రూ.35 లక్షలకుపైగా డబ్బు చెల్లించారు. 2025 జూన్‌లో విశాఖపట్నంలో ఓ బాబు పుట్టినట్టు చెప్పి, ఆ బిడ్డను సరోగసీ తల్లిద్వారా జన్మించినట్లుగా నమ్మించారు.

కానీ కొన్ని అనుమానాలు రావడంతో ఆ దంపతులు డీఎన్‌ఏ టెస్టు చేయించగా, ఆ శిశువు వారి బిడ్డ కాదని తేలింది. దర్యాప్తులో అసలు విషయం బయటపడింది. అసోం కు చెందిన ఓ మహిళకు జన్మించిన బిడ్డను రూ.90,000కి కొనుగోలు చేసి, దంపతులకు అందించి సరోగసీ పేరుతో మోసం చేశారు. డాక్టర్ నమ్రత నకిలీ జనన ధ్రువీకరణ పత్రం, తప్పుడు డీఎన్‌ఏ నివేదిక తయారు చేసి వారి సంతానంగా నమ్మించేందుకు ప్రయత్నించారు.

ఈ మోసం వెలుగులోకి రావడంతో బాధితులు పోలీసులను ఆశ్రయించగా, విచారణలో మరిన్ని షాకింగ్ విషయాలు బయటపడ్డాయి. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌కు సరైన అనుమతులు లేవని. 2021లోనే హాస్పిటల్ రిజిస్ట్రేషన్ గడువు ముగిసింది. అయినా మరో డాక్టర్ పేరు ఉపయోగించి అక్రమంగా కొనసాగిస్తున్నారు.

అధికారుల దర్యాప్తులో మరోక కీలక విషయం కూడా బయటపడింది. ఈ కేంద్రంలో %×ఎఖీ% చికిత్సలు అధికారిక అనుమతుల్లేకుండా జరుగుతున్నాయి. మెడికల్ కౌన్సిల్‌లో రిజిస్ట్రేషన్ లేకుండా డాక్టర్‌గా వ్యవహరిస్తున్నారని తెలిసింది. అంతేకాకుండా, సరోగసీ పేరుతో పిల్లల కొనుగోలు, అమ్మకాలు జరుగుతున్నట్టు పోలీసులు గుర్తించారు. బాధితులు ఫిర్యాదు చేయగా బెదిరింపులకు పాల్పడినట్టు సమాచారం.

ఈ కేసులో అరెస్టయిన నిందితుల వివరాలు ఇలా ఉన్నాయి:
డా. అట్లూరి నమ్రత (64): ఫెర్టిలిటీ సెంటర్ యజమాని
పచ్చిపాల జయంత్ కృష్ణ (25): ఆమె కుమారుడు
సి. కళ్యాణి అచ్చయ్యమ్మ (40): సెంటర్ మేనేజర్
గొల్లమండల చెన్నరావు (37): ల్యాబ్ టెక్నీషియన్
నార్గుల సదానందం (41): అనస్థీషియా డాక్టర్
ధనశ్రీ సంతోషి (38), మహమ్మద్ అలీ (38), నస్రీన్ బేగం (25): అసోం నివాసులు
ఇంకా ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు.
ప్రస్తుతం పోలీసులు సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌ను సీజ్ చేశారు. పెద్ద మొత్తంలో నకిలీ పరికరాలు, అనధికార చికిత్స పద్ధతులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. కేసులు కోర్టులో కొనసాగుతున్నాయని, బాధితులకు న్యాయం జరిగేలా పోలీస్ శాఖ అన్ని విధాలుగా సహకరిస్తుందని డీసీపీ రష్మి పెరుమాళ్ వెల్లడించారు.

# ఉగ్రవాదులకు ఎక్కడా సురక్షిత చోటు లేదు

ఆ రీతిలోనే ప్రస్తుతం తమ ప్రభుత్వం కూడా ఆయుధాలను స్వయంగా తయారుచేసి శత్రువులను మట్టుబెట్టేందుకు ఉపయోగిస్తుందని చెప్పారు. చోళచక్రవర్తుల పరిపాలన భారతదేశపు స్వర్ణయుగాలలో ఒకటని, ప్రజాస్వామ్యానికి జన్మనిచ్చింది చోళరాజులేనని అన్నారు.

ప్రజాస్వామ్యం అంటేనే బ్రిటన్ మాగ్నా కార్టా గురించి మాట్లాడుతుంటారని, వాస్తవానికి అంతకుముందే చోళసామ్రాజ్యంలో 'కుడ వోలై' పద్ధతి (కుండలో అభ్యర్థుల పేర్లున్న తాటి ఆకుల్లో ఒకదాన్ని తీయడం)లో ప్రజాస్వామ్యం వెల్లివిరిసిందని చెప్పారు. బృహదీశ్వరుడి పాదాల వద్ద కూర్చునే భాగ్యం తనకు లభించిందని, ఆ సందర్భంగా 140 కోట్ల మంది భారతీయుల సంక్షేమం కోసం, దేశ పురోగతి కోసం ప్రార్థించానని చెప్పారు. ఇతర దేశాల నుంచి బంగారం, వెండి తీసుకొచ్చిన చాలామంది రాజులు గురించి మనకు తెలుసని, అయితే రాజేంద్రచోళుడు మాత్రం గంగాజలాన్ని తీసుకొచ్చారని కొనియాడారు. బృహదీశ్వరాలయ సందర్శనకు వచ్చిన తాను కూడా కాశీ నుంచి గంగాజలాన్ని ఆవుడయార్ (పరమేశ్వరుడికి)కు సమర్పించేందుకు తీసుకురావడం అదృష్టంగా భావిస్తున్నాన ని ఆయన చెప్పారు. కాగా, రాజేంద్ర చోళుడిని భావితరాలవారు స్మరించుకునే ఆ చక్రవర్తి రూపం ఉన్న ప్రత్యేక నాణేన్ని ప్రధాని మోదీ ఆవిష్కరించారు.

ఆగస్టు.. విప్లవాల మాసం

'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, జూలై 27: ఆగస్టు నెలను విప్లవాల మాసంగా ప్రధాని మోదీ అభివర్ణించారు. 'మన్ కీ బాత్' 124వ ఏపిసోడ్‌లో భాగంగా ఆదివారం ఆయన పలు అంశాలపై మాట్లాడారు. '1908 ఆగస్టు 11న బిహార్‌లోని ముజఫర్‌పూర్‌లో 18 సంవత్సరాల యువకుడిని దేశభక్తి ప్రదర్శించిన కారణంగా బ్రిటిషర్లు ఉరి తీశారు. ఆ సమయంలో అతడి ముఖం భయానికి బదులు గర్వంతో నిండి ఉంది. తమ దేశం కోసం ప్రాణాలు అర్పించేవారు అనుభవించే గర్వం అది. ఆ యువకుడే ఖుదీరాం బోస్. 18 ఏళ్ల వయసులో అతను ప్రదర్శించిన ధైర్యం యావత్ దేశాన్ని కదిలించింది. ఆగస్టు 1న లోకమాన్య బాల గంగాధర్ తిలక్ వర్ధంతి. 8న మహాత్ముడి నేతృత్వంలో క్విట్ ఇండియా ఉద్య మం మొదలైంది. 15న స్వాతంత్ర్య దినోత్సవం నాడు మన స్వాతంత్ర్య సమర యోధులను స్మరించుకుంటాం' అని మోదీ పేర్కొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌తో అద్భుత ఫలితాలు

'విజయవాడలో నీటి నిర్వహణ పద్ధతులు భేష్' అని ప్రధాని మోదీ ప్రశంసించారు. విజయవాడ, కరాడ్‌లో నీటి నిర్వహణ కోసం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అనేక వినూత్న పద్ధతులను అనుసరిస్తున్నాయని తెలిపారు. కలిసి పనిచేస్తే అసాధ్యాన్ని కూడా సుసాధ్యం చేయొచ్చని స్వచ్ఛ భారత్ నిరూపించిందని చెప్పారు. ఈ మిషన్ త్వరలోనే 11 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందని, ఇదొక సామూహిక ఉద్యమంలా సాగిందని ఆయన పేర్కొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు మా బాధ్యత – మంత్రి జూపల్లి కృష్ణారావు

## విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థితిలోకి రాణించాలి

**నాగర్ కర్నూలు జూలై 27**

ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాల విద్యార్థినులు శృతి, మమత, దీపిక లను, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి తో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధిత విద్యార్థినులకు ఉత్తమ వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులకు మంత్రి ఆదేశించారు. విద్యార్థినిల తల్లిదండ్రులతో మాట్లాడిన మంత్రి, ప్రభుత్వం వారి పిల్లల ఆరోగ్యంపై పూర్తి శ్రద్ధ వహిస్తుందని భరోసా ఇచ్చారు. ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు ఉయ్యాలవాడ లో ఉన్న మహాత్మ జ్యోతిబా గురుకుల పాఠశాలను సందర్శించారు. పాఠశాల వంటగది, పరిసరాలను వంట సామాగ్రిని, ఆహార పదార్థాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు గురుకుల పాఠశాలలో విద్యార్థినీలతో మాట్లాడుతూ, విద్యార్థినీలు అసూయ, భయాలు దూరం చేసి భవిష్యత్తుపై దృష్టి సారించాలని, ప్రభుత్వ పరంగామేము మీతో ఉన్నాము. మీ ఆరోగ్యం, విద్య రెండు మాకెంతో ప్రాధాన్యతైనవి మీరు బలంగా ఉండాలి, చదువులో మెరుగ్గా ఉండాలని విద్యార్థినులకు స్ఫూర్తిదాయక గీతాలను తన చరవాణి ద్వారా వినిపించి ఉత్సాహం కలిగించారు ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం, విద్యా, భవిష్యత్తు మా ప్రభుత్వ బాధ్యత అని, విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తూ కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. గురుకుల పాఠశాలలో జరిగిన ఘటనపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. గురుకులాల్లో పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలను పెంచి, ఎంత ఖర్చు చేస్తుందని, స్థానిక సిబ్బంది అధికారులు ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు మెరుగైన భోజన వసతులు కల్పించేందుకు కృషి చేయాలని సూచించారు. పరిశుభ్రత వాతావరణం లో వంటలు వండి విద్యార్థులకు మెరుగైన వసతులు నాణ్యమైన భోజనం వసతిని కల్పించాలని మంత్రి అధికారులకు సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ గా చర్యలు చేపట్టాలని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు వెంట బీసీ గురుకులాల సెక్రటరీ సైదులు, అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, డిఎంహెచ్ఓ, స్వరాజ్యలక్ష్మి, డిఇఓ రమేష్ కుమార్, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.



# ప్రజాస్వామ్యానికి సిద్ధాంతపరమైన రాజకీయాలే రక్షణ మార్గం

విద్యార్థి రాజకీయాల్లో సిద్ధాంతాలకు ప్రాధాన్యం ఇవ్వాలి

సిద్ధాంతాలపై నమ్మకంతో విద్యార్థి నాయకత్వం ఏర్పడాలి అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. "ధన ప్రభావం తగ్గి, విలువలతో కూడిన భిన్నాభిప్రాయాలు ఉన్న రాజకీయ పద్ధతులు స్థిరపడాలి. అప్పుడే ప్రజాస్వామిక స్ఫూర్తిని నిలబెట్టుకోగలుగుతాం," అని తెలిపారు.

జైపాల్, పీవీ స్ఫూర్తితో పరిపాలన

జైపాల్ రెడ్డి, పీవీ నరసింహారావు వంటి మహానేతల స్ఫూర్తితో అభివృద్ధి, సంక్షేమాన్ని సమతూకంగా కొనసాగిస్తూ తెలంగాణ ప్రభుత్వాన్ని నడిపిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ ప్రొ. పురుశోత్తం రెడ్డి, %×జఖీూ×% చైర్ పర్సన్ డా. యశస్వీ శోభారాణి, వైస్ చాన్సలర్ ప్రొ. ఎల్ఎస్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# జూరాలకు భారీ వరద..

12 గేట్లు ఎత్తివేత !

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కృష్ణా నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. కర్ణాటకలోని ఆల్మట్టి, నారాయణపూర్ జలాశయాల నుంచి పెద్ద ఎత్తున ఇన్‌ఫ్లో రావడంతో%ొ% జూరాల ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. ఈరోజు (శనివారం) సాయంత్రం 6 గంటల వరకు ప్రాజెక్టులోకి ప్రవేశించే వరద నీటి ప్రవాహం 75,000 క్యూసెక్కులుగా నమోదైంది. వరద తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు అప్రమత్తమై 12 గేట్లను ఎత్తి దిగువన శ్రీశైలం వైపు విడుదల చేశారు.

ఇదిలా ఉండగా, జూరాల స్పిల్‌వే ద్వారా ప్రస్తుతం 47,000 క్యూసెక్కుల నీరు విడుదలవుతుండగా.. పవర్ హౌస్ ద్వారా 34,286 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు. కొయిలసాగర్ లిఫ్ట్ ద్వారా 315 క్యూసెక్కులు, నెట్టంపాడు లిఫ్ట్ ద్వారా 750 క్యూసెక్కులు, ఎడమ కాల్వ (%ావీజ%) ద్వారా 550 క్యూసెక్కులు, కుడి కాల్వ (%=వీజ%) ద్వారా 480 క్యూసెక్కులు, ఆర్‌డీఎస్ లింక్ కాల్వ ద్వారా 150 క్యూసెక్కులు, పారలల్ కెనాల్ ద్వారా 200 క్యూసెక్కులు, భీమా లిఫ్ట్–%××% ద్వారా 750 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు. మొత్తం డిమాండ్లు కలిపి 72,445 క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టు నుంచి విడుదల అవుతోంది.

జూరాల ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం (%ఖీ=ూ%) 318.516 మీటర్లు (9.657 టీఎంసీలు సామర్థ్యం) కాగా, ప్రస్తుతం నీటిమట్టం 317.680 మీటర్ల (1,042.257 అడుగులు) వద్ద ఉంది. ప్రాజెక్టులో మొత్తం నీటి నిల్వ 7.991 టీఎంసీలు ఉండగా, లైవ్ స్టోరేజ్ 4.284 టీఎంసీలుగా ఉంది.

వరద ప్రవాహం కొనసాగుతుండటంతో అధికారులు పర్యవేక్షణను మరింత కఠినంగా నిర్వహిస్తున్నారు. ప్రాజెక్టు దిగువ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.

# ఆశ, అత్యాశలే సైబర్ నేరగాళ్ల ఆయుధాలు : జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

నారాయణపేట జిల్లా ( జూలై 27) :

డబ్బులు పోయాక బాధపడడం కంటే అవగాహనతో వ్యవహరించి జాగ్రత్త పడాలని జిల్లా ఎస్పీ అన్నారు. విలాసవంతమైన వస్తువులిస్తామని, ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని,విదేశీ యాత్రలకు పంపుతామని, రక రకాల మాయమాటలతో ఆఫర్లు పెట్టి, ప్రజల నుండి మొదటగా సభ్యత్వాలను స్వీకరించి, వారితో మరికొంతమందిని సభ్యులుగా చేర్పించే ప్రయత్నం చేస్తూ, ఎంత ఎక్కువ మందిని సభ్యులుగా చేర్పిస్తే అంత అధిక మొత్తంలో డబ్బులు తిరిగొస్తాయని నమ్మించి ప్రజల్ని మభ్యపెట్టే కొత్త కొత్త టెక్నిక్ లతో సైబర్ నేరగాళ్లు మార్కెట్ లోకి వస్తున్నారని,ఇలాంటి నూతన స్కీం ల పట్ల, నేరగాళ్ల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముందనీ జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం సైబర్ నేరాలు జరుగుతున్న తీరు,సైబర్ నేరాలకు ప్రజలు గురైతున్న విధానం , ప్రజలు సైబర్ నేరాలకు గురి కాకుండా జాగ్రత్త పడాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది అని తెలిపారు. మొబైల్ కు లేదా సోషల్ మీడియా ఫ్లాట్ పామ్ లో అనేక కంపెనీల పేర్లతో బ్లూ లింక్ ద్వారా ఫైల్ వస్తుందని దానిని ఇన్స్టాల్ చేసుకున్నాక అప్లికేషన్ లో రిజిస్టర్ అయిన తరువాత ఒక వాట్సాప్ గ్రూపు కు యడ్ చేస్తారని, వారు అంతకు ముందు పెట్టినా ఇన్వెస్ట్మెంట్, వచ్చినా ప్రాఫిట్ కు సంబంధించిన నకిలీ పత్రాలను గ్రూపు లో షేర్ చెయ్యగా వాటిని నమ్మి మొబైల్ వినియోగ దారులు ఇన్వెస్ట్మెంట్ పెట్టడం జరుగుతుందని, మొదట చిన్న చిన్న అమౌంట్ కు లాభాలు వెంటనే ఇస్తారని, ఎక్కువ అమౌంట్ పెట్టాక రెస్పాండ్ కారని, అలాగే ఇంకో విధానంలో నెక్ట్ లెవెల్ అంటూ ఎక్కువ అమౌంట్ తో ఎక్కువ సంఖ్యలో ఒకరి క్రింద ఒకరిని జాయినింగ్ చెపిస్తూ, వీక్ ఎండ్ లలో సక్సెస్ మీటింగ్ లు పెడుతూ ఎక్కువ మందిని జాయిన్ చేపించిన వారిని సత్కరిస్తూ మరింత ఎక్కువ మందిని జాయిన్ చేసేలా ప్రోత్సహిస్తారని, ఎక్కవ సంఖ్యలో ప్రజలు జాయిన్ అయి భారీగా పెట్టుబడులు పెట్టాక ఒకే సారి కంపని ఎత్తేస్తారని అన్నారు. ముఖ్యంగా మనకు ఎటువంటి సంబంధం లేని వాళ్ళు మనకు ఏ విధమైన ఆర్థిక ప్రయోజనం ఊరికే చెయ్యరు. మనల్ని నమ్మించి, మభ్యపెట్టి, వంచించి మన దగ్గర, మన ద్వారా మరికొందరి కష్టార్జితాన్ని కొల్లగొట్టడమే వారి పని అని అన్నారు.మన ఆశ, అత్యాశే వారి ఆయుధాలు కాబట్టి ఇలాంటి నేరాల పట్ల, మొబైల్ ఫోన్లను చూసే మనకు ఫేస్బుక్, వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్, ఈమెయిల్, ఫోన్ కాల్ ల ద్వారా మీ దృష్టిని ఆకర్షించే ఈ కుట్రలకు ఎట్టిపరిస్థితుల్లో లొంగవద్దని సూచించారు. తొందరపడి బాధలను, నష్టాలను కొని తెచ్చుకోకండని, ఒకవేళ మీరు అన్ని జాగ్రత్తలను తీసుకున్నా కూడా మోసపోయిన పక్షంలో ఒక్క క్షణం ఆలస్యం చెయ్యకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్ కి గానీ, %ఙఙ.ఎఎవతీఎతీఱఎవ.స్త్రశీజ.ఱఅ% ద్వారా కానీ లేదా మీ సమీప పోలీస్ స్టేషన్ లో నైనా వెంటనే పూర్తి వివరాలతో పిర్యాదు చెయ్యాలని "ఆలస్యం విషం అత్యాశ కొంప ముంచుతుంది" అనే నానుడిని మనసా వాచా కర్మణా నమ్మండి అని జిల్లా ప్రజలకు సూచించారు.జిల్లా లో జరుగుతున్న సైబర్ నేరాలను జిల్లా సైబర్ సెక్యూరిటీ టీమ్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ బాధితులు వె%శీ%టనే పోలీస్ స్టేషన్ లలో సైబర్ వారియర్స్ ను కలిసేలా చేసి సంబంధిత బ్యాంకు వారితో మాట్లాడి అమాంట్ ను హోల్డింగ్ చేయించడం, గ్రామాలలో సైబర్ వారియర్స్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లు చారిత్రాత్మక పథకం.



## రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.రైతులకు సరిపడా యూరియా అందించే బాధ్యత ప్రభుత్వానిది.
## ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.
## ఉమ్మడి జిల్లా అధికారులతో సమీక్షా సమావేశంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క..



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 27 జూలై/ అక్షరం న్యూస్ :**
ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల పురోగతిపై పాల్వంచలోని ఐడిఓసి సమావేశ మందిరంలో ఆదివారం సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాకాటి శ్రీహరి, రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.
సమీక్షలో జిల్లాల్లో వర్షాభావం, వరద ముంపు, సీజనల్ వ్యాధులు, ఎరువుల సరఫరా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రేషన్ కార్డుల పంపిణీ, వనమహోత్సవ కార్యక్రమం, విద్యా రంగ అభివృద్ధి తదితర అంశాలపై సమగ్రంగా చర్చించబడింది. భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఖమ్మం కలెక్టర్ అనుదీప్ దుర్శెట్టి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మంత్రులకు జిల్లాల ప్రస్తుత పరిస్థితులపై వివరాలు ఇచ్చారు.

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.
భారీ వర్షాలు, వరదలను ఎదుర్కొనేందుకు యాక్షన్ ప్లాన్ తో అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు.ఇందిరా సౌర జలవికాసం పథకం కింద ఈ రైతులకు సోలార్ పంపులు, డ్రిప్, స్ప్రింక్లర్లు, ఉద్యానపంటల సాగుకు ఉచితంగా సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. మూడు సంవత్సరాల్లో రూ.12,600 కోట్లు ఖర్చు చేసే ఈ పథకం ద్వారా గిరిజన రైతుల అభివృద్ధి జరుగుతుందన్నారు.
ప్రతి జిల్లాలో మహిళా సంఘాల ద్వారా చేపల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు 25 ఎకరాల స్థలంలో నిర్మించాలని, ఈ పాఠశాలలు ఇతర విద్యా సంస్థలకు ఆదర్శంగా ఉండేలా అభివృద్ధి చేయాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై వర్షాకాలంలో ప్రత్యేక దృష్టి అవసరమని, వైద్య పరీక్షలు నిరంతరం నిర్వహించాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా పేదల సంక్షేమానికి, పేదలను ఆర్థికంగా అభివృద్ధి పరచడానికే మహాలక్ష్మి పథకం, 500 కే గ్యాస్ బండ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం కింద ఇప్పటివరకు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు మహిళలు చేశారన్నారు . భారతదేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేశామన్నారు. దీనికిగాను ప్రతి సోమవారం వారం నిధులు విడుదల చేస్తున్నామన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా చేయడానికి గాను బ్యాంకు లింకేజీ ద్వారా లక్ష కోట్ల రూపాయలు రుణాలు మంజూరు చేసే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. చేపపిల్లల పంపిణిలో ఈ సంవత్సరం ప్రయోగాత్మకంగా మహిళా సంఘాల ద్వారా చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాలు స్థాపించడం ద్వారా వారిని అభివృద్ధి చెందే విధంగా చర్యలు చేపట్టామన్నారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ.ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు కలసి పని చేయాలని అన్నారు. వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలని, రైతుల సమస్యలపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని, యూరియా తక్కువ ఉన్నట్టు తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని పేర్కొన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు విద్యాభివృద్ధికి మలుపుతిప్పే కార్యక్రమమని అభివర్ణించారు. ఆగస్టు రెండో వారంలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపడతామన్నారు. గత ప్రభుత్వం కంటే ఎక్కువ జాగ్రత్తలు పాటిస్తూ ప్రస్తుతం110 %వీవీ% చేప పిల్లలు పంపిణీ చేయడంతో పాటుగా, కౌంటింగ్ ప్రకారం అందజేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చెరువు గట్ల పైన చెరువు సామర్థ్యం, ఎన్ని చేప పిల్లలు పెంపకం చేపడుతున్నాం, వాటి యొక్క ఉత్పత్తి ఎక్కడ నుంచి మరియు వాటి ఖర్చు తదితర పూర్తి వివరాలు సంబంధించిన బోర్డులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు తో పాటు ప్రతి ఒక్క ఇంటి ఆవరణంలో ఐదు మొక్కలను నాటే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.
మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.రాష్ట్రంలోని ఉమ్మడి ఖమ్మం జిల్లాను అభివృద్ధి మోడల్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. గత పాలనలో అభివృద్ధి కార్యక్రమాలు లేవన్న ఆయన, ఈ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా యూరియా సరఫరా చేయడంపై కట్టుబడి ఉందన్నారు. వరదలు, వర్షాలకు సంబంధించి అన్ని ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. జిల్లాలో సరిపడినంత యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.అధికారులు ప్రజా సంక్షేమ ప్రభుత్వ లక్ష్యాన్ని ముందుంచుకొని పనిచేయాలని అన్నారు. వన మహోత్సవంలో భాగంగా నాటిన ప్రతి మొక్క సంరక్షణ చేపట్టాలన్నారు. రెవెన్యూ శాఖలో చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆగస్టు 15 నాటికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసుకుని పంపిణీ చేయు విధంగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆగస్టు నెలలో శ్రావణమాసం సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు జరిగేటట్లు తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను సరఫరా చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ప్రతివారం ఇందిరమ్మ ఇండ్లకు నిధులు మంజూరు చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని పేదవారి సంక్షేమం కోసం రూపొందించిన పథకం అన్నారు. దీనిని ప్రజల్లోకి తీసుకోవలసిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధుల పైన ఉందన్నారు. పంచాయతీరాజ్ మరియు ఆర్ అండ్ బి శాఖ పరిధిలోని పెండింగ్ లో ఉన్న అన్ని పనులను త్వరితగతను పూర్తి చేయాలన్నారు. రహదారుల వెంట ఏర్పడిన గుంటలను పూడ్చాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. వర్షాకాలం నీరు కలుషితమయ్యే అవకాశం ఉందని, అలా జరగకుండా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని జాగ్రత్తలు.తీసుకోవాలన్నారు.ఆస్పత్రులు, వసతి గృహాలు పర్యవేక్షించడానికి ప్రతి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించి, ప్రతి నెల ఒక ప్రణాళిక ద్వారా ఆసుపత్రులు వసతి గృహాలు పరిశీలించి నివేదికలు అందచేయాలని ఆదేశించారు.

ఈ సమీక్ష సమావేశంలో ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్ ఐఏఎస్, ఎస్పి రోహిత్ రాజు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్, సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి, అటవీ శాఖ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య, టి జి ఐ డి సి చైర్మన్ మువ్వ విజయ్ బాబు, జిల్లా అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వానికి రైతుల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే, రాష్ట్రానికి తగినంత యూరియా వెంటనే సరఫరా చేయాలి

## వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
## ఆగస్టు నెల అవసరాలను తీర్చేందుకు రాష్ట్రానికి అదనంగా మూడు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించాలి
## కేంద్ర ఎరువుల శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా కు లేఖ.








**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 27 జూలై/ అక్షరం న్యూస్:**
ఐడిఓసి కార్యాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలోని రైతులకు యూరియా అందకపోవడం వల్ల తీవ్ర సంక్షోభం నెలకొనడంతో, కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణలో ఖరీఫ్ పంటల సాగు ఉధృతంగా సాగుతున్న నేపథ్యంలో, ఆగస్టు 2025 నెలలో యూరియా వినియోగం 3 లక్షల మెట్రిక్ టన్నుల (ఎల్ ఎన్ టి ఎస్ ) కు పైగా ఉండే అవకాశం ఉందని తెలిపారు.ఈ నేపథ్యంలో, కేంద్ర ఎరువుల శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా కు లేఖ రాసిన తుమ్మల నాగేశ్వరరావు గారు, రాష్ట్రానికి అదనంగా మూడు లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించాలన్నారు. ఇప్పటికే జూన్, జూలై నెలల్లో యూరియా సరఫరా తక్కువగా ఉండటంతో, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని లేఖలో స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 1.16 కోట్ల ఎకరాల పంటలలో ముఖ్యంగా వరి, పత్తి, మక్క వంటి ప్రధాన పంటలకు యూరియా అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రం వద్ద 1.45 లక్షల మెట్రిక్ టన్నుల మాత్రమే మిగిలి ఉండగా, ఏప్రిల్ నుండి జూలై 2025 మధ్య కాలంలో 2.37 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా లోటు నమోదైనట్టు తెలిపారు. ఈ లోటు వల్ల సాగు ప్రక్రియకు అంతరాయమయి పంట దిగుబడి నాణ్యతపై ప్రభావం చూపే ప్రమాదం ఉందన్నారు.
ఈ పరిస్థితుల్లో రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొని, అవసరమైన యూరియాను సమయానికి సరఫరా చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి ఇప్పటివరకు అందించిన సహాయానికి కేంద్రానికి కృతజ్ఞతలు తెలుపుతూ, రైతులకు మద్దతుగా మరింత సహకారం అందించాలని లేఖలో కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేకాధికారి సురేంద్రమోహన్, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామ రెడ్డి, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకున్న ప్రముఖ దర్శకుడు బోయపాటి శ్రీను.



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /జులై 27 /అక్షరం న్యూస్ :**
ప్రముఖ దర్శకుడు బోయపాటి శ్రీను భద్రాచల రాముని దర్శించుకున్న సందర్భంగా ప్రముఖ తెలుగు సినీ దర్శకుడు బోయపాటి శ్రీను ఈరోజు భద్రాచలంలో వెలసి ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామివారి ఆలయాన్ని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆయన స్వామివారి దర్శనార్థం ఉదయం ఆలయానికి విచ్చేసి పూజారుల మంత్రోచ్ఛారణల మధ్య పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.
వేదపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక దర్శనం, తీర్థప్రసాద వితరణ, ఆశీర్వచన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా ఆలయ ఏఈవో శ్రావం కుమార్ బోయపాటి శ్రీనుకి శేషవస్త్రం, ఆలయ తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వల్లభనేని చందు, కనకమేడల హరిప్రసాద్,రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి
### తెలిసినవారు పోలీస్ వారిని సంప్రదించండి



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జులై-27(అక్షరం న్యూస్)**
సిరిసిల్ల ప్రభుత్వఆస్పత్రిలో చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ముస్తాబాద్
ఎస్సై గణేష్ తెలిపిన వివరాల ప్రకారం.. ముస్తాబాద్ మండల కేంద్రం లోని మండలేశ్వర స్వామి ఆలయం దగ్గర ఒక వ్యక్తి , వయస్సు సుమారు 45 సం. నుండి 50 సం లు, కల వ్యక్తి వర్షం కి తడిసి , వణుకుతు మాట్లాడలేని స్థితి లో ఉండగా , అతన్ని గమనించిన స్థానికులు పోలీసుల కు సమాచారం అందచేసారని తెలిపారు. ,వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రి కీ తరలించినట్లు ఎస్ ఐ తెలిపారు. ఆయన చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు , మృతుడు సన్నగా , చామన ఛాయ రంగు కలిగి ఉన్నాడని , కుడి చెంప పై పుట్టుమచ్చ కలిగి, కొద్దిగా బట్ట తల కలిగి ఉన్నాడని తెలిపారు , మృతుని పై నలుపు రంగు డ్రాయర్ (షార్ట్)మాత్రమే కలిగి ఉన్నట్లు తెలిపారు , ప్రస్తుతం మృతుని శవం సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రి లో మార్చురీ గది లో కలదని, వివరాల కోసం ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ ( 8712656371 ) లో సంప్రదించగలరని తెలిపారు.

## చంద్రబాబు డైరెక్షన్ లోనే కేటీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు

-కేటీఆర్ పై అనుచిత వాక్యాలు చేసిన ఎంపీ రమేష్ దిష్టి బొమ్మ దహనం
-దహనం చేసిన బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్



**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ జూలై 27 (అక్షరం న్యూస్):**
బిఆర్ఎస్ పార్టీ నాయకుడు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆంధ్రప్రదేశ్ అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ పై బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ సిరిసిల్ల పాత బస్టాండ్ లో దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా రవి గౌడ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డైరెక్షన్ లోనే అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ అనుచిత వాక్యాలు
చేశాడని భే షరతుగా కేటీఆర్ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మీ బిజెపి పార్టీ మా తెలంగాణాకు ఎప్పుడు వ్యతిరేకమని తెలంగాణకు నష్టం చేయాలని చూస్తారని మండిపడ్డారు. మీ పార్టీ తెలంగాణలో పాగా వెయ్యాలని చూస్తున్నరని అవేమీ పప్పులు ఉడకవని హెచ్చరించారు. ఇకపై మీరు మా కేటీఆర్ పై అనుచిత వాక్యాలు చేస్తే కేటీఆర్ అభిమానులు నాలుక చీరేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మట్టి శ్రీనివాస్, ముద్దం అనిల్ గౌడ్, కోడం వెంకటేశం, ఎస్.కె అప్రోచ్, శ్రీనివాస్, హరీష్, రాము, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## మూడవ సారి సిపిఐ జిల్లా కార్యదర్శి గా ఎన్నికైన సాబీర్ పాషాకు శుభాకాంక్షలు తెలిపిన మైనారిటీ నాయకులు డా. నయీమ్ ఖురేషి.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /27 జూలై /అక్షరం న్యూస్:**
అశ్వారావుపేట లో మూడవ సిపిఐ జిల్లా మహాసభలో జరిగిన కార్యరక్రమంలో ఏకగ్రీవంగా మూడవ సారి సాబీర్ పాషా ను ఎన్నుకున్న సందర్భంగా రాష్ట్ర మైనారిటీ నాయకులు ఉర్దూ ఘర్ అధ్యక్షులు డా. నయీమ్ ఖురేషి సోదరుడు, ప్రియమిత్రుడైన సాబీర్ పాషా కు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మహమ్మద్ షరీఫ్, ఎండీ ఇక్బాల్, మహమ్మద్ అబ్దుల్ వాహబ్, జమీల్, రెహ్మాన్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అధికారులారా ఊర్లో..! ఉన్నారా.. లేరా..?

**బస్తీలలో ఉన్న మున్సిపల్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి.**

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ డిమాండ్**







**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 27 జూలై /అక్షరం న్యూస్ :**

కొత్తగూడెం పట్టణ పరిధిలో ఉన్నటువంటి బస్తీలలో సిపిఎం పార్టీ ప్రతినిధి బృందం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వార్డుల్లో సిపిఎం బృందానికి ప్రజానీకం, నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలు వివరించారు. ప్రధానంగా బస్తీలో ఉన్న డ్రైనేజీలు నెలల తరబడి శుభ్రం చేయట్లేరని ,చెట్లు, చెత్తాచెదారంతో ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని, బస్తీలలోకి చెత్త ఎత్తే బండ్లు కూడా రావడం లేదని, కిన్నెరసాన్ని మంచినీరు పైపులు పగిలిపోయాయని వాటిని మరమ్మత్తులు చేసే వారు రావడంలేదని, తదిత తదితర సమస్యలను సిపిఎం నాయకత్వానికి వివరించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ మాట్లాడుతూ కొత్తగూడెం పట్టణంలో మున్సిపాలిటి గా మొనటి వరకు ఉందని , ఇప్పుడు కార్పొరేషన్ ఏర్పాటు అయిందని,అభివృద్ధి కోసమే కృషి చేస్తున్నామని ప్రగల్భాలు పలికిన ప్రభుత్వం ,ప్రజా ప్రతినిధులు వారి మాటలన్నీ నీటి మూటలుగా ఉన్నాయని విమర్శించారు నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని అధికారులు, సంబంధిత సిబ్బంది పరిష్కరించడం లేదని ఆయన విమర్శించారు. వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని డ్రైనేజీ చెట్లు శుభ్రం చేసి , రోజువారి పేరుకుపోతున్న చెత్తను ఏరోజుకారోజు తీసివేసే ప్రణాళిక బద్ధమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులని డిమాండ్ చేశారు. వర్షకాలంలో ప్రజలకు ఆరోగ్య సమస్యలు తీవ్రతరం అవుతాయని అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు సైతం ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని అధికారం ఉంటేనే ప్రజల వద్దకు వెళ్తున్నారనీ, అధికారం లేకుంటే ప్రజలను విస్మరించి వారి ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారన్నారు. పార్టీ ల పేరు చెప్పుకుని నాయకులను ప్రజలు గమనిస్తూనే ఉండాలని ఆయన అన్నారు . ఎన్నికలప్పుడే వచ్చి వాగ్దానాలు చేసి ఓట్లు వేయించుకొని ,గెలిచినాక ప్రజలకు ముందు వచ్చే పార్టీలను ,ప్రజాప్రతినిధులను బుద్ధి చెప్పాలని ప్రజలకు హిత బోధన చేసారు. బస్తిలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని వారు డిమాండ్ చేశారు . స్థానిక మున్సిపల్ పరిధిలో ఉన్న సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఆందోళన ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ పర్యటనలో సిపిఎం సీనియర్ నాయకులు ఎన్ఎస్ రాజు ,సిపిఎం శాఖ కార్యదర్శి గూగులోత్ సక్రాం, గిరి, విజయమోహన్ ,అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# తీజ్ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ



**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 27/అక్షరం న్యూస్ :**

–కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోనీ కట్టుకాల్వ తండాలో తీజ్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా బలరాం నాయక్ మాట్లాడుతూ గిరిజనులందరికి తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.గిరిజన సాంస్కృతిక వైభవానికి తీజ్ పండుగ ప్రతీకగా నిలుస్తుందన్నారు.గిరిజన మహిళలు ఆనందంగా జరుపుకునే ప్రకృతి పండగ తీజ్,అని భక్తి శ్రద్ధలతో జరుపుకోవలన్నారు.తీజ్ పండగ సందర్భంగా గోధుమ బుట్టలు నెత్తిన పెట్టుకొని పాటలు పాడుతూ,గిరిజన నృత్యం చేసిన గిరిజన మహిళలు.గిరిజనుల తో కలిసి గోధుమ బట్టలు నెత్తిన పెట్టుకున్న ఎంపీ బలరాం నాయక్ .ప్రకృతిని ఆరాధిస్తూ గొప్పగా పూజించే గిరిజన సాంస్కృతిక పండగ తీజ్ ఉత్సవాల్లో పాల్గొనటం సంతోషంగా ఉంది.శ్రావణ మాసంలో గిరిజన మహిళలు అంతా కలిసి ఘనంగా నిర్వహించుకునే తీజ్ పండుగ గిరిజన సాంస్కృతిక వైభవానికి నిదర్శనం అన్నారు.ప్రకృతి తమను చల్లగా చూడాలని కోరుకున్నారు.పూలను,ప్రకృతి ని ఆరాధిస్తూ పండుగలు జరుపుకోవటం మన సంస్కృతి,సంప్రదాయాలకు చిహ్నంగా మారిందన్నారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి,ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి, పిసిసి మెంబర్ దశ్రు నాయక్,బండారు దయాకర్,మార్కెట్ డైరెక్టర్స్ వసంత రావు, ఎండీ ఆయుబ్ ఖాన్,బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక నాగరాజు,మాజీ ఉపసర్పంచ్ వెంకన్న,బాధ్య నాయక్,తారక సుధాకర్,మైనార్టీ సెల్ అధ్యక్షుడు రఫీ,రషీద్,బదవత్ సుమన్,బాల,హనుమ, ఎలేందర్,మాజీ ఉప సర్పంచ్ రఫీ,రాపోలు శ్రీనివాస్,రాజేష్,నయీం,అఖిల్,పని, హరి కృష్ణ, ఎండీ సమీర్,సేవల్,సుందర్ వెంకన్న,ఉప్పునూతల శ్రీను,సురేష్,బానోత్ వెంకన్న, యాకుబ్,చందు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, స్థానికులు,తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఎస్, సాబీర్ పాషా

## 3వ సారి ఏకగ్రీవ ఎన్నిక



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ అశ్వారావుపేట /27 జూలై/ అక్షరం న్యూస్ :**

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శిగా ఎస్కే సాబీర్ షాషా ఎన్నికయ్యారు. అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలోని శ్రీశ్రీ ఫంక్షన్ హాల్ (మియాజానీ నగర్) లో రెండవ రోజు ఆదివారం జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ 3వ మహాసభల్లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య సమక్షంలో ఈ ఎన్నిక ఏకగ్రీవమైంది. ఈ మహాసభలో సిపిఐ నూతన జిల్లా కౌన్సిల్ ను ఎన్నుకున్నారు. 79 మంది కౌన్సిల్ సభ్యులు, 27 మంది కార్యవర్గ సభ్యులు మరో ముగ్గురు ఆహ్వానింతులుగా 30 మందితో కార్యవర్గం మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. విద్యార్థి దశ నుండి కమ్యూనిస్టు పార్టీలో చురుకైన పాత్ర పోషించి విద్యార్థి,కార్మిక ఉధ్యమాల్లో తనదైన భూమిక పోషించిన పాషా మూడో సారి జిల్లా కార్యదర్శిగా ఎంపికకావడం పట్ల పలువురు హర్యంవ్యక్తం చేస్తున్నారు.1995లో ఏఐఎస్ఎఫ్ కొత్తగూడెం కార్యదర్శిగా పనిచేస్తూ సిపిఐ సభ్యత్వం తీసుకున్నారు. ఏడు సం. పాటు విద్యార్థి విభాగం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శిగా విధులు నిర్వహించారు. 2001లో ఏఐఎస్ఎఫ్ ఉమ్మడి ఏపీ రాష్ట్రకార్యదర్శిగా బాధ్యలు చేపట్టారు. పార్టీ అవసరాల నిమిత్తం 2002 లో కొత్తగూడెం పెట్టణ సిపిఐ కార్యదర్శిగా ఎంపికయ్యారు. 2005 నుండి 2010 వరకు కొత్తగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయన 2009–2017 వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శిగా పని చేశారు.2017లో కొత్తగూడెం జిల్లా కార్యదర్శిగా పాల్వంచలో జరిగిన జిల్లా మహాసభల్లో తొలిసారి ఎంపికయ్యారు. రెండో సారు మణుగూరు మహాసభల్లో, అశ్వారావుపేటలో జరిగిన 3వ జిల్లా మహాసభలో మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎంఏ సోషయాలజీ చదువుకున్న పాషా మొదటి నుండి వామపక్ష భావాజాలంతో ఉండే వారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు శాసన సభ్యునిగా విజయం సాధించడానికి కీలకపాత్ర పోషించారు. జిల్లాలో మంచి పట్టున్న నాయుకుడు కావడంతో మూడో సారి కూడా ఆయనకే పట్టం కట్టారు. ఇందులో భాగంగా పాషా మాట్లాడుతూ చిన్ననాటి నుండి వామపక్ష భావజాలంతో పెరిగిన తనను పార్టీ గుర్తించిందని, తనపై పెట్టిన పెద్ద బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించి పార్టీ పురోభివృద్ధి కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు పాలువాలతో సత్కరించి పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు.

## మూడు నెలల ఫర్నిచర్ తయారీపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం జిల్లా కలెక్టర్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 27 జూలై /అక్షరం న్యూస్ :**

నేషనల్ స్కిల్స్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ( ఎన్ ఎస్ టి ఐ ), అంబర్‌పేట్, హైదరాబాద్‌లో ఇచ్చే ఈ శిక్షణకు కనీసం పదో తరగతి పాస్ అయి, వయస్సు 30 సంవత్సరాల లోపు ఉన్న, కార్పెంటర్ పనిలో కొంత అనుభవం మరియు ఆసక్తి ఉన్న పురుషులు జూలై 29వ తేదీ ఉదయం 11 గంటలకు కలెక్టరేట్‌లో ( ఎన్ ఎస్ టి ఐ ) ప్రతినిధి నుండి కోర్సు సంబంధిత పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి. పాటిల్ గారు తెలిపారు.అదే రోజున ప్రీ–స్క్రీనింగ్ నిర్వహించబడుతుందని, మన జిల్లాకు చెందిన 10 మంది సభ్యులతో మొదటి బ్యాచ్ ఎంపిక చేయబడుతుందని ఆయన పేర్కొన్నారు.హైదరాబాద్‌లో మూడు నెలల పాటు స్వంత ఖర్చుతో ఉండి శిక్షణ పూర్తి చేయడానికి సిద్ధంగా ఉన్న అభ్యర్థులు మాత్రమే ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ కోరారు.

రూ. 5000 రిజిస్ట్రేషన్ ఫీజు జిల్లా యంత్రాంగం తరఫున చెల్లించబడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు

## రాష్ట్ర బాక్సింగ్ పోటీల్లో జిల్లాకు 8పతకాలు కైవసం.

**జిల్లా బాక్సింగ్ చీఫ్ ప్యాట్రన్ యెర్రా కామేష్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 27 జూలై/ అక్షరం న్యూస్:**

హైదరాబాద్ షేక్ పేట్ లో జరిగిన రాష్ట్ర సబ్ జూనియర్స్ బాక్సింగ్ పోటీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడాకారులు ఎనిమిది పతకాలు సాధించినట్టు జిల్లా బాక్సింగ్ చీఫ్ ప్యాట్రన్ యెర్రా కామేష్ తెలిపారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ షేక్ పేట్ లో ఈ నెల 25 నుండి 27వరకు జరిగిన రాష్ట్ర బాక్సింగ్ సబ్ జూనియర్స్ బాలురు,బాలికల విభాగాల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తరుపున పాల్గొన్న క్రీడాకారులకు మూడు రజత,అయిదు కాంస్య పతకాలు సాధించారని తెలిపారు.పతకాలు సాదించిన వారిలో ఎ.ప్రవళిక,ఎం.హనిత్య శ్రీ,కె.అరుణ్ కృష్ణ రజత పతకాలు సాధించగా కె.శరణ్య,కె.అమృత వర్షిణి,ఓ.సెహర్ష్ మహంత్,వి.సాయి కిరణ్,ఆర్.గణేష్ లు కాంస్య పతకాలు సాధించరని వారికి కోచ్ లుగా లిజి.ఈశ్వర్,నేహ సింగ్ వ్యవహరించగా క్రీడాకారులతో పాటు జిల్లా బాక్సింగ్ అధ్యక్షులు ఉదయ్ బండారి,జిల్లా ఊపాధ్యక్షుడు ఎండీ.షమీ ఉద్దీన్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోత్ రాజా,జిల్లా కార్యదర్శి వై. శివ సుబ్రమణ్యంలి తదితరులు పాల్గొన్నారు. పతకాలు సాధించిన క్రీడాకారులను లిబాక్సింగ్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్లయ్యా బండారి,జిల్లా క్రీడలు మరియు యువజన శాఖ అధికారి పరందమ రెడ్డిలి లు అభినందించారు

## మంత్రులతో కలిసి సమీక్షా సమావేశంలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి నాగాసీతారాములు





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 27 జూలై /అక్షరం న్యూస్ :**

కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన జిల్లాస్థాయి సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు . ఈ సమీక్ష సమావేశంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు , జిల్లా ఇంచార్జ్ వాకటి శ్రీహరి గారు , మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు గారు , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు , ఎంపీలు రామ సహాయం రఘురాంరెడ్డి గారు,బలరాం నాయక్ గారు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి వివిధ నియోజకవర్గ ఎమ్మెల్యేలు , వివిధ కార్పొరేషన్ చైర్మన్లు తోపాటు పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి నాగా సీతారాములు . ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు , గోదావరి వరదలు , యంగ్ ఇండియా స్కూల్స్ , ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు . ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు .

## కార్మిక పక్షపాతి జీబి నాగరాజూ ఆశయ సాధన కోసం కృషి చేయాలి.

**భూక్యా రమేష్ సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు**

**అమరజీవి కామ్రేడ్ జిబి నాగరాజు రెండవ వర్ధంతి కార్యక్రమం.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 27 జూలై /అక్షరం న్యూస్ : రుద్రంపూర్ సిపిఎం కార్యాలయం నందు అమరజీవి కామ్రేడ్ జిబి నాగరాజు రెండవ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ముందుగా నాగరాజు చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు గోసు సుబ్బారావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ మాట్లాడుతూ జీబీ నాగరాజు కార్మిక పక్షపాతిగా, ప్రజా కళాకారుడిగా, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన మహోన్నతమైన వ్యక్తిత్వం జీబీ నాగరాజుది అని ఆయన అన్నారు. నాగరాజు అన్న ఆశయ సాధన కోసం సిపిఎం పార్టీ కార్యకర్తలు అభిమానులు అందరం కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు .

ఈ కార్యక్రమంలో సిపిఎం కొత్తగూడెం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు నందిపాటి రమేష్ సిపిఎం సీనియర్ నాయకురాలు గోసుకమల,టోపీ సత్యనారాయణ, యూసఫ్ అలీ, సునీల్ పాల్గొన్నారు



## మల్కాపూర్‌లో మెగా ఉచిత వైద్య శిబిరం ..

# భారీ స్పందన

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



మల్కాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శ్రీ భగవతీ యూత్ ఆధ్వర్యంలో, కరీంనగర్ సన్‌రైజ్ ఆసుపత్రి సహకారంతో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో రక్తపోటు, షుగర్, కంటి చూపు, ఈసీజీ, సాధారణ వైద్య పరీక్షలు





నిర్వహించగా, మొత్తం 335 మంది ప్రజలు పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా, శిబిరానికి హాజరైన ప్రజలెవరైనా కరీంనగర్ సన్‌రైజ్ ఆసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరం వచ్చినట్లయితే, వారికి ఉచిత వైద్య సలహా (ఔట్‌పేషెంట్) మరియు అవసరమైన పరీక్షలపై 30 శాతం రాయితీ కల్పించబడుతుంది అని నిర్వాహకులు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ పి. దామోదర్, డాక్టర్ రమణి, డాక్టర్ సతీష్, డాక్టర్ వెంకటేష్ సేవలు అందించగా, భగవతీ యూత్ సభ్యులు కంకటి రవి గౌడ్, ఒల్లాల సురేష్, బొద్దున శ్రీనివాస్, నస్పూరి రమేష్, సలీం, పోరండ్ల తిరుపతి, ఆడెపు రమేష్, పైడా సాయి, మామిడాల గణేష్, కొంతం సాయినాథ్, ఎండి రహీం, పొన్నం విజయ్, ఈదునూరి శ్రీకాంత్, దుర్గ ప్రసాద్ గౌడ్ ఏం మహేందర్ బుద్ధ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ కలిగిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జులై 27 అక్షరం న్యూస్:**
2024-25వ విద్యా సంవత్సరం పదవ తరగతి ఫలితాలలో పెద్దపెల్లి జిల్లా స్థాయిలో 550 పైగా మార్కులు సాధించిన వోడ్నాల అరవింద్, చిప్ప సాత్విక్ పద్మశాలి విద్యార్థులను ఆదివారం పెద్దపల్లి లోని అమర్ చంద్ కళ్యాణ మండపం లో పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రామారావు, పెద్ద పెల్లి ఆర్డిఓ గంగయ్య అభినందనలు తెలిపి పారిశోథకం కింద 550 రూపాయలు అందజేయడం జరిగింది. ఎమ్మెల్యే ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అరవింద్, సాత్విక్ లాంటి ప్రతిభావంతుల్ని ప్రోత్సహించడం మనం దరి బాధ్యత అన్నారు. గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులు ఇలాంటి విజయాలు సాధించడం ఎంతో గర్వకారణమన్నారు. వీరిని చూసి మరింత మంది విద్యార్థులు స్ఫూర్తి పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా పద్మశాలి సంఘం అడహాక్ కమిటీ చైర్మన్ శ్రీ వలస నీలయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పద్మశాలి కుల బంధువులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్తాయి బాక్సర్ పోటీలో కనగర్తి విద్యార్థుల పథకాలు

**ఓదెల/ పెద్దపల్లి జూలై 27 (అక్షరం న్యూస్)**




గత మూడు రోజుల నుండి షేక్ పేట హైదరాబాద్ లో జరుగుతున్న రాష్ట్ర స్థాయి బాక్సింగ్ ఛాంపియన్ పోటీలలో పెద్దపల్లి జిలా తరపున పాల్గొన్న ఓదెల మండలంలోని కనగర్తి దాసరి పద్మా హన్మయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఐదుగురిలో ముగ్గురు పథకాలు సాధించారు...పిట్టల వర్షిత 58-61 కేజీల విభాగం హైదరాబాద్ మరియు పెద్దపల్లి ఫైనల్ మ్యాచ్ లో ఓటమి తో సిల్వర్ మెడల్ సాధించింది. ముద్దమల్ల అజయ్ కుమార్ 52- 550 కేజీ ల విభాగం లో అదిలాబాద్ మరియు పెద్దపల్లి సెమీ ఫైనల్ మ్యాచ్ లో ఓటమి చెంది బ్రాంజ్ మెడల్ సాధించాడు. కొలిపాక అక్షర 35-37 కేజీ ల విభాగం లో రంగారెడ్డి మరియు పెద్దపల్లి సెమీ ఫైనల్ మ్యాచ్ లో ఓడి బ్రాంజ్ మెడల్ సాధించారు. పాల్గొన్న ఐదుగురు విద్యార్థుల్లో 3 ముగ్గురు రాష్ట్ర స్థాయి లో పథకాలు సాధించి బాక్సింగ్ పోటీల్లో పెద్దపల్లి జిల్లా సత్తా ను చాటారు. ఒకే పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు పథకాలు సాధించడం పట్ల జిల్లా యువజన మరియు క్రీడల శాఖా అధికారి సురేష్ ఓదెల ఎంఈఓ వై. రమేష్ విద్యార్థులకు మరియు ఫిజికల్ డైరెక్టర్ శ్రీ విష్ణు ను అభినందించారు. పాఠశాల అధ్యాపక బృందం మరియు కనగర్తి గ్రామస్తులు రాష్ట్ర స్థాయిలో పిల్లలు సాధించిన విజయాలకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా డా. ఏ. పి. జె. అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు

**అబ్దుల్ కలాం విగ్రహం ని స్వచ్ఛందంగా కడిగి, పాలాభిషేకం.**

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 27 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
భారత రత్న, మాజీ రాష్ట్రపతి డా. ఏ.పి. జె. అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలను ఆదివారం ప్రేమ చారిటబుల్ ట్రస్ట్ ఘనంగా నిర్వహించింది. బయ్యపు. ప్రభంజన్ రెడ్డి సౌజన్యం తో ప్రేమ చారిటబుల్ ట్రస్ట్, పర్ఫెక్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక అడ్డగుంటపల్లి, గోదావరిఖని ప్రధాన కూడలి వద్ద ఉన్న డా. ఏ. పి. జె. అబ్దుల్ కలాం విగ్రహం ని స్వచ్ఛందంగా కడిగి, పాల తో పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి, ఒక్క నిమిషం పాటు మౌనం వహించారు. ముందుగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ట్రస్ట్ నిర్వాహకులు దాసరి. స్వప్న మహేష్ మాట్లాడినారు. పేపర్ బాయ్ నుండి మన భారత దేశపు అత్యున్నత పదవిగాంచిన మేధావి మాజీ రాష్ట్రపతి డా. ఏ. పి. జె. అబ్దుల్ కలాం అని అన్నారు. రాష్ట్రపతి పదవి కి ముందు ఇస్రో లో ఏరోస్పేస్ ఇంజనీర్ గా పనిచేశాడని, మన భారతదేశపు మిస్సైల్ మ్యాన్ గా పేరుగాంచాడని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. క్షిపణి సాంకేతిక అభివృద్ధికి విశేష కృషి చేసిన మహనీయులు కలాం అని వివరించినరు. ప్రతి ఒక్క విద్యార్థి ఆయన సేవలను ఆదర్శంగా తీసుకొని ప్రాంతానికి, దేశానికి వారి వారి రంగాలలో సేవలను అందించాలని కోరారు. ఆ



తరువాత శ్రీరామ విద్యానికేతన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ సూర్యదేవర. జ్యోతి మాట్లాడి నారు. అబ్దుల్ కలాం మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను ఎంతగానో ఇష్టపడిన మహనీయుడు అని తెలిపారు. క్షిపణి ప్రయోగ వాహన సాంకేతికత అభివృద్ధికి కృషిచేశాడని, భారతదేశ పోఖ్రాన్, అణు పరీక్షలలో కీలకమైన, సంస్థాగత, సాంకేతిక పరిశోధనలు విజయవంతం చేసి,



రాజకీయ పాత్ర పోషించాడని వర్ణించారు. కలాం విగ్రహం కు ఆమె పూలు సమర్పించారు. అనంతరం అక్కడి స్థానికులకు స్వీట్స్ పంపిణి చేసారు. ప్రేమ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన కలాం వర్ధంతి వేడు కలలో ప్రత్యేక అతిధులు గా తాజా మాజీ కార్పొరేటర్లు, నాయకులు పాతపెల్లి లక్ష్మి ఎల్లయ్య యాదవ్, బాల రాజకుమార్ లతో కూడ పూల మాలలు వేయించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు సాగర్, శ్రీధర్, రవి, పాఠశాల ఉపాధ్యాయులు స్థానికులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు జిఎం లలిత్ కుమార్‌కు రుణపడి ఉంటాం



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూలై 27 అక్షరం న్యూస్:**
రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు, సింగరేణి సంస్థ ఆర్జీ 1 జిఎం లలిత్ కుమార్ కు ముస్త్యాల గ్రామస్తులు రుణపడి ఉంటారని తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు లు పేర్కొన్నారు. గత వేసవిలో నీటి ఎద్దడి కారణంగా గ్రామంలో త్రాగునీటి సమస్య ఏర్పడడంతో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లగా మంత్రి ఆదేశాల మేరకు ఆర్ జీ వన్ జీఎం లలిత్ కుమార్ సింగరేణి సంస్థ ద్వారా గ్రామంలో మూడు బోర్ బావులు వేయించడం జరిగిందని వారు పేర్కొన్నారు. గ్రామంలో త్రాగునీటి సమస్య తీర్చిన మంత్రి శ్రీధర్ బాబుకు, జీఎం లలిత్ కుమార్ ను గ్రామస్తులు ప్రజలు మర్చిపోరని పేర్కొన్నారు. అలాగే. మరిన్ని అభివృద్ధి పనులను మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్తామని లావణ్య నాగరాజు పేర్కొన్నారు. ఆర్జీ వన్ జీఎం లలిత్ కుమార్ ను లావణ్య నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పలువురు ప్రజలు పాల్గొన్నారు. ముస్త్యాల గ్రామానికి పుష్కర ఘాట్ టెండర్ కోసం కొత్తగూడెం పంపించాము అని జి ఎం చెప్పారు తొందర్లోనే పుష్కర ఘాట్ టెండర్ అవుతోందని టెండర్ కాగానే పనులు మొదలు పెడుతామని జి ఎం లలిత్ కుమార్ చెప్పారు అని లావణ్య అన్నారు.

## ప్రమోషన్ పొందిన సదయ్యకు సిఐ సర్వయ్య సత్కారం



**మహబూబాబాద్/కేసముద్రం/జూలై 27/అక్షరం న్యూస్ :-**
కేసముద్రం పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న ఆర్. సదయ్య కు ఏ ఎస్ ఐ పదోన్నతి వచ్చిన సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య శాలువతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం స్టేషన్ సెకండ్ ఎస్సై కరుణాకర్, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన లైసెన్స్ సర్వే పరీక్ష




**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూలై 27 అక్షరం న్యూస్:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన లైసెన్స్ సర్వే పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. రెండు నెలల పాటు శిక్షణ పూర్తి చేసుకున్న 112 మంది విద్యార్థులకు గాను 89 మంది హాజరు కాగా 23 మంది గైర్హాజరైనారు. ఉదయం థియరీ, సాయంత్రం ప్లాటింగ్ పరీక్ష జరిగింది. పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ వేణు పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రామగిరి ఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. నోడల్ అధికారిగా సర్వేకు చెందన అసిస్టెంట్ డైరెక్టర్ బి శ్రీనివాసులు, డిప్యూటీ నోడల్ అధికారిగా రామగిరి తహసిల్దార్ పి సుమన్, పరిశీలకులుగా పెద్దపల్లి జిల్లా ట్రెజరీ అధికారి కొండా కరుణాకర్, ఇంచార్జి ఛీఫ్ సూపరింటెండ్గా బాలనాగమణిల ఆధ్వర్యంలో పరీక్షలు జరిగాయి.

## ప్రతిభ కలిగిన వంద మంది విద్యార్థులను ఎంపిక చేశాం

### -టిసిఎస్ అధిపతి ఇందిరా బసు మౌఖిక - శిక్షణ తరగతులను పరిశీలన

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జులై 27 అక్షరం న్యూస్:**



ఐటి దిగ్గజ కంపెనీ టిసిఎస్లో చేసుకున్న ఒప్పందం మేరకు ప్రతిభ కలిగిన వందమంది విద్యార్థులు ఎంపిక చేశామని న్యూ ఢిల్లీకి చెందిన టిసిఎస్ అధిపతి ఇందిరా బసు మౌఖిక తెలిపారు. ఆదివారం మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలతో ప్రతిష్టాత్మకమైన ఐటి దిగ్గజ కంపెనీ టిసిఎస్లో చేసుకున్న ఒప్పందం మేరకు శిక్షణను న్యూ ఢిల్లీకి చెందిన టిసిఎస్ అధిపతి ఇందిరా బసు మౌఖిక శిక్షణను తిలకించారు. ఒప్పందం ప్రకారం కళాశాలకు చెందిన వంద మంది విద్యార్థులకు 20 వారాల పాటు టిసిఎస్ శిక్షణ ఇచ్చి అనంతరం ఐటి కంపెనీల్లో ఉద్యోగాలు కల్పించనుంది. కళాశాలలోని వసతులు, శిక్షణ జరుగుతున్న తీరును పరిశీలించేందుకు టిసిఎస్ అధిపతి న్యూఢిల్లీ నుంచి వచ్చి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎంట్రన్స్ పరీక్ష నిర్వహించి ప్రతిభ కలిగిన వంద మందిని ఎంపిక చేశామన్నారు. వీరికి 20 వారాల పాటు శిక్షణ ఇస్తామని ఇందిరాబసు చెప్పారు. వారంలో ఐదు రోజులు ఆన్లైన్ ద్వారా శిక్షణ ఉంటుందని, ప్రతి శనివారం మౌఖికంగా తరగతులు నిర్వహిస్తామన్నారు. ఆన్లైన్ ద్వారా జరిగే బోధనలో ఎదైనా సందేహాలు ఉంటే సంబంధిత సబ్జెక్ట్ నిపుణులకు ఫోన్ చేసి తీర్చుకునేందుకు సైతం ప్రత్యేక సమయం కేటాయించినట్టు చెప్పారు. 18 వారాల పాటు లర్నింగ్ ఇవ్వడం జరుగుతుందని, మిగితా రెండు వారాలు పరీక్ష నిర్వహించి ఉత్తీర్ణులైన వారికి ఐటి కంపెనీలో ఉద్యోగం ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణలో ఉన్న ప్రతి విద్యార్థి వద్దకు ఇందిరాబసు వెళ్లి మాట్లాడారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. రెండు హాస్టల్స్‌కి వెళ్లి సైతం విద్యార్థులకు శిక్షణలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శిక్షణను సులభంగా అర్థం చేసుకునేందుకు అనుసరించే విధానాలను విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎం ఉదయ్కుమార్, టిసిఎస్ ప్రోగ్రాం మేనేజర్ సుబోత్చంద్ర, సబ్జెక్టు నిపుణులు సిమాంటిసేన్, ఆపరేషన్ లీడర్ వంశీ, ప్రాజెక్టు మేనేజర్ రఘువీర్, భోదకులు రవితేజ, త్రినాథ్, కళాశాల సిఎస్ఇ విభాగ అధిపతి డాక్టర్ తిరుపతి, కళాశాల పరిపాలనాధికారి సుమన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష పదవి
# ఉత్తర తెలంగాణకు అవకాశం ఇవ్వాలి

... ఆర్యవైశ్య మహాసభ పెద్దపల్లి జిల్లా కార్యవర్గం ఏకగ్రీవ తీర్మానం

.. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడి రేసులో కోలేటి రమేష్

**పెద్దపల్లి ప్రతినిధి జులై 27 అక్షరం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష పదవి ఈసారి ఉత్తర తెలంగాణ ప్రాంతానికి అవకాశం కల్పించాలని ఆర్యవైశ్య మహాసభ పెద్దపల్లి జిల్లా కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది. అంతేకాకుండా ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడి రేసులో ఈ ప్రాంతానికి చెందిన కోలేటి రమేష్ ఉంటున్నారు. ఆయనకు సంపూర్ణ మద్దతు తెలుపడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఆయన గెలుపు కోసం ప్రచారం నిర్వహించాలని కార్యవర్గం తీర్మానించింది. పెద్దపల్లి పట్టణంలో ఆర్యవైశ్య భవనం లో తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా ఎన్నుకోవడం గురుంచి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. గత 12 సంవత్సరాలు నుండి ఏర్పాటు అయిన మహాసభ బై లా లో ఉన్న అనుగుణంగా ఉత్తర తెలంగాణ కు రెండు సంవత్సరాలు, దక్షిణ తెలంగాణకు రెండు సంవత్సరాలు మహాసభ అధ్యక్షుడిగా ఉండాలనీ నిర్ణయించారని, కానీ గత కొన్ని సంవత్సరాలుగా ఇలాంటి నియామవళి ఏమి పని చేయకుండా ఏకాధిపత్యంతో



12 సంవత్సరాల నుండి ఒక్కరే అధ్యక్షుడిగా కొనసాగుతున్నారని అందుకే ఈసారి ఉత్తర తెలంగాణ ప్రాంతం నుండి అధ్యక్ష పదవి కోసం పెద్దపల్లి జిల్లా నుండి బరిలో నిలువనున్నట్టు వారు పేర్కొన్నారు.దాని కొరకు అవసరమైతే కొందరు ఆర్యవైశ్య మహాసభ పెద్దలు కోర్టులను ఆశ్రయించి ఎన్నికలు నిర్వహించాలని కోరడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసి ఆర్యవైశ్యులు అందరు కలిసి ఎన్నికలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా ఉత్తర్వులు జారీ చేసింది, దీనికి అనుగుణంగా ఈరోజు ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రతిసారి దక్షిణ తెలంగాణ నుండి అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరుగుతుంది, కానీ ఈసారి ఉత్తర తెలంగాణ వారికి అవకాశం ఇచ్చి అధ్యక్షుడిగా పెద్దపల్లి ఆర్య వైశ్య జిల్లా కమిటీ కొలేటి రమేష్ గారిని ఎన్నుకోవాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య అధ్యక్షులునలుమాచ ప్రభాకర్ ఏళ్లంకి రాజేందర్, కోమురవెల్లి విజయ్ కుమార్, వెంకట్ నారాయణ, వెనిశెట్టి నటరాజ్,కొమురవెల్లి సుధాకర్,పైడా రవి,పెద్ది వెంకటేష్,కాసనగోట్టు వినయ్, ముస్త్యాల సంతోష్,వెలిశాల నవీన్ కుమార్,అల్లంకి రామన్న,ముస్త్యాల రవి కిషోర్,ఇమ్మడి రాజన్న , నార్ల నాగభూషణం.

## ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ



**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 26/అక్షరం న్యూస్:**

–కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ ఆదేశాలమేరకు లబ్ధిదారునితో మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల మురళి,బండారు దయాకర్,అల్లం వెంకన్న,కన్నె యాకయ్య,ఇందిరమ్మ కమిటీ సభ్యులు పోలేపాక నాగరాజు,తరాల సుధాకర్,బాధ్య నాయక్, బాలు నాయక్,జల్లంపల్లి శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్స్ ఎండీ ఆయుబ్ ఖాన్, చింతకుంట్ల యాదగిరి,దామరకొండ ప్రవీణ్, భూమటి పురుషోత్తం రావు,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ యాదవ్,అల్లం నిరంజన్ యాదవ్,మాజీ ఉప్పసర్పంచ్ రఫీ,ఎండీ నవాజ్ అహ్మద్,తోట సుధాకర్,యూత్ కాంగ్రెస్ కార్యదర్శి తోట అఖిల్,పరకాల కుమార్, ఎండీ రఫీ, ఎండీ సమీర్,యశ్వంత్,ప్రభు, బల్మోహన్,విజేందర్ రెడ్డి,తోట మధు,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రంలో ఆగస్టు10వ తేదీన బోనాల పండుగ



**మహబూబాబాద్/కేసముద్రం /27/అక్షరం న్యూస్ :**

–కేసముద్రం స్టేషన్ పరిధిలో వచ్చేనెల 10న బోనాల పండుగ నిర్వహించనున్నట్లు బొడ్రాయి ముత్యాలమ్మ గుడి ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు జాటోత్ హరిష్ నాయక్ ప్రకటించారు. కేసముద్రం లక్ష్మీ సాయి గార్డెన్లో ఆదివారం మాజీ సర్పంచులు, వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల పెద్దలతో బోనాల పండుగకు సన్నాక సమావేశం జాటోత్ హరీష్ నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బొడ్రాయి ముత్యాలమ్మ విగ్రహాలు ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షుడు హరీష్ నాయక్ మాట్లాడుతూ గ్రామంలో కొన్నేళ్లుగా శ్రావణమాసంలో ఆనవాయితీగా వస్తున్న ముత్యాలమ్మ బోనాల పండుగను పండితుల సూచనలతో ఆగస్టు 10న నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలకు గ్రామంలోని అన్ని వర్గాలు సహకరించాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్ లు కన్న యాకయ్య,అల్లం రమనాగేశ్వర్ రావు,మాజీ ఎంపీటీసీ గుగులోత్ సునీతవీరు నాయక్,ఆగే వెంకన్న,ఆర్టిఏ సభ్యులు రావుల మురళి, ఏఎంసీ డైరెక్టర్లు చిదురాల వసంతరావు,వోలం రమేష్, వోలం శ్రీనివాస్,భూమాటి పురుషోత్తం,ముత్యాల శివకుమార్,చిలువేరు సమ్మి గౌడ్,ముల్క మురళి,పోలేపల్లి నాగరాజు,తరాల వీరేష్, పోలేపల్లి యాకుబ్ రెడ్డి,బిర్రు వెంకన్న,మహమ్మద్ రఫీ, తాజుద్దీన్,గుడిపల్లి రాజేష్, గొట్టం సుభాష్,లక్ష్మీ నారాయణ,తరాల సుధాకర్, బోడ విక్కీ,బానోత్ దేవేందర్, గుగులోత్ బద్రు, మలోత్ శ్రీను, బచ్చు పరమేశ్వర్,తరాల వెంకన్న,డోజర్ వెంకన్న, అన్నపూర్ణ శ్రీహరి శ్రీరాములు, భీమ నాయక్,రేవంత్,రవీంద్ర చారి,జలంధర్,జలంపల్లి సుధాకర్,శ్రీను,భీమా,రమేష్, విజయ్,లింగాల రమేష్, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులు భరించలేక మున్సిపల్ కార్మికుని ఆత్మహత్య



**పెద్దపల్లి, రూరల్ జులై 27 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం రంగంపల్లి పదవవార్డుకు చెందిన మామిడిపల్లి ప్రవీణ్ గత కొంతకాలంగా సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికునిగా విధులు నిర్వహిస్తున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన మామిడిపల్లి ప్రవీణ్ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ ఆందోళన చెందుతున్నాడు. వచ్చే జీతంతో ఇల్లు గడవక ఆర్థిక భారం మీద పడి, తీసుకున్న అప్పులు తీర్చలేక భయాందోళనకు గురై మూడు రోజుల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోగా, వెంటనే బంధువులు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతుండగా శనివారం మామిడిపల్లి ప్రవీణ్ మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన మామిడిపల్లి ప్రవీణ్ కుటుంబాన్ని అధికారులు ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## పాల్వాయి సంజీవరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన సమ్మి గౌడ్



**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 27/అక్షరం న్యూస్**

:–కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన పాల్వాయి సంజీవరెడ్డి ఇటీవల మరణించగా విషయం తెలిసిన వెంటనే సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ వారి ఇంటికి వెళ్లి మృతుని భార్య పాల్వాయి సుజాత, కుమారుడు శ్రీనివాస్ రెడ్డిని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సంజీవరెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు ఎర్రం శెట్టి అశోక్,మునికుంట్ల కన్నయ్య, ఎదరబోయిన సూరయ్య,కొండపల్లి రాకేష్ రెడ్డి,గుడ్ల శ్రీనివాస్,పుల్ల కరుణాకర్,శీలం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రాంతి రోడ్ ట్రాన్స్పోర్ట్ రెగ్యులర్ పార్సెల్ సర్వీస్‌ను ప్రారంభించిన అల్లం నాగేశ్వర్ రావు



మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 27/అక్షరం న్యూస్ :–కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం సతీష్ నూతనంగా ఏర్పాటు చేసుకున్న క్రాంతి రోడ్ ట్రాన్స్పోర్ట్ రెగ్యులర్ పార్సెల్ సర్వీస్ ను ముఖ్యఅతిథులుగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి.ఈ కార్యక్రమంలో ట్రాన్స్పోర్ట్ అథారిటీ మహబూబాబాద్ జిల్లా మెంబర్ రావుల మురళి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిదురాల వసంత రావు,బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక నాగరాజు,బ్లాక్ కాంగ్రెస్ కోశాధికారి మహమ్మద్ తాజోద్దీన్,తరాల సుధాకర్,పాపి రెడ్డి,చెన్నకేశవులు,ప్రవీణ్, జల్లంపల్లి శ్రీనివాస్,విజయ్,మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

## గోవును వదిన్చాపోతుంటే అడ్డుకున్న విశ్వహిందూ పరిషత్



**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 27/అక్షరం న్యూస్ :**

–కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో అక్రమంగా గోవుని అడ్డుకొని పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేసి పోలీసుల సహాయంతో గోవును స్టేషన్ కి తరలించడం జరిగింది.ఈ అక్రమ గోవధలను ఆపాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేస్తూ ఇట్టి చర్యలకు పాల్పడిన వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.గోవు సంరక్షణలో పాల్గొన్న వారు విశ్వ హిందూ పరిషత్ ప్రకండ అధ్యక్షుడు కంచు సురేందర్ ఉపాధ్యక్షుడు పడిదల కరుణాకర్, ఆర్ఎస్ఎస్ ప్రముఖ గుంజ శ్రీనివాస్ రావు,గోసంరక్షకులు ఓలం శ్రీనివాస్ రావు,ఉప్పునూతల రమేష్,గాంతి వెంకట్ రెడ్డి, ఉపేందర్,సంపత్,నరేష్ గోసంరక్షకులు పాల్గొనడం జరిగింది.

## బీజాపూర్‌లో భారీ ఎన్‌కౌంటర్ నలుగురు మావోలు హతం



**ములుగు/ జిల్లా: జూలై 27(అక్షరం న్యూస్)**

చత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో భద్రతా బలగాలు చేపట్టిన గాలింపు సమయంలో మావోయిస్టులతో ఎదురుకాల్పులు చోటుచేసు కున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతిచెందినట్లు పోలీసులు వెల్లడించారు. సౌత్ వెస్ట్ రీజియన్‌లో మావోయిస్టుల కదలికలపై ఇంటెలిజెన్స్ సమాచారం మేరకు బలగాలు చేరుకోగా, కాల్పులు జరిగాయి. సంఘటనా స్థలంలో ఏకే–47, ఎస్ఎల్ఆర్ తుపాకులతో పాటు భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నామని బస్తర్ రేంజ్ ఐజీపీ సుందర్‌రాజ్ తెలిపారు. మృతుల వద్ద నుంచి ఆయుధాలు, సామగ్రి స్వాధీనం చేసుకున్నట్టు పేర్కొన్నారు.

## రానున్న స్థానిక ఎలక్షన్లో బిజెపిని బలోపేతం చేయాలి



**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 27/అక్షరం న్యూస్:–**

రానున్న స్థానిక ఎన్నికల దృష్ట్యా బీజేపీని గ్రామీణ ప్రాంతాల్లో బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఆదివారం ఉప్పరపల్లి,అర్పనపల్లి,ధన్నసరి,బెరువాడ గ్రామలలో కేసముద్రం బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ అద్వర్యంలో గ్రామా భూత్ స్థాయి కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేసారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులు,కార్యకర్తలు గ్రామాల్లో తిరుగుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం చేయాలని అందుకు ప్రతి కార్యకర్త బిజెపి కష్ట పడి పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.గ్రామాల్లో బూత్ స్థాయిలో మరింత ఎక్కువగా కార్యకర్తలు బీజేపీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలు పేద ప్రజలకు కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకపోవాలని బూత్ స్థాయిలో మరింత ఎక్కువగా కార్యకర్తలు ప్రచారం చేయాలని మండల అద్యక్షుడు ఉప్పునూతల రమేష్ కార్యకర్తలకు సూచించారు.మండల ప్రధాన కార్యదర్శి బోగోజు నాగేశ్వర చారి మాట్లాడుతూ పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసేందుకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు తెలిపారు.ప్రతి కార్యకర్త గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను నేరుగా తెలుసుకొని అధికారుల దృష్టికి తీసుకువచ్చి ప్రజా సమస్యలు పరిష్కారం కోసం పనిచేయాలని కార్యకర్తలను కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యుడు పరకాల మురళి,ఉప్పరపల్లి శక్తి ఇన్ ఛార్జ్ ఎలాబోయిన్ కరుణాకర్,భూత్ అధ్యక్షులు మండల ప్రభాకర్,నూకల మురళి,ఎలబోయిన శ్రీనివాస్,నూకల కరుణాకర్,బెరువాడ జరిగిన కార్యక్రమంలో దలిత మోర్చా మండల నాయకులూ పూర్ణకంటి భాస్కర్,ధన్నసరి లో మండల కార్యవర్గ సభ్యుడు వెం సంజీవ రెడ్డి, భూత్ అధ్యక్షుడు వెం సంపత్ రెడ్డి,అర్పనపల్లి లో మండల కార్యవర్గ సభ్యుడు చిర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బండారు శ్రీనివాస్ కు రూ.13 వేల ఆర్థిక సహాయం అందించిన బండారు బ్రదర్స్ వెల్ఫేర్ అసోసియేషన్.



**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 27/అక్షరం న్యూస్ :**

–కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన బండారు శ్రీనివాస్ అనారోగ్యంతో చికిత్స పొందుతుండగా బండారు బ్రదర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (బీబీడబ్ల్యూఏ) ఆధ్వర్యంలో రూ.13 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సహాయాన్ని అసోసియేషన్ అధ్యక్షుడు బండారు శివ శంకర్ చేతుల మీదుగా ఉప్పరపల్లిలో ఆదివారం చెక్కును శ్రీనివాస్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బండారు నరేందర్,కోశాధికారి బండారు వెంకటేశ్వర్లు,రమేష్,సతీష్,వెంకన్న, బుచ్చిరాములు,బ్రహ్మం, అనీల్, సారంగపాణి, కుమారస్వామి,గోపినాథ్, జగన్, గోవర్ధన్,చరణ్,శ్రవణ్, రాజ్ కుమార్,సంతోష్,తరుణ్, భువనేష్ పాల్గొన్నారు.

# లక్ష్యంతో చదివితే విజయం సొంతం అవుతుంది

## ఐక్యంగా ఉంటే అన్ని రంగాలలో గెలుపు సాధిస్తారు -పద్మశాలి పురస్కార సభలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



**పెద్దపల్లి ప్రతినిధి, జులై 27 అక్షరం న్యూస్**
విద్యార్థులు లక్ష్యంతో చదివితే విజయం మీ సొంతమవుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా పద్మశాలి సేవా సంఘం అడక్ కమిటీ చైర్మన్ వలస నీలయ్య ఆధ్వర్యంలో అమర్ చంద్ కళ్యాణమండపం లో పద్మశాలి పదవ తరగతి విద్యార్థిని విద్యార్థుల కు పురస్కార సభకు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఉన్న పద్మశాలీలు ఐక్యంగా ఉండి తమ కుల బాంధవుల విద్యార్థు ను ప్రోత్సహించాలని లక్ష్యంతో అండగా నిలిచి వారిని ఘనంగా సన్మానిస్తూ నగదు పురస్కారం అందించడం అభినందనీయమన్నారు. జిల్లాలో ఉన్న పద్మశాలి లందరూ ఐక్యంగా ఉండేవిధంగా తోడ్పడుతానని రానున్న రోజుల్లో రెండు సంఘాలను ఏకం చేసి ఏకతాటిపైకి తీసుకువచ్చేలా కృషి చేస్తానన్నారు. పద్మశాలీలు రాజకీయంగా ఎదిగేలా సహకరించాలని జిల్లా కమిటీ కోరగా కుల బలంతో పాటు ప్రజాసేవ చేసే తత్వం ఉండాలని ఇతర కులాలను కలుపుకు పోతూ ఐక్యంగా ఉంటే విజయం తద్య మవుతుందని ప్రతి ఒక్క వ్యక్తి సేవ చేసేందుకు ముందుకు రావాలని సూచించారు. అనంతరం జిల్లా పద్మశాలి సంఘానికి స్థలం కేటాయించాలని కమిటీ సభ్యులు కోరగా త్వరలో జిల్లా సంఘం కు స్థలం కేటాయించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 550 మార్కులు పొందిన 35 విద్యార్థులను కమిటీ సభ్యులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీవో బొద్దుల గంగయ్య, హడా కమిటీ కన్వీనర్ వలస నీలయ్య, తెలంగాణ ప్రాంత పద్మశాలి రాజకీయ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వాసాల రమేష్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు ఆడెపు సుధాకర్, గుండేటి రాజేష్, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం కార్యదర్శి బూర్ల లక్ష్మీనారాయణ, తెలంగాణ రాష్ట్ర చేనేత ఐక్యవేదిక ఉపాధ్యక్షులు కోమటిపల్లి సదానందం, పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెగడ చందు, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు బత్తుల రమేష్, మండల అధ్యక్షులు, సబ్బని రాయమల్లు లతోపాటు జిల్లాలోని అన్ని మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులతో పాటు కార్యవర్గ సభ్యులు గ్రామ శాఖ అధ్యక్షులు కుల బాంధవులు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.,

# కేజీవీల్స్ అమర్చిన ట్రాక్టర్లు రోడ్డుపై నడపకూడదు..

## - రఘునాథపల్లి ఎస్సై నరేష్

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )జూలై 27:**



కేజీవీల్స్ అమర్చిన ట్రాక్టర్లను బీటీ, సీసీ రోడ్లపై నడపకూడదని ఎస్ఐ దూదిమెట్ల నరేష్ ట్రాక్టర్ యాజమానులకు సూచించారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ కేజీవీల్స్ అమర్చుకున్న ట్రాక్టర్లు బురద పొలంలో దున్నిన తర్వాత అదే కేజీవీల్స్ తో బీటీ, సీసీ రోడ్ల పైకి రావద్దని, దీంతో బీటీ, సీసీ రోడ్ల ధ్వంసం కావడంతో పాటు ప్రమాదాలు జరిగే అవకాశముందని అన్నారు. కేజీవిల్లో ట్రాక్టర్ ను రోడ్లపై నడిపి ధ్వంసం చేస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, ట్రాక్టర్ యజమానులు సహకరించాలని ఆయన కోరారు

# ఎమ్మెల్యేకడియంను కలిసిన పతేషాపూర్ గ్రామస్థులు





**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )జూలై 27:**
హన్మకొండలోని ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాసంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని పతేషాపూర్ గ్రామస్తులు ఎమ్మెల్యేను ఆదివారం కలిశారు. గ్రామాభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని గ్రామస్థులు కోరగా, ఎవె ల్యే కడియం శ్రీహరి సానుకూలంగా స్పందిస్తూ నిధుల మంజూరుకు కృషి చేయడంతో పాటు గ్రామంలో వడ్డెర సంఘానికి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిదులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గొట్టం బాస్కత్ రెడ్డి, గాజులపాటి మహేందర్, వీరోజీ, మాజీ సర్పంచ్ హయత్ ఆలీ.శివరాత్రి వెంకటేశ్వర్లు. బాబు, వెంకటేష్, సాం బరాజు, నర్సయ్య, కృష్ణ,రాజు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటుదాం... పచ్చదనం కాపాడుదాం

## గ్లోబల్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు భాగ్యలక్ష్మి



**పెద్దపల్లి టౌన్ జూలై 27 అక్షరం న్యూస్**
ప్రతి మనిషి తన జీవిత పయనంలో మొక్కలు నాటడం కూడా భాగం చేసుకోవాలని దీపం గ్లోబల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు భాగ్యాలక్మి కోరారు. గ్రామ గ్రామానికి వంద మొక్కలు కార్యక్రమంలో భాగంగా ఆదివారం గోదావరిఖని గౌతమి నగర్ లో వాకర్స్ తో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ బోర్డు సభ్యురాలు కటారి రెవతి రావు మరియు పెద్దపెల్లి జిల్లా లైన్స్ క్లబ్ ఎలైట్ మాజీ ప్రెసిడెంట్ కంకటి శ్రీనివాస్ హాజరై మొక్కలు నాటి మాట్లాడారు. ప్రతి మనిషి మొక్కలు నాటడం తో పాటు తోటి వారు నాటలా వాటి ఆవశ్యకతను తెలియజేయాలని రాబోయే మన తరాలకు మంచి జీవితం అందించాలని అన్నారు. మానవ మనుగడలో చెట్లు అత్యంత ప్రధాన్యమని, వాటి తోనే మన భవిష్యత్తు ముడి పడి ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.

# 41.88 కిలోల గంజాయి పట్టివేత

## ... మీడియా సమావేశంలో పెద్దపల్లి డిసిపి కరుణాకర్ వెల్లడి



**పెద్దపల్లి ప్రతినిధి జులై 27 అక్షరం న్యూస్**
గంజాయినె వ్యాపారంగా మలుచుకొని అమాయక యువతను గంజాయి మత్తుకు బానిసలను చేస్తున్న నిందితుడిని పెద్దపల్లి పోలీసులు పట్టుకున్నారు. పెద్దపల్లి ఎసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిసిపీ కరుణాకర్ నిందితుడు అరెస్టు వివరాలను వెల్లడించారు . భూపాలపల్లికి చెందిన నిందితుడు అంగడి సాంబయ్య బిల్డింగ్ సీలింగ్ పనులు చేస్తూ జీవిస్తాడని ఈ డబ్బులు తన అవసరాలకు, జల్సాలకు సరిపోక సులువుగా డబ్బులు సంపాదించాలనె ఉద్దేశంతో గత కొన్ని రోజులుగా ఒరిస్సా కు చెందిన రమేష్ అనే వ్యక్తి సహాయంతో సత్తీస్గఢ్ రాష్ట్రం సుకుమా జిల్లా నుండి తక్కువ ధరకు గంజాయిని కొని ఆటో ఇంజన్ కింద భాగంలో ప్యాక్ చేసుకొని మంచిర్యాల ఏరియాలో అవసరమైన వారికి ఎక్కువ ధరలకు అమ్మడం అలవాటుగా చేసుకున్నాడు. ఈ క్రమంలో అదే విధంగా ఈరోజు నిందితుడు ఆటోలో గంజాయి ప్యాకెట్లను ప్యాక్ చేసుకొని పోలీసుల నిఘా నుంచి తప్పించుకుంటూ మంచిర్యాలకు వెళుతుండగా పెద్దపల్లి శివారులో ఫ్లై ఓవర్ దగ్గర పోలీసులు తనిఖీలో పట్టుకోగా అతని వద్ద సుమారు 21 లక్షల విలువ గల 41.88 కిలోల గంజాయితో పాటు ఆటోను పట్టుకొవడం జరిగిందని తెలిపారు. గంజాయి ని తలిస్తున్న వ్యక్తిని చాకచక్యంగా పట్టుకున్న సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై లు లక్ష్మణ్ రావు, నరేష్, కొటేశ్వర్ , సిబ్బంది అనంతరెడ్డి, స్వామి, కె.ప్రభాకర్,కె.సతీష్,ఎన్.రాజు,అనిల్ ను డీసీపీ కరుణాకర్ అభినందించారు.

# ఐటిడిఏ లో గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /జూలై 27 /అక్షరం న్యూస్ :**
28 జూలై 25 సోమవారం నాడు భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహిం చనున్న గిరిజన దర్బార్ కార్యక్ర మానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని పేర్కొన్నారు.

# భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం సభను విజయవంతం చేయాలి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )జూలై 27:**
సిద్ధిపేటలో ఈ నెల 28(సోమవారం)న జరిగే తెలంగాణ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం బహిరంగ సభకు భవన నిర్మాణ రంగాల కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని టిబిఎన్ఆర్కె ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాసమల్ల కొమురయ్య అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ భవ నిర్మాణ రంగాల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి నిర్వహిస్తున్న బహిరంగ సభకు సంఘం రాష్ట్ర అధ్యకుడు దరిపల్లి చంద్రం హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి సింగపురం బిక్షపతి, శ్రీనివాస్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పురుషోత్తపట్నం గ్రామపంచాయతీలో 50 బాదం మొక్కలు నాటిన డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /జులై 27 /అక్షరం న్యూస్ :**
ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామపంచాయతీలో స్థానిక ఎంపీటీసీ స్థానిక సర్పంచ్ ల సహకారంతో పురుషోత్తపట్నం లోని గ్రామస్తులు కలుపుకొని సెయింట్ ఆన్స్ స్కూల్ జంక్షన్ వద్ద నుంచి పురుషోత్తపట్నం వెళ్లే దారిలో ఎడమవైపున 50 బాదం మొక్కలను నాటడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ మొక్కలు పెంచడం వలన సకాలంలో వర్షాలు పడతాయి, మొక్కలు కార్బన్ డయాక్సైడ్ తీసుకొని తిరిగి ప్రాణవాయువుని ఇస్తాయి మనకి, అంతేకాకుండా పక్షులకు మరియు ఉడతలకు ఆహారముగా బాదం కాయలు మీద వుండే తొక్కు, మరియు మండు వేసవిలో కూడా మనకి ఆహ్లాదమైన చల్లని వాతావరణాన్ని కలగజేస్తాయి అని తెలిపారు.ఎక్కువ కాలం బ్రతికి మరియు తక్కువ నీటి వసతులలో బ్రతుకుతుంది కాబట్టి ఈ మొక్కలు నాటడం ఎంపిక చేసుకున్నాను అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, పురుషోత్తపట్నం సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ, గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి, పంచాయతీ సెక్రెటరీ రవ్వ సుబ్బయ్య , మహంతి వెంకట కృష్ణాజి, డివి శంకర్రావు, వాసవి ఐ కేర్ రవితేజ, సునీల్, శ్యామ్, భోగాల వీరారెడ్డి, సారెడ్డి పెద్ద శ్రీనివాసరెడ్డి, బారెడ్డి లక్ష్మారెడ్డి, గార్లపాటి శ్రీనివాస్, ఉప సర్పంచ్ చిన్న శ్రీనివాస్ రెడ్డి, చుంచు వెంకటేశ్వరరావు, పుట్టి అప్పారావు, వలవల నాగేంద్ర, కొండపల్లి నాగేశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా 212 సి.ఆర్.పి.ఎఫ్ బెటాలియన్ 87వ వార్షికోత్సవ వేడుకలు




**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /జూలై 27 /అక్షరం న్యూస్ :**
తెలంగాణ ఆంధ్ర సరిహద్దుల్లో ఉన్నటువంటి యటపక మండలంలోని సి.ఆర్.పి.ఎఫ్ 212 బెటాలియన్ ప్రాంగణంలో 87వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమం ప్రారంభంలో, బెటాలియన్ అధికారులు సైనికులు అమరవీరులకు నివాళులర్పించారు, ఆ తర్వాత కమాండెంట్ క్వార్టర్ గార్డ్‌లో సెల్యూట్ స్వీకరించి, వివిధ రంగాలలో సిఆర్పిఎఫ్ సాధించిన విజయాల గురించి, మార్చి 2026 నాటికి ఛత్తీస్‌గఢ్‌లో నక్సలిజం అంతం గురించి చెప్పి, హాజరైన సైనికులకు స్వీట్లు పంపిణీ చేశారు. దీని తర్వాత, క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.దీనితో పాటు, కిష్టారాం డబ్బామార్కలలో సైకిల్ ర్యాలీ నిర్వహించబడింది, దీనిలో ప్రస్తుత అధికారులు, సబార్డినేట్ అధికారులు జవాన్లతో పాటు, స్థానిక గ్రామస్తులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ చొరవను స్థానిక ప్రజలు ఎంతో అభినందించారు.ఈ సందర్భంగా, 212 బెటాలియన్ కమాండెంట్ దీపక్ కుమార్ వాస్తవ, డాక్టర్ సుమిత్ సెహగల్, సెకండ్ కమాండ్ ఆఫీసర్ దినేష్ కుమార్, డిప్యూటీ కమాండెంట్ అజయ్ ప్రతాప్, డిప్యూటీ కమాండెంట్ గౌరవ్ శర్మ మరియు అన్ని అధీన అధికారులు సైనికులు సమావేశమయ్యారు.



# పనీర్ గోల్కొండ





ప్యాన్‌లో పనీర్ క్యూబ్స్ వేసి అందులోకి పచ్చిమిర్చి పేస్ట్, అల్లం-వెల్లుల్లి పేస్ట్, నిమ్మరసం, గరం మసాలా పౌడర్, కొత్తిమీర, పెరుగు, ఉప్పు కలిపి మారినేట్ చేసుకోవాలి.

పనీర్ గోల్కొండ

కావాలసిన పదార్థాలు: పనీర్- 500 గ్రాములు(2 ఇంచ్ క్యూబ్స్‌గా కట్ చేసుకోవాలి), పచ్చిమిర్చి పేస్ట్- 1 టీస్పూన్(సుమారు ఆరేడు పచ్చిమిర్చి తీసుకుంటే సరి), అల్లం, వెల్లుల్లి పేస్ట్- 1 టీస్పూన్, నిమ్మరసం- 1 టీస్పూన్, గరం మసాలా పౌడర్- 1 టీస్పూన్, పెరుగు- అరకప్పు, తాజా కొత్తిమీర ఆకులు- అరకప్పు, ఉప్పు- రుచికి తగినంత, క్రీమ్- గార్నిషకోసం, వెన్న- గార్నిషింగ్‌కి సరిపడ

తయారీ విధానం: ప్యాన్‌లో పనీర్ క్యూబ్స్ వేసి అందులోకి పచ్చిమిర్చి పేస్ట్, అల్లం-వెల్లుల్లి పేస్ట్, నిమ్మరసం, గరం మసాలా పౌడర్, కొత్తిమీర, పెరుగు, ఉప్పు కలిపి మారినేట్ చేసుకోవాలి. మిశ్రమం అంతా పట్టేంత వరకూ ఉంచి వీటిని స్కీవెర్స్‌కి గుచ్చాలి. వీటిని మట్టి ఓవెన్ మీద కుక్ చేయాలి. ఆ తర్వాత పన్నీర్ ముక్కలను వెన్న తర్వాత క్రీమ్‌తో బ్రష్ చేయాలి. చపాతిలోకి తినొచ్చు. లేదా స్నాక్‌లా పనీర్ ముక్కలను లాగించేయచ్చు.

# సుప్పులు - చక్కిలాలు



శ్రీకాకుళం ప్రాంతంలో చక్కిలాల్ని సుప్పులు అంటారని బూదరాజు రాధాకృష్ణ రాశారు. బహుశా చుట్టులు అనే అర్థంలో ఈ సుప్పులు ఏర్పడి ఉండొచ్చు.చక్కిలాలు, జంతికలు జంటకవుల్లాంటివి."తనకుగల్గు పెక్కు తప్పులు నుండగా/ ఓగు నేర మెంచు నొరులగాంచి /చక్కిలంబు గాంచి జంతిక నగినట్లు" అని వేమన పద్యం ప్రసిద్ధమే! చక్కిలానికి వంపులున్నాయని జంతిక నవ్విందిట. ఒక ప్రాంతం మాండలికాన్ని ఇంకో ప్రాంతం వారు హేళన చేయటం లాంటిదే ఇది. తమ మాండలికాల్ని రచయితలు సందర్భానుసారం ప్రయోగిస్తుంటే, ఇతర ప్రాంతీయులకూ అవి తెలుస్తాయి. తద్వారా భాషా గౌరవం పెరుగుతుంది.%"చక్కిల మనఁగను శష్కులి విలసిల్లు" - చక్కిలం అంటే, పిండి మెలిపెట్టి చేసే భక్ష్య విశేషం అని, దీన్ని సంస్కృతంలో శష్కులి అంటారని, సారెసత్తులు, జంతికలు, మణుగుబూలు ఒకటే నని అచ్చతెలుగు కోశం పేర్కొంది. ఈ శష్కులినే 'చక్కిలాల గిద్ద'లనే యంత్రంలో పెట్టి వత్తితే అవి జంతికలు. 'యంత్రిక' ప్రాకృత భాషలో 'జంతి ఆ' తెలుగు లో జంతిక అయ్యిందన్నారు పండితులు.

శ్రీనాథుడు హరవిలాసంలో "...కుడుములు లడ్డువంబులు చక్కిలాలు మోరుండలు ఖండంబు చలిమిడీ మండపప్పు" అంటూ చక్కిలాల్ని ప్రస్తావించాడు. గుండ్రంగా చేత్తో మెలితిప్పి చుడతారు కాబట్టి చక్రాలు - చక్కిలాలు సక్కిలాలు సకినాలుగా ఇవి తెలుగునాట ప్రసిద్ధి పొందాయి. సకినాల తయారీకి తెలంగాణాలో ప్రత్యేకత ఉంది. బియ్యప్పిండి, నువ్వులు, వాము, ఉప్పు కలిపి ముద్దగా చేస్తారు. కొద్దిగా పిండిని చేతుల్లోకి తీసుకొని నేర్పుగా గుండ్రంగా చుడతారు. "అరిశలు గాజాగాయలు చంద్రకాంతలూ - జంతిక చుట్టులు - జవుటులప్పాలూ - జిల్లెడగాయలూ - వల్లంకి మడుపులూ - కల కండ బూరెలూ - కజ్జముండ్రాళ్లూ" అంటూ 1910లో శ్రీ త్యాడ పూషవాడ్వీరవ భూవల్లభ కవి 'వెంకటేశ్వర పద ప్రార్థన' గ్రంథంలో స్వామికి పెట్టే నైవేద్యాలు అనేకం ప్రస్తావిం చాడు. ఇందులో జంతిక చుట్టులతో పాటు 'వల్లంకి మడుపు'ల్ని ప్రస్తావించాడు. చేత్తో వంకీలుగా చుట్టి తయారు చేసే సకినాలే ఇవి కావచ్చు. సకినాలు చుట్టే కళలో నేర్పరులకు తెలంగాణా సమాజంలో గౌరవం ఉంది.జంతికలు వత్తే గిద్దల్ని కారాచాచ, కారాల చిట్టి, కారాసు, పూసగొట్టం, మడుగు బూల గిద్దె, మునుగుబుల్లు చిట్లు, మురుకు అచ్చు, లంక శేగుల పీట, వాంపొళ్లు, సేవుపీట, సొండిగల అచ్చు, సొలిగ ఇలా పిలుస్తారు. ఈ పేర్లను బట్టి చక్కిలాలను కారంచుట్లు, కారప్పూస, మడుగుబూలు, మునుగుబూలు, లంకశేగులు, వాంపొళ్లు, సొండిగలు, సేవెలు, సోలిగలు ఇలా పిలుస్తారని అర్థం అవుతోంది. ఈ తెలుగు పేర్లన్నీ అదృశ్యం అయ్యాయంటే, ఆ మేరకు భాష మరణించిందని అర్థం.చక్కిలాలు లేదా జంతికల ముక్కల్ని కారాలు, కారాసులు, మురుకులు అంటారు. తెలుగులో 'మురు' అంటే తునక. ఈ మురుకులకు బెల్లం పాకం పట్టిస్తే మనో హరాలు అనీ, ముద్దగా చేస్తే పూసమిఠాయి అనీ, లడ్డూ కడితే పూసలడ్డూ అనీ పిలుస్తారు.

"మెఱసి యట్టుగ మీఁది చక్కిలాలు వెఱఁజి కైకొనె వీఁడె కదె / కఱమి కఱమి మనలు గంపల నురుగులు యెఱిఁగి దొంగెలెయీతఁడె కదవె" అనీ, "చక్కిలాలు నురుగులు జలజల రాలగాను / వుక్కుమీరి కొట్టి గృష్ణుడుట్లెల్లాను" అనీ అన్నమయ్య చక్కిలాల్ని ప్రస్తావించాడు. అన్నమయ్య కుమారుడు పెదతిరుమలయ్య "సతుల పెద్ద కొప్పులు చక్కిలాల గంప"లన్నాడు. చక్కిలాలు, సకినాలు, సుప్పులు మూడు ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహిస్తూ, మన హస్తకళా నైపుణ్యానికి చిహ్నంగా ఉంటే, జంతికలు యాంత్రిక కళానైపుణ్యానికి చిహ్నంగా మొత్తం తెలుగు జాతికి ప్రాతినిధ్యం వహిస్తున్నాయి.



# నెయ్యిలో వేయించి తింటే రోగాలు మాయం..

నెయ్యిలో వేయించిన మెంతికూరను పాలలో కలిపి తీసుకుంటే పోషకాహారం పెరుగుతుంది. దీన్ని వల్ల అనేక ఆరోగ్య సమస్యలు నయమవుతాయి. అవేంటో తెలుసుకుందాం..పాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ప్రతి ఒక్కరూ రోజుకు ఒక గ్లాసు పాలు తాగితే ఆరోగ్యంగా ఉంటారు. పాలను ఎక్కువగా ఉదయం తీసుకుంటారు. అల్పాహారంతో పాటు పాలు తాగడం వల్ల రోజంతా మీ శరీరానికి శక్తి లభిస్తుంది. అయితే, ఈ పాలలో నెయ్యిలో వేయించిన మెంతికూర కలిపి తీసుకుంటే పోషకాహారం మరింత పెరుగుతుంది. దీన్ని తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు నయమవుతాయి.మెంతికూరను నెయ్యిలో వేయించి పాలతో కలిపి తీసుకుంటే మలబద్ధకం తొలగిపోతుంది. అంతేకాకుండా ఇది వాపును తగ్గించడంతోపాటు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మెంతికూరను నెయ్యి, పాలలో వేయించి ఖాళీ కడుపుతో తింటే బరువు తగ్గుతారు. ఉదయాన్నే వీటిని తీసుకోవడం వల్ల గంటల తరబడి పొట్ట నిండుగా ఉంటుంది కాబట్టి రోజంతా మీ ఆకలిని అదుపులో ఉంచుతుంది.మెంతికూరలో కరిగే ఫైబర్ ఉంటుంది. ఇది బ్లడ్ షుగర్ ని నియంత్రిస్తుంది. ఈ కాంబినేషన్ డయాబెటిక్ పేషెంట్లకు చాలా మేలు చేస్తుంది. మెంతికూర వల్ల చర్మం దృఢంగా ఉండి జుట్టు పెరుగుదలకు తోడ్పడుతుంది. పాలు, మెంతికూరల కలయిక చర్మానికి పోషణనిచ్చి పొడిబారకుండా చేస్తుంది.మెంతులు కూడా యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. నెయ్యిలో వేయించిన పెసరపప్పును పాలతో కలిపి తీసుకుంటే కీళ్ల నొప్పులు, వాపులు తగ్గుతాయి. మెంతులు ప్రోటీన్, ఫైబర్, విటమిన్ %దీ%6 వంటి పోషకాలను కలిగి ఉంటాయి. ఇవి తీసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మంచిది. ఈ మిశ్రమాన్ని తాగడం వల్ల చర్మం, జుట్టుకు అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నాయి.



# వంకాయ కొత్తిమీర కారం కూర

వంకాయలు లేతవి- ఎనిమిది, కొత్తిమీర- ఓ కట్ట, పచ్చిమిర్చి- 8, పసుపు- చిటికెడు, నూనె, ఉప్పు- తగినంత.

వంకాయ కొత్తిమీర కారం కూర

కావలసిన పదార్థాలు: వంకాయలు లేతవి- ఎనిమిది, కొత్తిమీర- ఓ కట్ట, పచ్చిమిర్చి- 8, పసుపు- చిటికెడు, నూనె, ఉప్పు- తగినంత.

**తయారుచేసే విధానం:** వంకాయల్ని గుత్తులుగా కట్ చేసి ఉప్పు వేసిన నీళ్లలో వెయ్యాలి. కొత్తిమీర, ఉప్పు, పచ్చిమిర్చి కలిపి మెత్తగా నూరుకోవాలి. వంకాయగుత్తుల్లో ఈ కొత్తిమీర కారం నిండుగా కూరి పక్కన పెట్టుకోవాలి. ఓ పాన్‌లో నూనెవేసి కాగాక ఒక్కో వంకాయని వేసి సన్నని సెగమీద మగ్గనివ్వాలి. ఈ కూర చల్లారితే చాలా రుచిగా ఉంటుంది.

# గుడ్లు ఆరోగ్యమే కాదు.. రుచికరం కూడా..

## గుడ్లతో యూనిక్ రెసిపీస్..



కొందరు గుడ్లను తినేందుకు ఇష్టపడరు. కేలరీలకు భయపడుతుంటారు. ఒక గుడ్డులో 78 కేలరీలు.. అంటే సుమారు 6 గ్రాముల ప్రోటీన్ ఉంటాయి. ఇది కండర బలంగా తయారు కావడానకి ఉపయోగపడుతుంటాయి.తక్కువ సమయంలో తయారు చేయగల కొన్ని సూపర్ ఈజీ గుడ్డు వంటకాలు ఎలా చేసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం..క్లాసిక్ గిలకొట్టిన గుడ్లు: క్లాసిక్ గిలకొట్టిన గుడ్డు చేయడానికి, మీకు 1 పెద్ద గుడ్డు, 1/2 గుడ్డు తెలుపు, 1 స్పూన్ అదనపు పచ్చి ఆలివ్ నూనె, 4 వెల్లుల్లి లవంగాలు, 2 పచ్చి మిరపకాయలు, ఉప్పు, మిరియాలు అవసరం. పాన్ వేడి చేసి, నూనె వేసి, అందులో కొన్ని వెల్లుల్లి , పచ్చి మిరపకాయలు వేసి.. గుడ్డు పగలగొట్టి, గుడ్డులోని తెల్లసొనతోపాటు ఉప్పు, మిరియాలు జోడించండి. దీన్ని బాగా ఉడికించి ఆనందించండి. ఈ వంటకం 170 కేలరీలను కలిగి ఉంటుంది.గిలకొట్టిన గుడ్లు: ఈ గుడ్డు వంటకాన్ని సులభంగా తయారు చేయవచ్చు, కేవలం ఒక ఉడికించిన గుడ్డు తీసుకోండి. ఒక గిన్నెలో పచ్చసొనను వేరు చేసి, తరిగిన క్యాప్సికమ్, పచ్చిమిర్చి, ఉల్లిపాయ, వెల్లుల్లి పొడి, ఉప్పు, రెడ్ క్యాప్సికమ్ జోడించండి. క్రీమీ టచ్ ఇవ్వడానికి, 1 టేబుల్ స్పూన్ తక్కువ ఫ్యాట్ ఫ్రెష్ క్రీమ్ జోడించండి, బాగా కొట్టండి. గుడ్డులోని తెల్లసొనను పూరించండి, పచ్చి కొత్తిమీర , రెడ్ క్యాప్సికమ్ వేసి ఆస్వాదించండి.టమోటా గుడ్లు: ఈ శీఘ్ర వంటకం చేయడానికి, ఒక పాన్ తీసుకొని దానిపై తక్కువ కొవ్వు ఉన్న వెన్నని పూయండి, తరిగిన టమోటాలు వేసి, ఫ్లిప్ చేసి 2 నిమిషాలు అధిక మంట మీద ఉడికించాలి. టమోటాలు ఉడికిన తర్వాత, కొట్టిన గుడ్డును టమోటాలు , కూరగాయలపై పోయాలి, ఉప్పు, మిరియాలు చల్లుకోండి. ఒక మూతతో కప్పి, ఒక నిమిషం ఉడికించి, మీకు ఇష్టమైన పానీయంతో ఆస్వాదించండి. మీరు దానిని కొన్ని పనీర్ ముక్కలతో కూడా టాప్ చేయవచ్చు. ఎగ్ వైట్స్ చాట్: 3 గుడ్డు తెల్లసొన, 1/2 కప్పు ఉడికించిన చిక్‌పీస్, కొన్ని ఉల్లిపాయలు, కొన్ని టమోటాలు, 1 టేబుల్ స్పూన్ తడిసిన పెరుగు.. 1 టేబుల్ స్పూన్ గ్రీన్ చట్నీతో ఒక సాధారణ దేశీ చాట్ సిద్ధం చేయండి. గుడ్డులోని తెల్లసొన, కూరగాయలు, చిక్‌పీస్‌ని వేసుకోండి. పెరుగు, గ్రీన్ చట్నీ జోడించండి. కొత్తిమీర తరుగుతో అలంకరించి సర్వ్ చేసి ఆనందించండి.

# హైదరాబాదీ చికెన్ గ్రేవీ



కావలసిన పదార్థాలు: చికెన్ - 1.25 కేజీలు, నిమ్మరసం - ఒక టేబుల్ స్పూను, ఉప్పు - రుచికి, కారం - 1.5 టేబుల్ స్పూన్లు, పసుపు - ఒక టీ స్పూను, అల్లం వెల్లుల్లి పేస్టు - 2 టేబుల్ స్పూన్లు, పెరుగు - ఒక కప్పు, నూనె - పావు కప్పు, సాజీరా - అరటీ స్పూను, యాలకులు - 4, లవంగాలు - 5, దాల్చిన చెక్క - రెండంగుళాలు, నూనెలో వేగించిన ఉల్లితరుగు - అరకప్పు, మిరియాల పొడి - ఒక టీ స్పూను, కొత్తిమీర - గుప్పెడు, పచ్చిమిర్చి -

హైదరాబాదీ చికెన్ గ్రేవీ

కావలసిన పదార్థాలు: చికెన్ - 1.25 కేజీలు, నిమ్మరసం - ఒక టేబుల్ స్పూను, ఉప్పు - రుచికి, కారం - 1.5 టేబుల్ స్పూన్లు, పసుపు - ఒక టీ స్పూను, అల్లం వెల్లుల్లి పేస్టు - 2 టేబుల్ స్పూన్లు, పెరుగు - ఒక కప్పు, నూనె - పావు కప్పు, సాజీరా - అరటీ స్పూను, యాలకులు - 4, లవంగాలు - 5, దాల్చిన చెక్క - రెండంగుళాలు, నూనెలో వేగించిన ఉల్లితరుగు - అరకప్పు, మిరియాల పొడి - ఒక టీ స్పూను, కొత్తిమీర - గుప్పెడు, పచ్చిమిర్చి

-తయారుచేసే విధానం: శుభ్రం చేసిన చికెన్‌లో నిమ్మరసం, ఉప్పు, కారం, పసుపు, అల్లం వెల్లుల్లి, పెరుగు (పుల్లగా ఉండరాదు) వేసి బాగా కలిపి కనీసం రెండు గంటలు పక్కనుంచాలి. తర్వాత కడాయిలో నూనె వేసి సాజీరా, యాలకులు, లవంగాలు, చెక్క వేగించి చికెన్ కలిపి రెండు నిమిషాల తర్వాత అరకప్పు నీరు పోసి మూతపెట్టి మీడియం మంటపై చికెన్ 80 శాతం ఉడికించాలి. తర్వాత ఉల్లితరుగు కలిపి మరో 10 నిమిషాలు ఉంచాలి. ఇప్పుడు మిరియాల పొడి, కొత్తిమీర, పచ్చిమిర్చి చీలికలు వేసి గ్రేవీ పూర్తిగా చిక్కబడిన తర్వాత దించి సర్వ్ చేయాలి. అటు బగారా రైస్, ఇటు చపాతీల్లోకి కూడా ఈ గ్రేవీ చాలా బాగుంటుంది.

## ఉదయం నిద్ర లేవగానే ఇలా చేస్తే గుండెపోటు వచ్చే ప్రమాదం తగ్గుతుంది..



మన శరీరంలోని అతి ముఖ్యమైన అవయవం గుండె. శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సిజన్‌ను అందించడానికి గుండె పనిచేస్తుంది. ఆరోగ్యకరమైన శరీరానికి, గుండె ఆరోగ్యంగా ఉండటం చాలా ముఖ్యం. ఈ రోజుల్లో, అనారోగ్యకరమైన జీవనశైలి, చెడు ఆహారపు అలవాట్ల కారణంగా గుండె చాలా ప్రభావితమవుతోంది. మీ గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి మీరు ప్రతి ఉదయం ఏం చేస్తే మంచిదో ఇప్పుడు తెలుసుకుందాం..

### 30 నిమిషాలు నడవండి..

చెడు ఆహారపు అలవాట్ల కారణంగా, చాలా మంది కొలెస్ట్రాల్ పెరిగే సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. కొలెస్ట్రాల్ సమస్యను తగ్గించుకోవడానికి, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. ఇది కాకుండా, ప్రతి ఉదయం కనీసం 30 నిమిషాలు నడవాలి.


### ఎన్ని అడుగులు వేయాలి?

ఆరోగ్యకరమైన గుండె కోసం, రోజుకు కనీసం 10,000 అడుగులు నడవాలి. ఉదయం నడక శరీరానికి మరిన్ని ప్రయోజనాలను అందిస్తుంది. రోజూ 10,000 అడుగులు నడవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. కొలెస్ట్రాల్ తగ్గించడం వల్ల గుండెపోటు ప్రమాదాన్ని తగ్గించవచ్చు.

### ఈ మూడు తినకండి

ఆరోగ్యకరమైన గుండె కోసం, మీ ఆహారంలో వీటిని తీసుకోవడం మంచిది కాదు. పిండి, చక్కెర, నూనె అనే ఈ 3 వస్తువులను ఎక్కువగా తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ సమస్య పెరుగుతుంది. మీ గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఫైబర్ ఆహారం తీసుకోండి. తాజా పండ్లు, కూరగాయలను మీ ఆహారంలో చేర్చుకోండి.

## చెమట చిందించే ముందు...




ఎండల్లో ఏసీ జిమ్‌లో అయినా సరే ఎక్సర్‌సైజ్‌ల విషయంలో కాసింత తగ్గాలి. ఉష్ణోగ్రత తక్కువగా ఉండే సమయంలో వ్యాయామం చేయడం సముచితం.
జిమ్‌కి వెళ్లే ముందు... హానికర మైన యూవీ కిరణాల నుంచి రక్షణ కోసం చర్మానికి సన్‌స్క్రీన్ లోషన్ రాసుకోవాలి. ఇంట్లోనే ఉండి ఫిట్‌గా మారాలనుకుంటే... బట్టలు ఉతకడం, ఫ్లోర్ శుభ్రం చేయడం, మెట్లు ఎక్కడం, దిగడం... వంటి రోజువారీ ఇంటి పనులు చేయాలి.

- కొంతమంది జిమ్‌లోకి వెళ్లగానే నేరుగా వ్యాయామం ప్రారంభిస్తారు. కానీ ఎప్పుడైనా వ్యాయామానికి ముందు వార్మప్ మర్చిపోవద్దు. శరీరం సరిగ్గా వార్మప్ కాకపోతే, అలసటకు దారితీస్తుంది. దీనివల్ల కండరాల్లో తిమ్మిరి సమస్య కూడా వస్తుంది.
- ఫుడ్ విషయంలోనూ జాగ్రత్త వహించాలి. పోషకాలు, నీటి శాతం అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. కూరగాయలు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలి. మసాలాలు అధికంగా ఉండే ఆహార పదార్థాల జోలికి వెళ్లొద్దు.
- వేడివల్ల అలసట, వడదెబ్బ లాంటి ప్రమాదాలను ముందుగానే అర్థం చేసుకోవాలి. బలహీనత, తలనొప్పి, తలతిరగడం, ఒళ్లు పట్టేయడం, వాంతులు, గుండె మరీ ఎక్కువగా కొట్టుకోవడం, తీవ్రంగా అలసటకు సంబంధించిన సూచనలు కనిపించినట్లయితే వెంటనే వ్యాయామం ఆపేసి సేదతీరడం అవసరం.
- వేడికి శరీరంలోని సత్తువ అంతా క్షీణిస్తున్నట్లు అనిపిస్తుంది. రోజూ చేసే వ్యాయామాలైనా ఈ కాలంలో త్వరగా అలసిపోతుంటాం. కాబట్టి, పక్కాగా అనుకున్నవన్నీ చేసేయాలన్న కఠిన నిబంధనలొద్దు. స్పీడ్ కార్డియో, భారీగా వెయిట్ లిఫ్టింగ్ లేదా అధిక సమయం వ్యాయామం చేయడం... ఈ కాలంలో చాలా డేంజర్. వీటికి బదులుగా ఈత, యోగా లేదా వాకింగ్ వంటి తక్కువ తీవ్రత ఉండే వ్యాయామాలపై దృష్టి పెట్టడమే మంచిది.
- దుస్తులు ఎంపిక కూడా ముఖ్యమే. ఎప్పటిలా బిగుతువి కాకుండా... వదులుగా, తక్కువ వేడిని గ్రహించే లేత రంగు దుస్తులకే ప్రాధాన్యం ఇవ్వాలి.
- అవి చెమటను త్వరగా పీల్చుకునేలా ఉండాలి.
- విరామం లేకుండా వర్కవుట్స్ చేయడం సరికాదు. 40- 50 నిమిషాల వ్యాయామం తర్వాత తప్పకుండా ఐదు, పది నిమిషాలైనా చిన్నపాటి విరామం తీసుకోవాలి.
- వేసవికాలం వ్యాయామం చేసేటప్పుడు... వేడివల్ల విపరీతంగా చెమట బయటకు వస్తుంది. డీహైడ్రేషన్‌కు గురయ్యే ప్రమాదం ఉంది. అందుకే శరీరంలో నీటికొరత ఏర్పడకుండా చూసుకోవాలి. హైడ్రేటెడ్‌గా ఉండేందుకు తగినంత నీరు తాగాలి.
- ప్రతీ 15 నిమిషాలకు నీరు తీసుకునేలా నియమం పెట్టుకుంటే డీహైడ్రేషన్, అలసట వంటివి ఉండవు. అయితే ఒకేసారి ఎక్కువ నీటిని తీసుకోవద్దు. ఎనర్జీ డ్రింక్స్‌కు బదులుగా కొబ్బరినీరు, నిమ్మరసం, ఇతర హైడ్రేటెడ్ పానీయాలు తీసుకోవాలి.



# వింతైన ఆ జంతు ప్రపంచం చూసొద్దాం రండి!

**చిన్న పిల్లలకి సహజంగానే జంతువులంటే ఆకర్షణ ఉంటుంది. వాటితో చాలా తొందరగా బంధాన్ని ఏర్పరచుకోగలుగుతారు. వాళ్ల కథల్లోనూ కార్టూన్లలోనూ కూడా ఎప్పుడూ అవే ఉంటాయి. వాటికి ఎలాంటి కష్టమొచ్చినా అయ్యో అని బాధపడిపోతుంటారు.**



అయితే, అలాంటి ఓ పిల్లాడి అనుబంధమే నేడు 200 ఏనుగులు సహా 2000 దాకా జంతువులను కాపాడే ఓ వన్యప్రాణి సంరక్షణా కేంద్రం ఏర్పాటుకు కారణమైంది. కొన్ని వందల మంది డాక్టర్లు, నిపుణులు వాటి బాగోగులు చూసుకునే బాటయింది. రిలయన్స్ సంస్థల అధినేత ముకేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీనే ఆ పిల్లవాడు. ఇక, వింతైన ఆ జంతు ప్రపంచమే గుజరాత్ రాష్ట్రపు జామ్ నగరలో ఉన్న 'వంతారా జూ'!
అనంత్ అంబానీకి పన్నెండేండ్ల వయసులో తల్లి నీతాతో కలిసి ఓ ఊరికి వెళుతున్నాడు. అందమైన చెట్లు, పరిగెడుతున్నాయా అనిపించే ఊళ్లూ చూస్తూ కూర్చున్నాడు అనంత్. అదే దారిలో ఓ ఏనుగు పిల్ల కనిపించిందతనికి. ఇంకేం, ఎగిరి గంతేసినంత పనిచేశాడు. కానీ పరిశీలించి చూస్తే పాపం అది ఎంతో ఇబ్బందిగా నడుస్తున్నది. మావటి వాడు దాన్ని ఎలాగోలా తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నాడు. అది చూసిన అనంత్ మనసు చలించిపోయింది. 'పాపం కదా అమ్మా మనం పెంచుకుందామా దాన్ని' అని అడిగాడు. 'సరే నువ్వు జాగ్రత్తగా చూసుకుంటావా మరి' అని అడిగింది తల్లి. 'అవునమ్మా%ొ% నేను దాన్ని బాగా చూసుకుంటాను%ొ%' అని చెప్పాడా పిల్లవాడు.
అలా ఆ ఏనుగు పిల్ల అనంత్ దగ్గరికి చేరింది. 'దాన్ని తీసుకున్నప్పటికి కనీసం అది ఏం తింటుందో కూడా తెలీదు' అని చెబుతాడు అనంత్. 'మావటి వాడు ఏం చెబితే అదే పెట్టేవాళ్లం. దానికి ఏమైనా అయితే చికిత్స చేయించడానికి కూడా పెద్దగా నిపుణులు అందుబాటులో లేరు. అయితే ఇన్నాళ్లలో మేం చాలా నేర్చుకున్నాం. ఆ ఒక్క ఏనుగే కాదు, ఎన్నో ఆపదలో ఉన్న జంతువులు మా దగ్గర వచ్చి చేరాయి.
మరెన్నో గాయాల పాలై, ప్రాణాపాయంలో ఉన్న




జీవులు ఇక్కడ కోలుకుని ఆనందంగా ఆడుకుంటున్నాయి. వాటికోసం ఎంతో పరిశోధనలు చేసి వందల సంఖ్యలో నిపుణుల్ని నియమించాం. విభిన్న జాతుల జంతువులు ఇక్కడి అడవిలో చక్కగా తిరుగుతూ ఉండటం చూస్తే ఎవరికైనా ఆనందం కలుగుతుంది' అని తన ఈ ముందడుగు గురించి చెబుతాడు అనంత్. ఇంతకీ వంతారా అంటే ఏమిటో చెప్పలేదు కదూ స్టార్ ఆఫ్ ద ఫారెస్ట్ అడవి చుక్క అని అర్థం!

### ఎక్కడెక్కడి నుంచో..

వంతారాలో మొత్తం 43 విభిన్న జాతులకు చెందిన 2000 దాకా జంతువులు ఉన్నాయి. అందులో 200 ఏనుగులు ఉన్నాయి. మంచు చిరుతలు, తెల్ల పులులతో పాటు విభిన్న రకాల చిరుతలు, పులులు, సింహాలు ఇక్కడ తిరుగుతుంటాయి. అనేక రకాల పాములు, మొసళ్లు, జిరాఫీలు, జీబ్రాలు, హిప్పోలు%ొ% భారత్ సహా ప్రపంచంలోని విభిన్న ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి చేరాయి. అంతేకాదు, అంతరించిపోతున్న జాతులుగా ఉన్న దేవాంగ పిల్లి, బట్టమేక పిట్ట, రాబందు, ఒకాపి, కారకల్ %ొ% లాంటి జంతు, పక్షుజాతులెన్నో ఇక్కడ తమ ఉనికిని పెంపొందించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నాయి. గుజరాత్ రాష్ట్రంలోని జామ్ నగర్‌లో మొత్తం 3000 ఎకరాల్లో ఉన్న దీనిలో ఈ జీవులన్నీ తమ కోసం కేటాయించిన విశాలమైన ప్రాంగణాల్లో సంచరిస్తుంటాయి.
అడవుల నరికివేత వల్ల తమ స్థావరాలను కోల్పోవడం, వేట, స్మగ్లింగ్ లాంటి రకరకాల ప్రమాదాలకు గురయిన జంతువులే ఇవన్నీ. వేరువేరు ఆరోగ్య సమస్యలతో వచ్చే వాటిని ఇక్కడి నిపుణులైన వైద్యులు పరిశీలిస్తారు. ప్రపంచంలోనే అగ్రశ్రేణి వైద్యులు, జంతు సంరక్షణ నిపుణులతో పాటు న్యూట్రీషనిస్టులు, పాథాలజిస్టుల్లాంటి 500 మంది అంకిత భావం కలిగిన నిపుణుల బృందం వీటి జబ్బులు, గాయాలను నయం చేసేందుకు పనిచేస్తున్నది.
క్రూర జంతువులా, సాధు జంతువులా, సరీసృపాలా అన్నదాన్ని బట్టి అన్ని జంతువులకూ స్వేచ్ఛగా సంచరించేందుకు సరిపడా స్థలాన్ని కేటాయిస్తారు. వీటి బాగోగులు ఎప్పటికప్పుడు జాగ్రత్తగా చూసుకునేందుకు 2100 మంది దాకా ఉద్యోగులు ఉన్నారు. 75 యానిమల్ అంబులెన్సులు కూడా ఉన్నాయిక్కడ.

### సీటీ ఎంఆర్ఐ...

వంతారాలో ప్రధాన ఆకర్షణ ఏనుగులే. ఇక్కడ ఉండే 200కు పైగా గజరాజుల సంరక్షణ కోసం 25000 చదరపు అడుగుల్లో ఆసుపత్రి కట్టారు. ఇది ప్రపంచంలోనే అతి పెద్దది. భారీగా ఉండే ఈ జంతువులకు ఆర్థరైటిస్‌లాంటి ఎముకల సమస్యలు ఏర్పడుతుంటాయి. దానికి హైడ్రోథెరపీ అని చేస్తారు. కాళ్ల సమస్యలు, కీళ్ల నొప్పులు ఉండే ఏనుగులు ఇక్కడి హైడ్రోథెరపీ పూల్స్‌లో కొన్ని గంటల పాటు సేదతీరి, సాంత్వన పొందుతుంటాయి.
ఇవికాక, ముల్తానీ మట్టి మసాజ్, జకుజీ (బాత్ టబ్ థెరపీ)లాంటివీ వీటి కోసం ఏర్పాటు చేశారు. ఇక, ఇందులో నివసించే జంతువుల ఆరోగ్య పరీక్షల కోసం, శస్త్ర చికిత్సలు, ఇతర చికిత్సల కోసమూ ఏర్పాట్లున్నాయి. ఎక్కడికి కావాలంటే అక్కడికి తీసుకువెళ్లగలిగే పోర్టబుల్ ఎక్స్-రే, లేజర్ మెషీన్‌లు, సీటీ, ఎంఆర్ఐ యంత్రాలు, ఐసీయూ, డయాలిసిస్ కేంద్రం, పాథాలజీ ల్యాబ్, ఆపరేషన్ థియేటర్లు, హైపర్ బారిక్ ఆక్సిజన్ ఛాంబర్లు ఉంటాయి. అల్ట్రాసౌండ్, ఎండోస్కోపీలాంటివి పరీక్షలు చేసే పరికరాలూ ఇక్కడ ఉన్నాయి.
కేవలం జంతువులను కాపాడి ఆరోగ్యాన్ని బాగు చేయడమే కాదు, వాటి గురించిన పరిశోధనలు జరిపే ప్రత్యేక విభాగమూ వంతారాలో ఏర్పాటయింది. ఆపదలో ఉన్న జంతువుల సంరక్షణ కోసం ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ , వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ ఫర్ నేచర్ లతో కలిసి పనిచేస్తున్నది వంతారా.
వివిధ దేశాల్లోని జంతు సంరక్షణ కేంద్రాలతో పాటు ముఖ్యంగా మెక్సికో, వెనెజుల్లాలో ఉన్న రెస్క్యూ సెంటర్ల భాగస్వామ్యమూ ఉంది. భారత్‌లోని నేషనల్ జూ అథారిటీతోనూ టై అప్ అయ్యింది వంతారా. దేశవ్యాప్తంగా జూ లను ఏర్పాటు చేసేందుకు మంతనాలు చేస్తున్నది. ఇటీవలే ప్రధాని అధికారికంగా ఓపెన్ చేసిన ఇది, త్వరలో ప్రజలకు అందుబాటులోకి రానుంది.
'ఆవులో మూడు కోట్ల దేవతలూ ఉంటారంటారు. నేను ప్రతి ప్రాణిలోనూ దేవుడిని చూస్తాను. వాటికి సేవ చేయడం నిజంగా అదృష్టంగా భావిస్తాను. ఎందుకంటే మనుషులకు సేవ చేసే వాళ్లు చాలామందే ఉంటారు. కానీ నోరులేని ఈ ప్రాణులకు సేవ చేసే వాళ్లు చాలా తక్కువ. అందుకే అలాంటి జంతువుల కోసం ఈ నా ముందడుగు ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాను.' అంటూ ప్రేమ పూర్వక గొంతుకతో చెబుతాడు అనంత్. ఆపద నుంచి గట్టెక్కిన ఎన్నో మూగజీవాలకు ఈ నీడ నిజంగా దేవుడి తోడే కదూ!



# చెరకు రసం ఎంతకాలం నిల్వ ఉంటుందో తెలుసా..

అందరూ అమితంగా ఇష్టపడే ఆరోగ్యకరమె_న పానీయాలలో చెరకు రసం ఒకటి. ఇది శరీరాన్నివెంటనే చల్లబరచి ఉత్సాహాన్ని నింపుతుంది. అంతేకాకుండా హైడ్రేటెడ్‌గా ఉంచే, శక్తినిచ్చే అనేక పోషకాలు ఇందులో పుష్కలంగా ఉంటాయి. కానీ, చెరకు రసం వెంటనే తాగమని ఎందుకు చెబుతారో మీకు తెలుసా? దానిని ఎందుకు నిల్వ చేయరు? అది చెడిపోవడానికి ఎంత సమయం పడుతుంది? చెరకు రసం గురించి తక్కువ మందికే తెలిసిన వాస్తవాలేంటి? ఈ ప్రశ్నలకు సమాధానం ఈ కథనంలో..

### చెరకు రసం తాజాగానే తాగాలా?

చెరకు రసం తీసిన వెంటనే దానిలో ఆక్సిడేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. అంటే దాని రుచి, రంగు, పోషకాలు వేగంగా మారడం ప్రారంభిస్తాయి. కాబట్టి, తాజాగా తాగడం మంచిది.

### చెడిపోవడానికి ఎంత సమయం పడుతుంది?

చెరకు రసం 15 నుంచి 20 నిమిషాల్లోనే రంగు మారడం ప్రారంభమవుతుంది. ముఖ్యంగా వేసవిలో గంటలోనే చెడిపోతుంది. అందుకే దీన్ని తయారు చేసి వెంటనే తాగాలి.

### ఎందుకు నిల్వ చేయరు?

చెరకు రసంలో సహజ చక్కెర పుష్కలంగా ఉంటుంది. ఇది బ్యాక్టీరియా వేగంగా పెరిగేందుకు అనువైన పదార్థం. మీరు నిల్వ చేయడానికి ప్రయత్నించినా అది త్వరగా పులిసి పుల్లగా లేదా విషపూరితంగా మారుతుంది.

### ఫ్రిజ్‌లో ఉంచవచ్చా?

కాసేపు ఆగి తాగాలి అని భావిస్తే చెరకు రసాన్ని 30-40 నిమిషాలకు మించి ఫ్రిజ్‌లో ఉంచకండి. ఆ సమయానికే రుచి చెడిపోయి పోషకాలు తగ్గిపోవచ్చు.



కానీ, హానికరం కాదు.

### త్వరగా ఆక్సీకరణం చెందడానికి కారణం?

చెరకు రసంలో ఉండే ఎంజైమ్‌లు, చక్కెర వాతావరణంతో అనుసంధానం అయిన వెంటనే ఆక్సిజన్‌తో చర్య జరుపుతాయి. దీని కారణంగా దాని రంగు గోధుమ రంగులోకి మారడం మొదలవుతుంది.

### ఐస్ వేయడం మంచిదేనా?

చెరకు రసానికి ఐస్ జోడించడం వల్ల చల్లగా ఉండి ఆక్సిడేషన్ ప్రక్రియ నెమ్మదిస్తుంది. కానీ అది పరిమిత కాలం వరకు మాత్రమే సురక్షితంగా ఉంటుంది.

### ఏ వ్యాధులకు ప్రయోజనకరం?

కామెర్లు, అలసట, మూత్ర సంబంధిత సమస్యలు, డీహైడ్రేషన్ సమస్యలు ఉన్నవారికి చెరకు రసం అద్భుత ఔషధం. ఇది కాలేయాన్ని కూడా డీటాక్సిఫై లేదా శుద్ధి చేస్తుంది.

### ప్లాస్టిక్ సీసాలలో ఎందుకు నిల్వ చేయకూడదు?

ప్లాస్టిక్‌లో ఉంచడం వల్ల రసం రుచి, నాణ్యతపై ప్రభావం పడుతుంది. ఇందులోని పదార్థాలు ప్లాస్టిక్ తో రసాయన చర్య జరిపేందుకు కారణవుతాయి.

### నిమ్మకాయ, అల్లం జోడించడం అవసరమా?

నిమ్మకాయ, అల్లం కలపడం వల్ల రుచి బాగా ఉండటమే కాకుండా ఆక్సిడేషన్ ప్రక్రియ కూడా నెమ్మదిస్తుంది.

### తాగడానికి ఉత్తమ సమయం ఏది?

ఉదయం ఖాళీ కడుపుతో లేదా మధ్యాహ్నం భోజనానికి ముందు చెరకు రసం తీసుకోవడం వల్ల చాలా ప్రయోజనకరం. ఇలా చేస్తే శరీరానికి శక్తి దక్కుతుంది. జీర్ణక్రియను మెరుగుపడుతుంది.

# మన పండగలు అంతర్జాతీయ స్థాయిలో!

- ప్రపంచ పర్యాటకులకు ఆకర్షించేలా కార్యాచరణ
- రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధి, ఆదాయంపై సర్కారు దృష్టి
- మేడారం, నాగోబా జాతరలు, బతుకమ్మ, బోనాలు,
- కైట్ ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించాలని నిర్ణయం
- బతుకమ్మ పండగతోనే ప్రారంభించాలని యోచన!
- తొలి దశలో 10 ప్రత్యేక పర్యాటక ప్రాంతాల అభివృద్ధి!
- ఫ్యూచర్‌సిటీలో ప్రముఖ సంస్థల ఆధ్వర్యంలో హోటళ్లు?
- ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య విధానంలో అభివృద్ధి
- రాష్ట్ర పర్యాటక శాఖ ప్రతిపాదనలు

హైదరాబాద్, జూలై 27 అక్షరం న్యూస్

తెలంగాణ పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తోంది. భారతదేశ పర్యాటకానికి తెలంగాణను గమ్యస్థానంగా మార్చాలని భావిస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే 'తెలంగాణ పర్యాటక విధానం 2025-2030' తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఇతర దేశాల్లో జరిగే పలు అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాలు, కార్నివాల్స్ లాంటి వాటిని రాష్ట్రంలోనూ నిర్వహించాలని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది. బ్రెజిల్‌లో ఏటా ఘనంగా నిర్వహించే 'రియో కార్నివాల్' తరహా కార్యక్రమాలను తెలంగాణలోనూ చేపట్టాలని పర్యాటక శాఖ భావిస్తోంది. రాష్ట్రంలో నిర్వహించే పండగలు, జాతరల చరిత్రను అంతర్జాతీయ పర్యాటకులకూ తెలిసేలా కార్యక్రమాలు ఏర్పాటు చేసి.. వారిని ఆకర్షించాలని యోచిస్తోంది. తెలంగాణకే ప్రత్యేకంగా నిలిచే పండగలు, జాతరలను అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించాలని ప్రణాళికలు సిద్ధంచేస్తోంది. ప్రకృతి, ఆధ్యాత్మికం, వైద్యం సహా పలు అంశాలతో కూడిన ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను ఏర్పాటు చేసి, వాటిని మరింత అభివృద్ధి చేయాలని నిర్ణయించింది.

### ఆ ఆరు పండగలు..

రాష్ట్రంలో ఏటా గాలిపటాల పండగ (కైట్ ఫెస్టివల్), కేస్లాపూర్ నాగోబా, మేడారం సమ్మక్క-సారక్క జాతరలు, బతుకమ్మ, బోనాల పండగలతో పాటు నాగార్జునసాగర్ దగ్గరున్న బుద్ధవనంలోనూ ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఈ 6 వేడుకలను అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించాలని పర్యాటక శాఖ తాజాగా నిర్ణయించినట్లు తెలిసింది. త్వరలో రాబోయే బతుకమ్మ పండగతోనే ఈ ప్రణాళిక అమలును ప్రారంభించాలని భావిస్తున్నట్లు సమాచారం. రాష్ట్రంలో వాటర్ కార్నివాల్స్, రివర్ ఫెస్టివల్స్‌ను కూడా నిర్వహించే అంశంపై దృష్టి సారిస్తున్నట్లు తెలిసింది. రాష్ట్రవ్యాప్తంగా గుర్తించిన 27 పర్యాటక ప్రాంతాల్లో తొలి దశలో 10 ప్రాంతాలను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య(పీపీపీ) విధానంలో పర్యాటక రంగంలో ప్రసిద్ధి చెందిన కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకొని, పర్యాటకులకు సౌకర్యాలు, మౌలిక వసతులు కల్పించనున్నారు. వీటన్నింటిపై పర్యాటక శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది.

### ఫ్యూచర్‌సిటీలో హోటల్ ఏర్పాటు..

ఫ్యూచర్ సిటీలో ప్రముఖ సంస్థల ఆధ్వర్యంలో పెద్ద హోటళ్లను ఏర్పాటుచేయించేందుకు ప్రభుత్వం చర్చలు జరుపుతున్నట్లు తెలిసింది. ఇందుకోసం ఇప్పటికే ఒకటి, రెండు ప్రముఖ కంపెనీలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. అనంతగిరి కొండల దగ్గర పెద్ద హోటల్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. హోటల్ కోసం పలు సంస్థలతో కీలక చర్చలు జరుగుతున్నాయని, అవి త్వరలోనే కొలిక్కి వచ్చే అవకాశం ఉందని అధికార వర్గాల ద్వారా తెలిసింది. హోటళ్ల ఏర్పాటుకు అవసరమైన భూములు ఇవ్వడంతో పాటు ప్రత్యేక రాయితీలను కూడా ఇవ్వనున్నారు. కంపెనీలు పెట్టే పెట్టుబడులను పరిగణనలోకి తీసుకుని, దాని ప్రకారం రాయితీలు, ప్రోత్సాహకాలు ఉంటాయని అధికారులు తెలిపారు. ఆయా సంస్థలతో పీపీపీ విధానంలో ఒప్పందాలు చేసుకోనున్నారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి 1-2 గంటల ప్రయాణ దూరంలో ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వీటితో పాటు రాష్ట్రవ్యాప్తంగా గుర్తించిన 27 పర్యాటక ప్రాంతాల్లో హోటళ్లతో పాటు పలు నిర్మాణాలను అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నారు.

### తొలి దశలో వీటిపైనే దృష్టి..

రాష్ట్రవ్యాప్తంగా తొలి దశలో 10 ప్రత్యేక పర్యాటక (స్పెషల్ టూరిస్ట్ ఏరియా-ఎస్టీయే) ప్రాంతాలను అభివృద్ధి చేయనున్నారు. వికారాబాద్‌లోని అనంతగిరి ప్రాంతంలో ఆధ్యాత్మిక థీమ్‌తోపాటు సోమశిల-నల్లమల, జోగులాంబ, కృష్ణానది ప్రాంతాలు, రామప్ప-మేడారం- బొగత సర్క్యూట్, భద్రాద్రి రామాలయం, వరంగల్ సర్క్యూట్, చార్మినార్, ట్రైబల్ ప్రాంతాలు సహా మరో రెండు మూడు ఉన్నాయి. ప్రత్యేకంగా బుద్ధిస్ట్ సర్క్యూట్‌ను ఏర్పాటు చేశారు. ఇదొక్కటే దాదాపు 1500 కి.మీ. మేర ఉంటుంది. రాష్ట్రంలోని అన్ని పర్యాటక ప్రాంతాలకు హైదరాబాద్ నుంచి మొదలై.. మళ్లీ హైదరాబాద్‌కే వచ్చేలా ప్రత్యేక పర్యాటక సర్క్యూట్‌ను రూపొందిస్తున్నారు. ఇందులోనే ఆధ్యాత్మిక, ప్రకృతి పర్యాటక ప్రాంతాల వివరాలను పొందుపర్చారు. బుద్ధిస్ట్ సర్క్యూట్‌లో ఖమ్మం జిల్లా నేలకొండపల్లి బౌద్ధ స్తూపంతో పాటు కీసర, కొండాపూర్, బదన్‌కుర్తి, పాశిగావ్, కోటిలింగాల, ధూళికట్ట, కారుకొండ, అశ్వారావుపేట, నాగార్జునకొండ, ఫణిగిరి, గాజులబండ, తిరుమలగిరి ప్రాంతాలు ఉన్నాయి.

### ప్రత్యేక కార్యక్రమాలతో మార్కెటింగ్..

తెలంగాణ పర్యాటకాన్ని దేశమంతటా మార్కెటింగ్ చేసేందుకు ప్రత్యేకంగా కొన్ని కార్యక్రమాలను రూపొందిస్తున్నారు. అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించడం కోసం ఇతర దేశాల్లో ఉంటున్న తెలుగు ప్రముఖుల సహకారం తీసుకోవడంతో పాటు అంతర్జాతీయ పర్యాటక వేదికలను వినియోగించుకోవాలని నిర్ణయించారు. అలాగే రాష్ట్ర పర్యాటక వివరాలన్నీ ఒకేచోట లభ్యమయ్యేలా ప్రత్యేకంగా 'తెలంగాణ టూరిజం' పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు.

# హరిద్వార్ ఆలయంలో తొక్కిసలాట.. ఆరుగురు భక్తులు మృతి

**25 మందికి పైగా గాయాలు**



హరిద్వార్, జూలై 27అక్షరం న్యూస్

ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్ మానసాదేవి ఆలయంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ఆదివారం ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 8మంది భక్తులు మరణించగా, 25 మందికి పైగా గాయపడ్డారు. పెద్ద సంఖ్యలో భక్తులు రావడంతో మెట్ల మార్గంలో గందరగోళం ఏర్పడి తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ సందర్భంగా అక్కడ విద్యుత్తు షాక్‌కు కొందరు గాయపడినట్టు భక్తులు తెలిపారు. ఆలయానికి సమీపంలోని ఒక విద్యుత్తు స్తంభం నుంచి కరెంట్ ప్రసారం అయ్యిందని, దానికి తగిలి కొందరు విద్యుదాఘాతానికి గురయ్యారని, దీంతో భయాందోళనతో భక్తులు పెద్దపెట్టున అరవడంతో గందరగోళం ఏర్పడి తొక్కిసలాటకు దారి తీసిందని చెప్పారు.అయితే దీనిని పోలీసులు తోసిపుచ్చారు. పోలీసులు, ఇతర శాఖల అధికారులు ఘటనా స్థలికి చేరుకుని రక్షణ, సహాయ కార్యక్రమాలు చేపట్టారు. విద్యుత్తు షాక్‌కు గల కారణాలను అన్వేషిస్తున్నారు. శ్రావణ మాసం ఆదివారం కావడంతో పెద్దయెత్తున భక్తులు వచ్చారు. దానికి తోడు లక్షల మంది కన్వర్ యాత్రికులు హరిద్వార్‌కు చేరుకోవడంతో ఆలయ పరిసరాలు కిక్కిరిశాయి.

## నిజాంపై అజ్ఞానపు రాతలు



హైదరాబాద్, జూలై 27 అక్షరం న్యూస్

దాశరథి శత జయంతి ఉత్సవాల మీద జూలై 14 నాటి వివిధ లో టి. ఉడయవర్లు రాసిన వ్యాసంలో నాటి దక్కను రాజ్య అధినేత నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్‌పై అజ్ఞానంతో చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఆయన దక్కను వాస్తవ చరిత్రపై దశాబ్దాలుగా ప్రచారంలో ఉన్న అవాస్తవాలనే తిరగ రాశారు. వందేళ్ళ కిందనే ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలుగు శాఖను స్థాపించి, ఆంధ్రా ప్రాంతం నుంచి డా. రాయప్రోలు సుబ్బారావును ఆహ్వానించి శాఖాధిపతిగా నియమించిన ఘనత నిజాంది. అలాంటి వ్యక్తి గురించి "తెలుగు మాట వినిపిస్తేనే వొంటిపై తేళ్లు పాకినట్లుగా వ్యవహరించినాడు" అని రాయడం తీవ్ర అభ్యంతరకరం. తెలుగు భాష కోసం హైదరాబాద్ తెలుగు అకాడెమీ (ఆ తర్వాత తెలుగు అకాడెమీ గా మారింది) ని స్థాపించి, నిధులు ఇచ్చి, తెలుగు భాషను ప్రోత్సహించిన వ్యక్తి నిజాం.

# ప్రతి పల్లెటూరికో వైన్స్!

- అమ్మకాలు తగ్గిన దుకాణాలు గ్రామాలకు తరలింపు
- లైసెన్స్ గడువు మూడేండ్లకు పెంచే ఆలోచన
- రాష్ట్రేతరులకూ గీత, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు
- మద్యం ఆదాయం పెంచేందుకు సరారు ఫోకస్
- వరుస ఎన్నికల నేపథ్యంలో ముందస్తు టెండర్లు




హైదరాబాద్, జూలై 27 అక్షరం న్యూస్

ప్రభుత్వ ఆదేశంతో నూతన పాలసీపై కసరత్తు రాష్ట్రంలో మద్యాన్ని మరింత ఏరులై పారించాలని రేవంత్ ప్రభుత్వం భావిస్తున్నది. ఆదాయం పెంచుకునేందుకు కొత్త మార్గాలను అన్వేషి స్తున్నది. అప్పులతో డీలాపడ్డ ఖజానాకు కికెకించేందుకు అదొకటే మార్గమని,ఎలాగైనా ఈ ఏడాది ఎక్సైజ్ ఆదాయాన్ని రూ.60 వేల కోట్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలుస్తున్నది. ఇందుకోసం ఏకంగా కొత్త పాలసీని సిద్ధం చేస్తున్నది.

ఇప్పటి దాకా మేజర్ పంచాయతీల వరకే పరిమితమైన మద్యం దుకాణాలను పల్లెలకు విస్తరించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిసింది. ముందస్తుగా నోటిఫికేషన్ ఇవ్వడం, దుకాణాలను రాష్ట్రేతరులకు అప్పగించడం తదితర అంశాలతో ఎక్సైజ్ అధికారులు కొత్త పాలసీని రూపొందిస్తున్నట్టు సమాచారం. కొత్త పాలసీ ఎలా ఉండాలనే దానిపై సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే ఉన్నతాధికారులకు సూచనలు ఇచ్చినట్టు సమాచారం. దీనికి అనుగుణంగా ఎక్సైజ్ కమిషనర్ హరికిషన్ క్షేత్రస్థాయి అధికారుల నుంచి ప్రతిపాదనలు కోరినట్టు తెలిసింది. ప్రస్తుతం అమల్లో ఉన్న ఎక్సైజ్ పాలసీ నవంబర్ 30తో ముగియనున్నది. డిసెంబర్ ఒకటో తేదీ నుంచి కొత్త పాలసీ అమల్లోకి రావాల్సి ఉన్నది.

సాధారణంగా పాలసీ గడువు ముగిసే 15 రోజుల ముందు కొత్త పాలసీకి నోటిఫికేషన్ ఇస్తుంటారు. కానీ రాష్ట్రంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వం ముందస్తు జాగ్రత్త పడుతున్నట్టు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తర్వాత మద్యం టెండర్ల నోటిఫికేషన్ ఇవ్వడం కుదరదు కాబట్టి ఆగస్టు రెండు లేదా మూడో వారంలో టెండర్లు ఆహ్వానించాలని నిర్ణయించినట్టు తెలిసింది. ఈ ఏడాది అంచ నా కంటే తకువ మద్యం విక్రయాలు జరిగిన దుకాణాలను గుర్తించి, వాటిని మండల నుంచి గ్రామాల పరిధిలోకి విస్తరించాలని నిర్ణయించినట్టు తెలిసింది. స్థాన చలనం చేసే దుకాణాలకు జనాభాను ప్రతిపదికన కాకుం డా మద్యం విక్రయాలస్థాయిని పరిగణనలోకి తీసుకోవాలని నిర్ణయించినట్టు సమాచారం.

### మూడేండ్లకు పెంపు.. పెద్ద స్కెచ్

ప్రస్తుతం ఏ4 దుకాణాల లైసెన్స్ గడువు రెండేండ్లు ఉన్నది. కొత్త పాలసీలో ఈ గడువు 3 సంవత్సరాలకు పెంచాలని, దరఖాస్తు ధరను రూ.3 లక్షలకు పెంచాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు ఎక్సైజ్ శాఖ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. గడువు పెంపు వెనుక భారీ ప్లాన్ వేసినట్టు తెలుస్తున్నది. మూడేండ్ల ఈ ఏడాది డిసెంబర్ 1వ తేదీ నుంచి అమల్లోకి వచ్చి 2028 నవంబర్‌తో ముగుస్తుంది. 2028 ఆగస్టు నెలలో మరోసారి మూడేండ్ల గడువుతో నోటిఫికేషన్ వేసి, లైసెన్స్ ఫీజులు వసూలు చేసి, కేటాయించాలని నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. తద్వారా 2028లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు ముందే భారీగా నిధులు 'చేతి'కి వస్తాయని భావిస్తున్నారట.


### రిజర్వేషన్లు రాష్ట్రేతరులకూ వర్తింపు

ప్రస్తుతం రిజర్వేషన్ల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, గౌడలకు కేటాయిస్తున్న దుకాణాల దరఖాస్తులకు అర్హతను రాష్ట్రేతరులకు కూడా విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిసింది. తద్వారా పొరుగు రాష్ట్రాల నుంచి 30 వేల వరకు అదనపు దరఖాస్తులు వస్తాయని, ఆ మేరకు అదనంగా ఖజానాకు నిధులు చేరుతాయని అంచనా వేస్తున్నట్టు సమాచారం. త్వరలో ముఖ్యమంత్రితో జరగబోయే సమీక్షలో ఈ ప్రతిపాదనలకు మెరుగులు దిద్ది, తు దిరూపు ఇస్తారని ఎక్సైజ్ వర్గాలు తెలిపాయి.

### 24 గంటలు అమ్మితేనే..

వ్యాట్ ద్వారా ఈ ఏడాది రూ.26,570 వేల కోట్లు, అబారీ రెవెన్యూ ద్వారా రూ.27,623 కోట్లు కలిపి మొత్తంగా రూ.54,193 కోట్ల ఆదాయాన్ని ఆర్జించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఎక్సైజ్ వర్గాలు తెలిపాయి. 2023-24లో వచ్చిన ఆదాయాన్ని బట్టి తెలంగాణలో ఒకో వ్యక్తి సగటున మద్యం కోసం రూ.897 చొప్పున ఖర్చు చేశారని, గత ఏడాది ఆ సగటు రూ.1,623కు పెరిగిందని, వచ్చే ఏడాది ప్రభుత్వ అంచనాలు అందుకోవాలంటే సగటు ఖర్చు రూ.2,956కు పెంచితే తప్ప సాధ్యం కాదని ఎక్సైజ్ అధికారి ఒకరు విశ్లేషించారు. గల్లీకో రెండు మూడు బెల్టు దుకాణాలు పెట్టించి, 24 గంటలు మద్యం అమ్మించగలిగితేనే ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్‌ను అందుకోగలమని ఆ అధికారి అభిప్రాయపడ్డారు.

# ఆపరేషన్ సిందూర్‌పై నేడు లోక్‌సభలో చర్చ



**న్యూఢిల్లీ జూలై 27** అక్షరం న్యూస్

వారం రోజుల అవాంతరాలు, ప్రతిష్టంభన అనంతరం సోమవారం నుంచి వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు వాడీవేడిగా జరగనున్నాయి. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై పూర్తిగా కేంద్రీకృతం కానున్న ప్రత్యేక చర్చ సోమవారం లోక్‌సభలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధాన్ని సృష్టించే అవకాశం ఉంది. 16 గంటల చొప్పున ఉభయ సభలకు సమయం కేటాయించగా సోమవారం లోక్‌సభ, మంగళవారం రాజ్యసభలో ప్రత్యేక చర్చ ప్రారంభం కానున్నది.

భారత్, పాకిస్థాన్ మధ్య అణుయుద్ధం జరగకుండా కాల్పుల విరమణకు ఒప్పించానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టడానికి అ అవకాశాన్ని వినియోగించుకోనున్నాయి. వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు మొదటివారం ప్రతిపక్షాలు సృష్టించిన రభస కారణంగా వాయిదాల పర్వం కొనసాగింది.

# కింగ్డమ్ ట్రైలర్.. అభిమానులకు పూనకాలు




వాయిదాల మీద వాయిదాలు పడుతూ వచ్చిన విజయ్ దేవరకొండ కింగ్డమ్ చిత్రం మరో నాలుగు రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో మేకర్స్ తాజాగా తిరుపతిలో ప్రత్యేక ఈవెంట్ సైతం నిర్వహించి ప్రచార కార్యక్రమాలు ప్రారంభించారు. అంతేగాక ట్రైలర్ విడుదల చేసి విజయ్ అభిమానుల్లో, సినిమా ప్రియిలకు మరింత ఉత్సాహం కలిగించారు. అయితే..లీజ్‌కు ముందే ఈ కింగ్డమ్ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో హైప్ క్రియేట్ చేస్తోంది. ఇందుకు ఉదాహరణగా తిరుపతిలో 40 అడుగుల కటౌట్స్, అడ్వాన్స్ బుకింగ్స్ రికార్డు స్థాయిలో స్టార్ట్ కావడం సినిమాపై ఎక్స్పెక్టేషన్స్ ఎక్కడున్నాయో అర్థమవుతోంది.కాగా.. చాలా కాలంగా విజయ్ దేవరకొండ అభిమానులు ఎంతగానో ఎదురుచూసిన 'కింగ్డమ్' ట్రైలర్ శనివారం రాత్రి విడుదలైన వెంటనే సోషల్ మీడియాలో హంగామా మొదలైంది. ట్రైలర్‌పై రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా యావత్ దేశం నుంచి చాలా మంది రియాక్ట్ అవుతున్నారు. తమ అభిప్రాయాలను సోషల్ మీడియా వేదికగా పంచుకుంటున్నారు. ఫ్యాన్స్ ఎక్స్‌పెక్టేషన్స్‌ను మించి ట్రైలర్ ఉండడంతో వారి ఆనందం పట్టలేన్నంతగా ఉంది. ట్రైలర్ కట్ అదిరిపోయిందని, విజువల్స్ హాలీవుడ్ రేంజ్‌లో ఉన్నాయని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. పవర్‌ఫుల్ డైలాగ్స్, అనిరుధ్ మ్యూజిక్, హై విజువల్స్‌తో ఈ సినిమా పాన్ ఇండియా లెవెల్‌లో బ్లాక్‌బస్టర్ అవ్వడం కన్‌ఫామ్ అని ఫ్యాన్స్ నమ్మకం వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా.. విజయ్ ఈ సినిమాలో రాయలసీమ యాసలో మాట్లాడటం సినిమాకే హైలైట్‌గా మారింది. "రాక్షసులందరికీ రాజుగా" అన్న డైలాగ్ ఇప్పటికే వైరల్ అవుతుండగా.. ఈ డైలాగ్స్‌కి ఫుల్ విజిల్ ఫెస్ట్ అని థియేటర్స్ తగలబడతాయని అభిమానులు పోస్టులు పెడుతున్నారు. ట్రైలర్‌లో కనిపించిన విజువల్స్, డైలాగ్స్, మ్యూజిక్ అన్నీ ఫ్యాన్స్‌కు గూస్బమ్స్ తెప్పించాయి. ట్రైలర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌కి ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. అనిరుధ్ మ్యూజిక్ కిల్లర్%ళొ% ట్రైలర్ సినిమా రేంజ్‌ను మరో లెవెల్‌కి తీసుకెళ్లిందని పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. ఇప్పటివరకు ఫీల్‌గుడ్, ఎమోషనల్ సినిమాలు తీసి అపజయం ఎరుగని డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి టేకింగ్ అదిరిపోయిందని, అతని నుంచి ఈ తరహా సినిమా ఊహించలేదని, సితార ఎంటర్ టైన్ మెంట్స్ పెట్టిన ప్రతీ రూపాయి కనిపిస్తోందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.ఇంకా ట్రైలర్‌లో అన్న కోసం తమ్ముడు చేసిన సాహస యాత్ర, వారి బాండింగ్‌ను చూపిన విధానం, వారు ఒకరికి తెలియకుండి మరొకరు పోటీ పడడం తలుచుకుంటేనే పిచ్చెక్కుతుందని విజయ్ డైహార్డ్ ఫ్యాన్స్ తమ ట్వీట్లతో హైప్ పెంచేస్తున్నారు. అయితేఇంతకు ముందు కన్నా ఈ చిత్రంలో విజయ్ హావభావాల విషయంలో మంచి మార్పు కనిపించిందని డైలాగ్ డెలివరీ విషయంలో ఇంకా కాస్త పరిణితి సాధించాల్సి ఉంది అంటూ హితవు పలుకుతున్నారు.మొత్తంగా చూస్తే.. 'కింగ్డమ్' ట్రైలర్‌తో విజయ్ దేవరకొండ మాస్ ఆడియన్స్‌ను, ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఒకేసారి టార్గెట్ చేసినట్లు తెలుస్తోంది.. స్టైలిష్ యాక్షన్, పవర్‌ఫుల్ డైలాగ్స్, అనిరుధ్ మ్యూజిక్ ఇవన్నీ కలిసి బిగ్ స్క్రీన్ ఎక్స్‌పీరియన్స్ మరో రేంజ్‌లో ఉండబోతుందని ట్రైలర్ చెప్పకనే చెప్పింది. ఈ ట్రైలర్ అనంతరం కింగ్డమ్ సినిమాపై అంచనాలు ఆకాశాన్నంటాయి. సోషల్ మీడియాలో హడావుడి చూస్తుంటే, ఈ సినిమా పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్ అవుతుందని నెటిజన్లు ఫిక్స్ చేస్తున్నారు.

## ఓటీటీకి వస్తోన్న.. తమ్ముడు!


**జనం కరుణించేనా**

ఎన్నో అంచనాల మధ్య ఇటీవల థియేటర్లలోకి వచ్చి నెవర్ భిఫోర్ అనే లెవల్‌లో ప్రేక్షకులను తీవ్రంగా నిరాశ పర్చిన చిత్రం తమ్ముడు . నితిన్ వర్ష బొల్లమ్మ , సప్తమి గౌడ లయ వంటి స్టార్ నటులు నటించిన ఈ చిత్రం ఏ విభాగంలోనూ ప్రజలను అలరించక రెండు రోజులకే థియేటర్ల వద్ద చతికిల పడింది. సిద్ధార్థ్ ఓ మై ఫ్రెండ్, నాని మిడిల్ క్లాస్ మెలోడీస్, పవన్ కల్యాణ్ వకీల్ సాబ్ సినిమాలను డైరెక్ట్ చేసిన వేణు శ్రీరామ్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా దిల్ రాజు ఎంతో భారీ కర్చుతో తెరకెక్కించారు. ఇప్పుడీ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్‌కు వచ్చేస్తోంది. చిన్నప్పుడే తల్లి చనిపోవడంతో తానే అమ్మై తమ్ముడు జై ని ఏ లోటు లేకుండా పెంచుతుంది అక్క స్నేహలత (లయ). ఈ క్రమంలో తను ప్రేమించిన వ్యక్తిని పెళ్లి చేసుకోలేక పోయాననే బాధతో మరొకరిని వివాహం చేసుకుని తండ్రికి, తమ్ముడికి దూరం అవుతుంది. అప్పటి నుంచి ఒంటరిగానే ఉన్న జై పెద్దై అర్చరీలో రాణిస్తాడు. కానీ తన అక్క జ్ఞాపకాల వళ్ల గోల్డ్ మెడల్ కొట్టలేక పోతాడు. దీంతో తన అక్కను వెతికే క్రమంలో తను ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ.. తన కుటుంబంతో ఓ అడవిలో కఠిన ప్రాణాపాయ స్థితిలో చిక్కుకుందని తెలుసుకుని ఆమెను రంగంలోకి దిగుతాడు. ఈక్రమంలో అక్కను, వాళ్ల కుటుంబాన్ని జై కాపాడాడా అందుకోసం అతను కోల్పోయిందేమిటీ? అనేది ఈ సినిమా కథ.

అయితే.. ఇది బ్రదర్ అండ్ సిస్టర్ సెంటిమెంట్ కథే అయినా.. కథలో అంత ఎమోషన్ మిస్సవడం, చాలా క్యారెక్టర్లు ఉండడం, వెంట వెంటనే వచ్చే ఫైట్స్ వళ్ల ప్రేక్షకులు నిరుత్సాహ పడక తప్పలేదు. హీరోతో పాటు వర్ష బొల్లమ్మ, లయ, సప్తమి గౌడ, స్వాసిక, సౌరభ్ సచిదేవ, బేబీ దిత్య.. వీళ్ళందరి పాత్రలను భిన్నంగా రాసుకున్నారు. వాటితో కథను రక్తికట్టించడంలో విఫలం అయ్యారు. ఇప్పుడీ చిత్రం అగస్టు 1 నుంచి నెట్‌ఫ్లిక్స్ (%చీవ్‌టశ్రీఱఇ%) ఓటీటీ (%ూు%)లో తెలుగుతో పాటు ఇతర భాషల్లోనూ స్ట్రీమింగ్ అవనుంది. ఓపిక, ఎలా ఉన్నా చూడగలం అనుకునే వారు మాత్రం ఈ తమ్ముడు మూవీని చూడవచ్చు.

# డైలాగ్ కింగ్ బర్త్ డే.. ఫస్ట్ లుక్ పోస్టర్ల సునామీ






నటుడు సాయికుమార్ పేరు తలచుకోగానే ముందు గుర్తుకు వచ్చేది ఆయన గంభీరమైన ఆకట్టుకునే వాచకం. ఆయన గళం నుండి జాలువారిన ప్రతి పదం ప్రేక్షకుల మదిలో చెరగని ముద్ర వేసింది. అందుకే ఆయనకు అభిమానులు 'డైలాగ్ కింగ్' బిరుదు ఇచ్చి కొనియాడారు.1960 జూలై 27న జన్మించిన సాయికుమార్ కుటుంబం సినీ రంగంతో అనుబంధం కలిగి ఉంది. ఆయన తండ్రి పి.జె.శర్మ తెలుగు సినీ రంగంలో నటుడిగా గుర్తింపు పొందారు. తనకందిన పాత్రల్లో నటిస్తూ, అనేక మంది పరభాషా నటులకు డబ్బింగ్ చెప్పి ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించారు. అదే మార్గంలో సాయికుమార్ కూడా సాగడం విశేషం.

తన కెరీర్ ప్రారంభంలోనే సాయికుమార్ డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా పలు సినిమాల్లో హీరోలకు, ఇతర పాత్రలకు సైతం తన స్వరాన్ని అందించారు. ఆ తర్వాత హీరోగా, విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ఎన్నో హిట్ సినిమాలలో నటించి తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన శక్తివంతమైన డైలాగ్ డెలివరీ, భావప్రధానమైన నటన ఇప్పటికీ టాలీవుడ్‌లో అపూర్వం. అయితే.. ఆదివారం (జూలై 27)న సాయి కుమార్ జన్మదినం సందర్భంగా ఆయన నటించిన, నటిస్తోన్న సినిమాల నుంచి పోస్టర్లను మేకర్స్ ఆదివారం రిలీజ్ చేశారు. టాలీవుడ్ సినిమా థియేటర్ టిక్కెట్లు

ముఖ్యంగా 'విరూపాక్ష' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రం తర్వాత మెగా హీరో సాయి దుర్గా తేజ్ చాలా గ్యాప్ తీసుకుని నటిస్తున్న చిత్రం సంబరాల ఏటి గట్టు చిత్రంలో ఆయన పోషించిన రాయప్ప లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. అంతేగాక సాయి కుమార్ నటిస్తున్న మరో ఆరేడు చిత్రాల



నుంచి సాయి కుమార్ బర్త్ డే స్పెషల్ పోస్టర్స్‌ను ఆయ చిత్ర బృందాలు రిలీజ్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపాయి.

వాటిలో.. అల్లరి నరేశ్ 12 ఏ రైల్వే కాలనీ, కిరణ్ అబ్బవరం కే ర్యాంప్, నాగ అశ్విన్ బ్యాడ్ బాయ్ కార్తీక్, ధర్మస్థల నియోజక వర్గం, మయసభ వెబ్ సిరీస్, కన్నడ తెలుగు సినిమాలు చౌకీదార్, సత్య హరిశచ్చంద్ర సినిమాల నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్లు రిలీజ్ చేశారు. ఇవేగాక సాయి కుమార్ ఇంకా తెలుగులో క్రిష్ కన్యాశు ల్కం, రాజా ది రాజా, ఇన్‌స్పెక్టర్ యుగంధర్ ఇవేగా తెలుగులో, కన్నగ భాషల్లో మరో రెండేసి సినిమాలు చేస్తూ చేతినిండా సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నారు.

# రష్మిక.. నెవర్ బిఫోర్ హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ స్టార్ట్

భారీ బడ్జెట్ చిత్రాలతో బాలీవుడ్, టాలీవుడ్‌లలో వరుస సక్సెస్‌లు సాధిస్తున్న నేషనల్ క్రష్ రష్మిక మందన్నా (%=ఖంష్త్రుఎఱఝ మీఝఅఝఅఝ%) లీడ్ రోల్‌లో కొత్త తెలుగు చిత్రం 'మైసా' ఆదివారం ఉదయం పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. ఈ సినిమాను %ఖఅఖీశీతీఎబశ్రీఝ ఖీఱశ్రీఎం% నిర్మిస్తోంది. 'సీతారామం', 'ఫౌజీ' చిత్రాలకు అసోసియేట్‌గా పనిచేసిన హను రాఘవపూడి శిష్యుడు రవీంద్ర పుల్లె ఈ సినిమాతో దర్శకుడిగా ఎంట్రీ ఇస్తున్నారు. ఇది ఔట్ అండ్ అవుట్ హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్టైనర్గా తెరకెక్కనుంది.

తెలంగాణలోని అదిలాబాద్ జిల్లాలో అధికంగా నివసించే ప్రముఖ ఆదివాసి జాతి గోండు తెగ నేపథ్యంలో ఈ సినిమా రూపొందనుంది. భయమెరగని ఓ వీరనారి పాత్రలో రష్మిక కనిపించనుంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ ఫోటోలు సోషల్ మీడియాలో మంచి క్రేజ్ క్రియేట్ చేశాయి. రష్మిక లుక్ పోస్టర్‌లో స్టన్నింగ్‌గా ఉండటం విశేషం.



ఈ సినిమాను మేకర్స్ తెలుగు తో పాటు పాన్ ఇండియాగా రూపొందిస్తున్నారు. 'కల్కి' వంటి భారీ చిత్రానికి యాక్షన్ కొరియోగ్రఫీ చేసిన ఆండీ లాంగ్ (%ూఅఎవ రాశీఅస్త్ర%) ఈ ప్రాజెక్ట్‌లో పని చేస్తున్నారు. అలాగే, 'సూర్య రేట్రో' సినిమాకు కెమెరామెన్‌గా పనిచేసిన శ్రేయాస్ పి కృష్ణ ఈ సినిమాటోగ్రఫీ బాధ్యతలు చేపట్టనున్నారు.ఆదివారం ఉదయం జరిగిన పూజా కార్యక్రమానికి హను రాఘవపూడి, దగ్గుబాటి సురేశ్ బాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సురేశ్ బాబు మొదటి షాట్‌కు క్లాప్ కొట్టగా, విజయ్ దేవరకొండ తదుపరి చిత్రం 'రౌడీ జనార్ధన్' దర్శకుడు రవి కిరణ్ కోలా కెమెరా స్విచ్ ఆన్ చేశారు. తొలి షాట్‌కు హను రాఘవపూడి దర్శకత్వం వహించారు. రేపటి నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. అనంతరం రష్మిక అక్కడికి వచ్చిన గోండు జాతి మహిళలతో కలిసి సాంప్రదాయ నృత్యం కూడా చేశారు.ఇటీవలే 'ఛావా', 'కుబేర' చిత్రాలతో భారీ విజయాలను సాధించిన రష్మిక, తెలుగులో 'అందాల రాక్షసి' ఫేమ్ హీరో మరియు జాతీయ అవార్డు పొందిన 'చిలసౌ' దర్శకుడు రాహుల్ రవీంద్రన్ డైరెక్షన్‌లో 'ది గర్ల్‌ఫ్రెండ్' అనే లేడీ ఓరియంటెడ్ సినిమా చేస్తున్నారు. ఈ సినిమాను అల్లు అరవింద్ గీతా ఆర్ట్స్ నిర్మిస్తోంది. త్వరలోనే ఈ చిత్రం థియేటర్లకు రానుంది.

# చిత్రపురి కాలనీపై ఆరోపణలు.. అధ్యక్షుడు అనిల్ క్లారిటీ

హైదరాబాద్‌లోని చిత్రపురి కాలనీపై వస్తున్న ఆరోపణలపై అధ్యక్షుడు వల్లభనేని అనిల్‌కుమార్ క్లారిటీ ఇచ్చారు. ఈ మేరకు ఆయన విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. చిత్రపరి కాలనీలో కొత్తగా నిర్మించబోతున్న సఫైర్ సూట్, రో హౌసెస్, డూప్లెక్స్ తదితర నిర్మాణాలకు సంబంధించి అలాగే టవర్స్ కి సంబంధించిన అంశాలపై మాట్లాడారు. 'చిత్రపురి కాలనీలో ఆరు నెలలకు ఓసారి సమావేశం జరుగుతుంది. అందరం కలిసి సమస్యల గురించి చర్చించుకుంటాం. ఈ మధ్యన కొందరు సమావేశంలో మాట్లాడకుండా చలో ఫిలిం ఛాంబర్, ఛలో గాం?ధీభవన్ అంటూ బయటికి వస్తున్నారు. అందులో చాలామంది చిత్రపురి కాలనీకి సంబంధం లేనివారు ఉండటం ఆశ్చర్యకరంగా ఉంది. కాలనీలో ఎన్నో అవకతవకలు జరుగుతున్నట్లు, కోట్ల రూపాయలు అవినీతి జరిగినట్లు మాట్లాడుతున్నారు. ఈ కారణంగా కాలనీలో ఉండే ఎంతోమంది కొన్ని భయాందోళనకు గురవుతున్నారు. ఆ సమస్యల నుండి ఎలా బయటపడాలి అని ఒక కుటుంబం లాగా అందరం కలిసి ముందుకు వెళ్తున్నాము. అవినీతి జరిగిందంటూ మా దగ్గర ఆధారాలు ఉన్నాయని మాట్లాడేవారు. అవేంటో చెబితే బహిరంగంగా మాటాడటానికి మేమంతా సిద్ధంగా ఉన్నాం. కానీ ఎవరూ ముందుకు రారు. చిత్రపురి కాలనీలో 4713 కుటుంబాలు ఇప్పటికే నివాసం ఉంటున్నారు. 700 నుండి 850 కోట్ల మధ్య ఉన్న చిత్రపురి కాలనీ పై సుమారు 3000 కోట్లకు పైగా అవినీతి జరిగినట్లు మాట్లాడుతున్నారు. చిత్రపురి కాలనీ స్థలం ఉచితంగా రాలేదు. ఆరోపించేవారు ముందుకొస్తే సమాధానం చెప్పడానికి కమిటీ సిద్ధంగా ఉంది. కోర్టులో ఉన్న కొన్ని విషయాలపై నేను మాట్లాడలేను కానీ మిగతా వాటిపై నేను మాట్లాడతాను' అన్నారు.

చిత్రపురి కాలనీలో జాయిన్ కావాలంటే కచ్చితంగా సినీ కార్మికులయ్యే ఉండాలి. ప్రస్తుతానికి సుమారు 60 శాతం మాత్రమే అలా ఉన్నారు. కొంతమంది అమ్ముకుని బయటకు వెళ్లిపోయారు.2009లోనే పర్మిషన్లు తీసుకుని రో హౌసులు నిర్వహించడం జరిగింది. ఆ తర్వాత 2017లో కూడా



మరికొన్ని పర్మిషన్లతో 2గా మరి కొన్ని రో హౌసులు నిర్మించడం జరిగింది. అవి అన్ని పెర్మిషన్ తోనే జరిగాయి కాని కొంతమంది కేసులు పెట్టిన కారణంగా ఆ కట్టడాలు ఆపడం జరిగింది.ఇప్పటికీ ఉన్న రేట్లు అన్ని సమావేశంలో చర్చించుకుని ఫిక్స్ చేసినవే. అలాగే కాలనీ పై ఉన్న అప్పును దృష్టిలో పెట్టుకొని ఆ రేట్లు నిర్ణయించడం జరిగింది. సఫైర్ సూట్ నిర్మించేందుకు అన్ని పర్మిషన్లతోనే ముందుకు వెళు తున్నాము.శ్రావణమాసంలో కొత్త నిర్మాణాలు మొదలుపెట్టనున్నాము. చుట్టు పక్కల ఉన్న ఎన్నో గేటెడ్ కమ్యూనిటీలకు తగ్గట్లు అన్ని రకాల ఎమిని టీస్ తో సఫైర్ సూట్ నిర్మించబోతున్నాము. ఈ కొత్త ప్రాజెక్టు పూర్తి కాకపోతే కాలనీ మనుగడకే సమస్య వచ్చే అవకాశం ఉంది. అందుకే పూర్తిగా పర్మిషన్లు తీసుకుని ముందుకు వెళ్తున్నాము. దానిని పూర్తి చేసి ఉన్న సమస్యలు అన్నిటిని సాల్వ్ చేసే దిశగా ముందుకు వెళ్తున్నాము. మొత్తం 51 అంతస్థుల భవనంలో సఫైర్ సూట్ ప్లాన్ చేస్తున్నాము.

చిత్రపురి కాలనీలో నీటి సమస్య అనేదే లేదు. నిరంతరం మంజీరా నీటి సరఫరా ఉంటుంది.కాలనీలో చిత్ర పరిశ్రమకు సంబంధించి ఎవరికి కూడా అన్యాయం జరగకుండా అందరికీ సరైన మెంబర్షిప్ లు ఉంటే కచ్చితంగా వారికి ఫ్లాట్ వచ్చేందుకు మా కమిటీ పూర్తి సహకారం అందించి వారికి ఫ్లాట్ వచ్చేలా పనిచేస్తుంది. వారికి ఫ్లాట్లు ఇచ్చేందుకు కూడా రెడీ గానే ఉన్నాయి.వచ్చే సెప్టెంబర్ నెలలో జనరల్ బాడీ మీటింగ్ ఉంటుంది. ఆ మీటింగ్ లో ఆరోపణలు చేసేవారు వివరణ ఇవ్వాలి. ఆ వివరణ ఆధారంగా చర్యలు ఉండబోతాయి.ఇప్పటికీ చిత్రపురి కాలనీ పై ఉన్న సుమారు 170 కోట్ల రూపాయల అప్పును తీర్చాలంటే సఫైర్ సూట్ కేవలం 48 నెలలలో పూర్తి చేస్తే ఆ అప్పును తీర్చే అవకాశం ఉంది. అంతేకానీ చత్రపతి కాలనీలో సభ్యులపై ఆ అప్పు పడదు.2023 తర్వాత ఎటువంటి రిజిస్ట్రేషన్లు చేయలేదు. ఒకవేళ అలా చేసిన 336లో సినీ కార్మికులు కాని వారు ఎవరైనా ఉంటే వారిని తీసేయడానికి అనిల్ కుమార్ కమిటీ సపోర్ట్ చేస్తుంది.సినీ జర్నలిస్టులకు కూడా చిత్రపురిలో ఫ్లాట్లు ఇవ్వడం జరిగింది. ఇప్పటికి కూడా సినీ జర్నలిస్టులకు, డిస్ట్రిబ్యూటర్లకు, ఎగ్జిబిటర్లకు అలాగే 24 క్రాఫ్ట్ లో తమ అసోసియేషన్ ద్వారా వస్తే ఫ్లాట్లు ఇవ్వడానికి సిద్ధంగానే ఉన్నాము.గతంలో లోన్స్ కట్టలేని పరిస్థితులలో ఆక్షన్ వేసే పరిస్థితి వచ్చింది. అటువంటి సమయంలో చదలవాడ శ్రీనివాస్ గారు చిత్రపురి కాలనీకి అండగా నిలబడ్డారు.

ప్రభుత్వం వారు ఇప్పటికే వేసిన కమిటీ వారు ఎవరైనా సినీ కార్మికులకు న్యాయంగా ఫ్లాట్ వెళుతుంది అని చెప్తే కచ్చితంగా వారికి ఫ్లాట్ ఇస్తాము.సభ్యులను తీయాలంటే రెండు ప్రక్రియలు మాత్రమే ఉంటాయి. ఒకటి సరైన సమయంలో డబ్బులు కట్టకపోవడం వల్ల తీసేస్తాము. లేదా సినీ కార్మికులు కాని వారిని తీసేస్తాము. ఈ రెండు కారణాలు కాకుండా సభ్యులను తీసేసే అవకాశం ఎవరికీ లేదు.

## తన్వీ ది గ్రేట్ మూవీ రివ్యూ..

### అనుపమ్ ఖేర్ డైరెక్ట్ చేసిన మూవీ ఎలా ఉందంటే!



మిస్టర్ పర్ ఫెక్షనిస్ట్ ఆమిర్ ఖాన్ నటించి, నిర్మించిన 'సితారే జమీన్ పర్' చిత్రం గత నెల 20న జనం ముందుకొచ్చింది. మానసిక దివ్యాంగులతో బాస్కెట్ బాల్ టీమ్ ను ఏర్పాటు చేసి వారిలోని అంతర్గత ప్రతిభను వెలికితీసే కోచ్ గా ఆమిర్ ఖాన్ అందులో నటించాడు. సరిగ్గా ఇది వచ్చిన నెల రోజులకే ఆటిజం నేపథ్యంలో అనుపమ్ ఖేర్ స్వీయ దర్శకత్వంలో నిర్మించిన 'తన్వీ ది గ్రేట్' ( మూవీ విడుదలైంది. ఓ పక్క నూతన తారలతో మోహిత్ సూరి దర్శకత్వంలో యశ్ రాజ్ ఫిలిమ్స్ నిర్మించిన 'సయారా' చిత్రం బాక్సాఫీస్ బరిలో చెలరేగిపోతుంటే... అనుపమ్ ఖేర్ 'తన్వీ' థియేటర్లు ప్రేక్షకులు లేక వెలవెలబోతున్నాయి. అనుపమ్ ఖేర్ చెల్లెలు ప్రియాంక పెద్ద కూతురు తన్వీ. ఆటిజం ఉన్న తన్వీకి సంగీతం, నటన అంటే ప్రాణం. ఎప్పటికైనా మ్యూజిక్ టీచర్, అలానే నటి అవ్వాలన్నది తన్వి డ్రీమ్. ఆమె జీవితంలోని కొన్ని సంఘటనలను ఆధారంగా చేసుకుని, 'తన్వి ది గ్రేట్' మూవీని అనుపమ్ ఖేర్ తెరకెక్కించారు. 2002లో 'ఓం జై జగదీశ్' (%హాఎ ఝఱ ఝుస్త్రుఃఎఅంష్ట్ర%) తర్వాత అనుపమ్ ఖేర్ దర్శకత్వం వహించిన రెండో సినిమా ఇది. విడుదలకు ముందే ఈ సినిమా పలు అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల్లో ప్రదర్శితమైంది. లండన్, న్యూయార్స్, హూస్టన్ లో జరిగిన ఫిల్మ్ ఫెస్టివల్ లో ప్రదర్శితమై, విమర్శకుల ప్రశంసలు అందుకుంది.

### కథ గురించి చెప్పుకోవాలంటే...

బై బర్త్ ఆటిజమ్ తో సఫర్ అవుతుంటుంది తన్వీ (సుభాంగీ దత్ ఆమె ఏడేళ్ళ వయసులో తండ్రి మేజర్ సమర్ రైనా (కరణ్ టక్కర్ ) సియాచిన్ కు ప్రయాణం చేస్తూ, తీవ్రవాదులు పెట్టిన ల్యాండ్ మైన్ కు బలవుతాడు. సియాచిన్ లోని జాతీయ పతాకానికి సెల్యూట్ చేయాలన్నది అతని చిరకాల కోరిక. సింగిల్ మదర్ విద్య (పల్లవి జోషి స్పెషల్ చైల్డ్ తన్వీని ఎలాంటి లోటు లేకుండా పెంచుతుంది. న్యూయార్క్ లో జరిగే వరల్డ్ ఆటిజమ్ ఫౌండేషన్ కాన్ఫరెన్స్ కు ఆమె వెళుతూ, తన్వీని ఉత్తరాఖండ్ కంటోన్మెంట్ హిల్ టౌన్ లాన్స్ డౌన్ లో తన్వీని తాతయ్య కల్నల్ ప్రతాప్ రైనా (అనుపమ్ ఖేర్) దగ్గర దించుతుంది. సంగీతం అంటే ఇష్టమైన తన్వీని రజా సాబ్ (బొమన్ ఇరానీ వద్ద చేర్చుతారు. అయితే... తాతయ్య ఇంట్లో తన తండ్రి నివాసం ఉన్న గదిని, ఆయన పాత ఫోటోలను, వీడియోలను చూసిన తర్వాత తన్వీ మనసు మారిపోతుంది. తగిన శిక్షణ తీసుకుని ఆర్మీలో చేరాలనుకుంటుంది. ఆటిజమ్ ఉన్న వారిని సైన్యంలో తీసుకోరని తెలిసిన ప్రతాప్ రైనా అందుకు నిరాకరిస్తాడు. తన్వీ తండ్రితో పాటు మేయర్ గా పనిచేసిన శ్రీనివాసన్ (అరవింద్ స్వామి %ూతీఝజఱఅఎ ూఝుఎఎ%) ... ఆమె గతాన్ని తెలుసుకుని ఆర్మీ ఎంట్రన్స్ కై ట్రైనింగ్ ఇవ్వడానికి సిద్ధ పడతాడు. ఇంటి గడపను సైతం సరిగా దాటలేని తన్వీ.. ఆర్మీలో జాబ్ సంపాదించిందా? సియాచిన్ కు వెళ్ళాలనుకున్న తన కోరికను నెరవేర్చుకుందా? అనేది మిగతా కథ.

### ఎలా ఉందంటే...

సహజంగా ఇలాంటి సినిమాల పతాక సన్నివేశాలు ఊహకు అందేవే! ఎన్ని కష్టాలనైనా ఎదుర్కొని, హీరో లేదా హీరోయిన్ తమ లక్ష్యాన్ని చేరడంతో ఇవి ముగుస్తాయి. ఇది అలాంటి కథే. కాకపోతే ఏ మేరకు ఈ కథను ఆసక్తికరంగా తెరకెక్కించారన్నదే ప్రధానం. ఆ విషయంలో అనుపమ్ ఖేర్ దర్శకుడిగా తన వంతు కృషి తాను బాగా చేశాడు. సినిమా ప్రారంభం నుండి చివరి వరకూ ఎక్కడా గ్రాఫ్ పడిపోకుండా జాగ్రత్త పడ్డాడు. ఓ పక్క ఆటిజం ఉన్న వారు ఎదుర్కొనే ఇబ్బందులను చూపిస్తూనే, లక్ష్యం వైపు అడుగులు వేయడానికి వాళ్ళు ఎంతటి రిస్క్ చేస్తారో చూపించాడు. అయితే... క్లయిమాక్స్ అరగంటను కాస్తంత కుదించి ఉంటే మరింత బాగుండేది. ఏదేమైనా... నవతరానికి స్ఫూర్తినిచ్చే విధంగా అనుపమ్ ఖేర్ 'తన్వి ది గ్రేట్'ను రూపొందించారు. ప్రేమకథల సుడిగాలిలో యువత కొట్టుకుపోతున్న ఈ తరుణంలో ఇలాంటి చిత్రాలు గాలిలో పెట్టి దీపాల్లా అల్లల్లాడటం సహజం. తగిన ఆదరణ పొందనంత మాత్రాన వీటిని తక్కువ అంచనా వేయకూడదు.

### నటీనటుల పెర్ఫార్మెన్స్...

నటీనటుల విషయానికి వస్తే... టైటిల్ రోల్ ప్లే చేసిన సుభాంగి దత్ కు ఇదే మొదటి సినిమా. అనుపమ్ ఖేర్ యాక్టింగ్ ఇన్ స్టిట్యూట్ లో శిక్షణ తీసుకుంది. అందువల్లే అనుపమ్ ఖేర్ మొదలు కొని ఎందరెందరో అనుభవజ్ఞులైన నటీనటుల మధ్య ఎలాంటి అదురు బెదురు లేకుండా తన పాత్రను చక్కగా పోషించింది. ఆమె తల్లిగా పల్లవి జోషి, తండ్రిగా కరన్ టక్కర్, తాతయ్యగా అనుపమ్ ఖేర్ నటించారు. ఇక బ్రిగేడియర్ జోషి గా జాకీ ష్రాఫ్ , రజా సాబ్ గా బొమన్ ఇరానీ, మేయర్ శ్రీనివాసన్ గా అరవింద్ స్వామి చక్కని నటన కనబరిచారు. క్లయిమాక్స్ లో నాజర్ గెస్ట్ అప్పీయరెన్స్ ఇచ్చారు. నటీనటుల నటన ఒక ఎత్తు అయితే ఈ సినిమా ఆస్కార్ విజేత ఎం. ఎం. కీరవాణి స్వరపర్చిన బాణీలు, నేపథ్య సంగీతం మరో ఎత్తు. ఫోటోగ్రఫీతో పాటు క్లయిమాక్స్ లో విఎఫ్ఎక్స్ కూడా చాలా బాగుంది. నిర్మాణపరంగా ఎలాంటి వంకపెట్టడానికి లేదు. ఓ మంచి సినిమా చూశామనే ఫీలింగ్ తో థియేటర్ల నుండి ప్రేక్షకులు బయటకు వస్తారు. సీనియర్ నటుడు అనుపమ్ ఖేర్ తన పరిచయా లను మూవీ ప్రమోషన్ కోసం మరింతగా ఉపయోగించాల్సింది. అలానే ఎన్.ఎఫ్.డి.సి. నిర్మాణ భాగస్వామ్యంతో చేతులు దులుపుకోకుండా మూవీ ప్రమోషన్ బాధ్యతలను భుజానికి ఎత్తుకుని ఉంటే... 'తన్వీ ది గ్రేట్' మరింత ఆదరణ పొందేందుకు ఆస్కారముంది.

# పోరాట పరాక్రమం.. ఇంగ్లండ్‌తో నాలుగో టెస్టు డ్రా

### గిల్, జడేజా, సుందర్ శతక ధమాకా..

### మాంచెస్టర్‌లో మరో చరిత్ర

### భారత్ రెండో ఇన్నింగ్స్ 425/4




భారత్ పోరాటం అద్భుతం, అనిర్వచనీయం! ఇంగ్లండ్‌తో నాలుగో టెస్టులో టీమ్‌ఇండియా పోరాడిన తీరు కలకాలం గుర్తుండిపోతుంది. స్కోరుబోర్డుపై కనీసం ఒక పరుగు చేరకముందే రెండు కీలక వికెట్లు కోల్పోయిన భారత్.. మాంచెస్టర్‌లో ఇంగ్లండ్‌కు మూడు చెరువుల నీళ్లు తాగించింది. గెలుపు ఆశలు వదులుకున్న వేళ కనీసం డ్రా అయినా చాలు అనుకున్న అభిమానుల ఆశలకు అనుగుణంగా తుదికంటా కొట్లాడింది. పోరాడితే పోయేదేమి లేదన్న తరహాలో కెప్టెన్ శుభ్‌మన్ గిల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ శతక విజృంభణతో మాంచెస్టర్ పరుగుల వానలో తడిసిముద్దయ్యింది. వికెట్ల కోసం విరామమెరుగకుండా దాడి చేసి అలసిపోయిన ఇంగ్లండ్ డ్రా కోసం చేతులు కలిపే పరిస్థితి తీసుకొచ్చింది. ఇంగ్లండ్ బౌలర్ల సహనానికి పరీక్ష పెడుతూ గిల్, రాహుల్ బలమైన పునాది వేస్తే జడేజా, సుందర్ చారిత్రక ఇన్నింగ్స్‌తో మ్యాచ్‌కు వన్నె తెచ్చారు. గిల్ నిష్క్రమణతో భారత్‌ను కట్టడి చేద్దామనుకున్న స్టోక్స్‌సేన ఆశలపై జడేజా, సుందర్ ద్వయం నీళ్లు గుమ్మరించింది. ఐదు రోజుల పాటు నువ్వానేనా అన్నట్లు సాగిన నాలుగో టెస్టు డ్రా కాగా, సిరీస్ మరింత రసవత్తరంగా మారింది.

మాంచెస్టర్: సుదీర్ఘ భారత క్రికెట్‌లో మరో మరుపురాని మ్యాచ్! ప్రత్యర్థి మనపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన వేళ పోరాటాన్ని అణువణువున నింపుకున్న టీమ్‌ఇండియా కొట్లాడిన తీరు మాటల కందనిది. సున్నా పరుగులకే రెండు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయిన భారత్‌ను గిల్, రాహుల్, జడేజా, సుందర్ ఒడ్డున పడేసిన తీరు అచిరకాలం గుర్తుండిపోతుంది. భారత్, ఇంగ్లండ్ మధ్య ఆదివారం ముగిసిన నాలుగో టెస్టు డ్రా గా ముగిసింది. ఫలితంగా ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో టీమ్‌ఇండియా 1-2తో వెనుకంజలో కొనసాగుతున్నది. తొలుత ఓవర్‌నైట్ స్కోరు 174/2తో ఆఖరి రోజు రెండో ఇన్నింగ్స్‌కు దిగిన టీమ్‌ఇండియా 143 ఓవర్లలో 425/4 స్కోరు చేసింది.

మాంచెస్టర్‌లో గత చరిత్రను తిరుగరాస్తూ కెప్టెన్ శుభ్‌మన్ గిల్(238 బంతుల్లో 103, 12ఫోర్లు) పాటు జడేజా(206 బంతుల్లో 101 నాటౌట్, 9ఫోర్లు, సిక్స్), సుందర్(185 బంతుల్లో 107 నాటౌట్, 13ఫోర్లు, సిక్స్) శతకాలతో విజృంభించారు. ఓపెనర్ కేఎల్ రాహుల్(90) తృటిలో సెంచరీ చేజార్చుకున్నాడు. వోక్స్(2/67)కు రెండు వికెట్లు దక్కగా, ఆర్చర్, స్టోక్స్ ఒక్కో వికెట్ తీశారు. సెంచరీకి తోడు ఆరు వికెట్లు తీసిన స్టోక్స్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది. ఈనెల 31 నుంచి ఓవల్ వేదికగా ఇరు జట్ల మధ్య చివరిదైన ఐదో టెస్టు జరుగనుంది.

#### శతక ధమాకా:

మాంచెస్టర్ టెస్టులో భారత్ పోరాటాన్నే నమ్ముకుంది. కొండలా కనిపిస్తున్న పరుగుల భారాన్ని తమ భుజస్కంధాలపై మోస్తూ గిల్, రాహుల్, జడేజా, సుందర్ ఇంగ్లండ్ సిరీస్ గెలుపు ఆశలను వమ్ముచేశారు. ఓవర్‌నైట్ స్కోరుతో ఆఖరి రోజు రెండో ఇన్నింగ్స్‌కు దిగిన టీమ్‌ఇండియాకు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. మ్యాచ్ మొదలైన ఎనిమిది ఓవర్లకు రాహుల్ ఔట్ కావడంతో టీమ్‌ఇండియా శిబిరంలో ఆందోళన నెలకొన్నది. ఆర్చర్ బౌలింగ్‌లో రాహుల్ వికెట్ల ముందు అడ్డంగా దొరికిపోవడంతో 10 పరుగుల తేడాతో సెంచరీ చేసే అవకాశాన్ని కోల్పోయాడు. దీంతో మూడో వికెట్‌కు 188 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది.

పంత్ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన సుందర్..గిల్‌కు జతకలిశాడు. ఓవైపు బ్యాటింగ్ భారాన్ని మోస్తున్న గిల్ ఈ సిరీస్‌లో మరో సెంచరీ ఖాతాలో వేసుకుని ఇంగ్లండ్‌కు దీటైన సవాలు విసిరాడు. సాఫీగా సాగుతున్న క్రమంలో ఆర్చర్ బౌలింగ్‌లో కీపర్ స్మిత్ క్యాచ్‌తో గిల్ ఔట్ కావడంతో మళ్లీ అభిమానుల్లో ఆందోళన పెరిగింది. ఓవైపు గాయంతో పంత్ ఆడేది అనుమానంగా మారగా, సుందర్, జడేజాలో ఏ ఒక్కరూ ఔటైనా మ్యాచ్ ఇంగ్లండ్ వశమైనట్లే. కానీ 223/4 స్కోరుతో లంచ్‌కు వెళ్లిన టీమ్‌ఇండియా మళ్లీ వెనుదిరిగి చూడలేదు. జడేజా, సుందర్ ద్వయం.. ఇంగ్లండ్ బౌలర్లకు పరీక్ష పెట్టారు.

పిచ్‌పై పూర్తి అవగాహనకు వచ్చిన ఈ ఇద్దరు క్రీజులో నిలదొక్కుకోవడంతో టీ విరామ సమయానికి భారత్ 322/4తో మెరుగ్గా కనిపించింది. అప్పటికే 11 పరుగుల ఆధిక్యంలో ఉన్న టీమ్‌ఇండియాను జడేజా, సుందర్ అద్భుతంగా నడిపించారు. ఆఖర్లో స్టోక్స్ డ్రా కోసం హ్యాండ్‌షేక్ ఇచ్చినా..సెంచరీలతో టెస్టుకు జడేజా, సుందర్ ఘనమైన ముగింపు ఇచ్చారు. వీరిద్దరు ఐదో వికెట్‌కు అజేయంగా రికార్డు స్థాయిలో 203 రన్స్ జోడించడం విశేషం.

1 ఒక సిరీస్‌లో నాలుగు భారత బ్యాటర్లు(గిల్, పంత్, రాహుల్, జడేజా) నాలుగు వందలకు పైగా స్కోర్లు చేయడం ఇది తొలిసారి.

1 సున్నా పరుగులకే 2 వికెట్లు కోల్పోయి మూడో వికెట్‌కు 188 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పడం టెస్టుల్లో భారత్‌కు ఇదే తొలిసారి.

4 ఒక సిరీస్‌లో అత్యధిక సెంచరీలు చేసిన జాబితాలో గిల్(నాలుగు సెంచరీలు)నిలిచాడు. గతంలో గవాస్కర్, కోహ్లీ నాలుగుసెంచరీలు చేశారు.

3 ఒక సిరీస్‌లో నాలుగు సెంచరీలు చేసిన మూడో కెప్టెన్‌గా గిల్ నిలిచాడు.

722 ఇంగ్లండ్‌తో సిరీస్‌లో గిల్ చేసిన పరుగులివి. గిల్ కంటే ముందు భారత్ తరఫున గవాస్కర్ వెస్టిండీస్‌పై 774, 732 పరుగులు చేశాడు.

## బ్యాడ్మింటన్ చాంప్ శశాంక్

### ముగిసిన రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ పోటీలు



తెలంగాణ సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీలు ఆదివారం వరంగల్‌లో ముగిశాయి. బాలుర సింగిల్స్ ఫైనల్లో శశాంక్(నల్లగొండ)15-11, 17-15తో యువసూర్య(హైదరాబాద్)పై గెలిచి టైటిల్ దక్కించుకున్నాడు. బాలికల సింగిల్స్ తుదిపోరులో సరయు(హైదరాబాద్) 9-15, 15-12, 15-12తో ప్రాంజల(రంగారెడ్డి)పై విజయంతో ట్రోఫీ కైవసం చేసుకుంది.ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ సాయి హర్షిత్, వెస్ట్‌జోన్ డీసీపీ అంకిత్‌కుమార్, మాదాపూర్ డీసీపీ శోభన్‌కుమార్, అంతర్జాతీయ క్రీడాకారుడు సీఎం శశిధర్ పాల్గొని విజేతలకు ట్రోఫీలు అందజేశారు.


## సౌత్‌జోన్ కెప్టెన్‌గా తిలక్‌వర్మ



బెంగళూరు: హైదరాబాద్ స్టార్ క్రికెటర్ ఠాకూర్ తిలక్‌వర్మ..దులీప్ ట్రోఫీలో సౌత్‌జోన్ జట్టుకు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఇంగ్లండ్ కౌంటీల్లో నిలకడగా రాణిస్తున్న తిలక్‌వర్మ..వచ్చే నెలలో జరుగనున్న దులీప్‌ట్రోఫీలో సౌత్‌జోన్ టీమ్‌కు నాయకత్వం వహించనున్నాడు. ప్రస్తుతం కౌంటీల్లో హంప్‌షైర్ తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్న తిలక్ నాలుగు మ్యాచ్‌ల్లో వరుసగా 100, 56, 47, 112 పరుగులతో దుమ్మురేపుతున్నాడు. తిలక్ ప్రదర్శనను పరిగణనలోకి తీసుకున్న సెలెక్టర్లు కెప్టెన్‌గా అవకాశం కల్పించారు. హైదరాబాద్ నుంచి తిలక్‌తో పాటు తన్మయ్ అగర్వాల్ చోటు దక్కించుకున్నాడు. గత రంజీ సీజన్‌లో నిలకడగా రాణించిన నలుగురు కేరళ క్రికెటర్లు అజారుద్దీన్, నిదీశ్, బాసిల్, సల్మాన్ నిజార్..16 మందితో కూడిన సౌత్‌జోన్ జట్టుకు ఎంపికయ్యారు.

## దివ్య, హంపి రెండో గేమ్ డ్రా

- నేడు టైబ్రేక్‌లో తేలనున్న ఫలితం
- మహిళల చెస్ ప్రపంచకప్



బతుమి(జార్జియా): ప్రతిష్టాత్మక మహిళల చెస్ ప్రపంచకప్ ఫైనల్ పోరులో డ్రాల పర్వం కొనసాగుతున్నది. ఆదివారం భారత ప్లేయర్లు కోనేరు హంపి, దివ్య దేశ్‌ముఖ్ మధ్య జరిగిన రెండో గేమ్ డ్రాగా ముగిసింది. దీంతో క్లాసిక్ విభాగంలో రెండు గేములు పూర్తయ్యే సరికి హంపి, దివ్య స్కోరు 1-1తో సమమైంది. ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన రెండో గేమ్ 34 ఎత్తుల వద్ద డ్రాగా ముగిసింది. విజేతను నిర్ణయించేందుకు సోమవారం జరిగే టైబ్రేక్‌లో హంపి, దివ్య అమీతుమీ తేల్చుకోనున్నారు. గేమ్ విషయానికొస్తే ఓవైపు వెటరన్ ప్లేయర్ హంపి తెల్లపావులతో బరిలోకి దిగగా, ఇంటర్నేషనల్ మాస్టర్ దివ్య ఆది నుంచే దూకుడు కనబరిచింది. క్వీన్ పాన్‌తో దాడిని ప్రారంభించిన దివ్య ఒకింత ఇబ్బంది ఎదుర్కొంది. అయితే ఎదురుదాడి చేసే ప్రయత్నంలో పాన్‌ను వదిలిపెట్టుకున్న హంపి..ఈ క్రమంలో రెండు బిషప్‌లను కోల్పోయింది. తన తప్పులను సరిదిద్దుకునే ప్రయత్నంలో పాన్‌ను తిరిగి దక్కించుకున్న హంపికి దివ్య పదే పదే చెక్‌తో గేమ్‌ను రసవత్తరంగా మారింది. అయితే మధ్యేమార్గంగా ఇద్దరు 34 ఎత్తుల వద్ద డ్రాకు అంగీకరించడంతో పోరు ముగిసింది. సోమవారం ఇద్దరి మధ్య టైబ్రేక్ పోరు 15 నిమిషాల చొప్పున రెండు గేములు జరుగనున్నాయి.

## అంకితకు రజతం

### భారత్‌కు 12 పతకాలు

### ప్రపంచ విశ్వవిద్యాలయ క్రీడలు



న్యూఢిల్లీ: జర్మనీలోని ఎస్సెన్ నగరంలో ఆదివారం ముగిసిన ప్రపంచ విశ్వవిద్యాలయ క్రీడలను భారత్ మొత్తం 12 పతకాల (2-5-5)తో ముగించింది. చివరి రోజు..మహిళల మూడువేల మీటర్ల స్టీపుల్‌చేజ్‌లో అంకిత ధ్యానీ రజతం సాధించింది. ఇక, పురుషుల 4గీ100 మీ. రిలేలో, మహిళల 20 కి.మీ. రేస్‌వాక్ టీమ్ ఈవెంట్‌లో మనోళ్లు కాంస్యాలు నెగ్గారు. ఆఖరి రోజు పలువురు భారత అథ్లెట్లు ట్రాక్ విభాగాలలో తలపడినా..కేవలం రెండు పతకాలే లభించాయి. 23 ఏళ్ల అంకిత తొమ్మిది నిమిషాల 31.99 సెకన్ల వ్యక్తిగత అత్యుత్తమ సమయంతో రేస్‌ను పూర్తి చేసి రజతం దక్కించుకుంది. ఫిన్లాండ్, జర్మనీ అథ్లెట్లు స్వర్ణ, కాంస్య పతకాలు సొంతం చేసుకున్నారు. లాలూ ప్రసాద్, అనిమేష్ కుజూర్, మణికంఠ, మృత్యుంజయరాంతో కూడిన జట్టు 4గీ100 మీ. రిలేను 38.89 సెకన్లతో పూర్తి చేసి కాంస్యం చేజిక్కించుకుంది. దక్షిణకొరియా స్వర్ణం, దక్షిణాఫ్రికా కాంస్య పతకం నెగ్గాయి. మునిత, మాన్సీ, సెజాల్‌తో కూడిన భారత త్రయం మహిళల 20 కి.మీ. టీమ్ రేస్‌వాక్‌లో (4:56:06) కాంస్యం గెలుపొందింది. చైనా స్వర్ణం, ఆస్ట్రేలియా రజతం అందుకున్నాయి.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609